శ్రీ ర స్తు

ఓం పరబ్రహ్మణే నమః

# మహాయోగి వేమన శతకము

A0UA105 B144

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA D.P.R.I. Acc. No 11469

(విజ్ఞాన, విపులాంశ విమర్శనము)

## నేదునూరి గంగాధరంగారిచే

వ్రాయబడినది

యస్. అప్పలస్వామి అండు సన్సు వారిచే
కాపీరైటు హక్కును పొంది

ప్రకాశకులు:

## సి.వి.కృష్ణా బుక్‌డిపో,

19/99. అమ్మన్ కోవిల్ వీధి,
వాల్‌టాక్సు రోడ్డు పోస్టు, మదరాసు.1.

(రిజిష్టర్డు కాపీరైట్)

దీనివెల] [2-00

# శ్రీ సిద్దయ్య జీవితము

"శ్రీ సిద్దయ్య జీవితము" అను నీ యుత్తమ వచనగ్రంథము. భక్తిరసపూరితము సకల పుణ్యములకు రాశియగు శ్రీ కాశియందు విజయసింగను క్షత్రియునకుఁ గొమరుఁడై జనించి ఆనందభైరవయోగి యను పేరఁ గొంతకాలము రాజ్యమును ధర్మముగాఁ బరిపాలించి ప్రజలచే సత్కీర్తివడసిన మహనీయ చరిత్రుఁడై యోగిపుంగవుఁడు. ఒకానొక నెపముచే నీతఁడు మహమ్మదీయ కులమున 'మీరుసాహేబు' అను నాతనికి 'రాదాంబీ' యను భార్యయం దుద్భవించిన షేక్ తెగకుఁ జెందిన మాననీయుఁడగు మహమ్మదీయుఁడు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మముగారి ప్రియాంతేవాసి, కులమున మహమ్మదీయుఁడయ్యు గురుకులవాసమొనర్చి హిందూమతావలంబియై పారమార్థిక విషయములం దారితేఱినవాఁడై, సత్యవ్రతుండై, సత్కర్మాచరణతత్పరుండై యనింద్యచరిత్రుఁడై, పితృవాక్యపరిపాలనా ధురంధరుఁడై పొగడొందిన పుణ్యాత్ముఁడు.

అట్టి యీతని జీవితచరిత్రము తేఁటమాటలతో సులభశైలిని ఆబాలగోపాలమునకు అర్థమగునట్లు ముద్రింపించితిమి. ఈ పొత్తమును జదువఁజదువ భక్తిరసభావము లచ్చటచట పుట్టిపడుచుండును. ఇంతియగాక యోగాభ్యాస సంబంధమైన విషయములును నిందు బొందుపఱుపఁబడియున్నవి. ఈ గ్రంథము నెల్లరును జదివి పారమార్థిక విషయమును సులభముగా గ్రహింపఁదగును. ఇయ్యది పండిత పామరులకు సైత మన్నివిధముల నుపయుక్తము కాఁగలదు. స్త్రీ పురుషులొక్కరును జదివియే తీరవలయును. 1-50

| | |
|---|---|
| శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి జీవిత చరిత్ర | 3-50 |
| వేమన నీతిపద్య రత్నావళి | 3-00 |
| శ్రీ మహాభక్తవిజయము | 3-50 |
| గురుశిష్య సంవాదము | 1-00 |

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1805 మదరాసు-1

శ్రీరస్తు

# విషయసూచిక

—:*:—


| విషయము | పుట | విషయము | పుట |
|---|---|---|---|
| ఉపోద్ఘాతము | 9 | ప్రభువులు-కాలము | 47 |
| ఆధారగ్రంథము | 12 | రెడ్డివంశము | 52 |
| వేదవేదాంగములవివరణము | 14 | రెడ్డిరాజులు-దొంతిఅల్లాడరెడ్డి | 53 |
| ఋగ్వేదము | 17 | వరుసవేది | 54 |
| యజుర్వేదము | 20 | కోమటిప్రోలయ వేమారెడ్డి | 55 |
| సామవేదము | 21 | అనపోత వేమారెడ్డి | 55 |
| అథర్వణవేదము | 22 | అనవేమారెడ్డి | 55 |
| వేదాంగము | 23 | కుమారగిరి వేమారెడ్డి | 56 |
| ఉపవేదములు-ఉపనిషత్తులు | 24 | పెదకోమటి వేమారెడ్డి | 56 |
| ఉపనిషత్తులు | 26 | రాచవేమారెడ్డి | 58 |
| పురాణములు ఉపపురాణములు ఇతిహాసములు | 27 | రెడ్డిప్రభువుల వంశవృక్షములు | 58 |
| పురాణవిభజనము | 28 | వేమనయోగి కుల, తల, కాల నిర్ణయము | 69 |
| ఉపపురాణములు | 30 | కులనిర్ణయము | 76 |
| ఇతిహాసములు | 31 | స్థలనిర్ణయము | 77 |
| ప్రస్థావన | 33 | సమాధిస్థలనిర్ణయము | 78 |
| కొండవీటి ప్రాచీనప్రాభవము | 36 | జననకాలనిర్ణయము | 78 |
| జాతీయదృశ్యము | 38 | సిద్ధిఁబొందిన కాలము | 79 |
| శిల్పసంపత్తి | 40 | బాల్యదశ | 80 |
| కోటలు | 43 | వేమనయొక్క గురువులు శిష్యులు | 82 |
| కోటబురుజులు | 43 | | |
| కుండినపురము-కొండవీడు | 45 | బంగారు యోగములు | 84 |

| విషయము | పుట | విషయము | పుట |
|---|---|---|---|
| వైద్యయోగములు | 88 | సంఘసంస్కారము | 121 |
| వేమనగ్రంథరచన-అసలు గ్రంథములు | 93 | పల్లెటూరు-పట్టణము | 121 |
| పద్యచరణము | 94 | ధనము | 122 |
| పొరపాట్లు | 95 | స్త్రీబుద్ధి-గయ్యాళిస్త్రీ | 122 |
| పద్యమకుటపరమార్థము | 96 | ఉత్తమస్త్రీ-మంచిదాంపత్యము | 123 |
| కవిత్వప్రాభవము | 101 | పురుషులనుగురించి | 124 |
| పద్యములసంఖ్య | 102 | రైతు | 124 |
| కాగలకార్యము | 104 | కోరికలు | 124 |
| వేమనకవిత్వ సామరస్యము | ,, | లోభి | 125 |
| బ్రాహ్మణులనుగురించి | 109 | దాత-ధనము | 126 |
| ఋషులనుగురించి | ,, | అన్నదానమహిమ | 128 |
| విశ్వబ్రాహ్మణులనుగురించి | 110 | దాత-ప్రతిగ్రహీత | 128 |
| బ్రాహ్మణులు | 112 | దుష్టులు | 129 |
| క్షత్రియులు | 112 | ఘనత | 129 |
| వైశ్యులు | 113 | విరక్తి | 130 |
| శూద్రులు | 113 | కవిఘనత | ,, |
| మతములు | 113 | గౌరవింపదగినవారు | ,, |
| శైవము | 113 | శాస్త్రవిజ్ఞానము | 131 |
| వైష్ణవము | 113 | నీతి | 132 |
| శివకేశవభేదము | 114 | లోకులు | 133 |
| వీరశైవము | 114 | హెచ్చరిక | 134 |
| మహమ్మదీయులు | 115 | వేమనమహాకవికాండ | 135 |
| వివిధగ్రంథవిజ్ఞానవేత్త | 117 | చక్కనిపద్యములు | 136 |
| షట్చక్రవర్తులు-షోడశమహారాజులు | 118 | వేమనమహాయోగికాండ | 137 |
| యుగపరిజ్ఞానము | 119 | తననుగురించి | 141 |
| దేశము-చారిత్రకపురుషులు | 120 | బట్టనుగురించి | 143 |
| గణితపరిజ్ఞానము | 121 | దైవపద్ధతి | 144 |
| | | దొంగభక్తులు | 144 |

| విషయము | పుట |
|---|---|
| గురువులు | 145 |
| రాజయోగము | 146 |
| వేదాంతము | 146 |
| వేమన మతప్రచారము-శిష్యులు | 150 |
| సప్తాజ్ఞలు | 151 |
| వేమనవంటివారు | 153 |
| సర్వజ్ఞమూర్తి | 153 |
| తుకారామ్ | 153 |
| అవ్వాయి | 154 |
| అరుణగిరినాథుఁడు | 154 |
| తిరువళ్ళువరు | 154 |
| వేమన ననుసరించినవారు | 155 |
| పోతలూరి వీరబ్రహ్మము | 155 |
| తుంగ వేమన్న | 156 |
| ఏగంటిలక్ష్మయ్య | 156 |
| ముత్యాలనారసింహయోగి | 157 |
| నిట్టల ప్రకాశదాసు | 157 |
| యడ్ల రామదాసు | 157 |
| గ్రంథకారులు | 158 |
| వేమనప్రతిభ | 158 |
| వేమన చరమదశ | 159 |


విషయసూచిక

సమాప్తము

---


## వేమనపద్య కఠిన పదార్థ మంజరి

నేదునూరి గంగాధరంగారిచే

(రహస్యార్థములు-విజ్ఞానాంశములు రచియింపబడెను)

ఈ మంజరిలో వేమనార్యుని పద్యములందలి పరమార్థ విమర్శనము విజ్ఞానము, రహస్యార్థములు, నేదునూరి గంగాధరంగారిచే వివరింపబడెను. మహాకవిగను, మహాయోగిగను వేమనచే వచియించిన పదములలో బాహ్యములు, రహస్యములు పెక్కుపోకడలు కలవు. ఐహికాముష్మిక సంబంధములను మేళవించి భాషించిన వేమన సుభాషితములు, భాషాభిమానములును, భావోద్రేకములైన మెప్పారుచున్నవి. పఠించి పరమానంద మొందగలరని కోరుచున్నాను. 1-50

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1806 మదరాసు-1

# పండితాభిప్రాయము

శ్రీ శివపూజా విధానాద్యనేక గ్రంథకర్తలును, "జ్యోతిషార్ణవ" బిరుదాంకితులును, అగు, మహారాజశ్రీ కాళహస్తి వేంకట సూరయ్య సిద్ధాంతిగారిచ్చిన అభిప్రాయము.

గ్రంథమా! మహాయోగి వేమన కవీంద్రుని జీవితము, గ్రంథకర్తయా! వివిధగ్రంథవిజ్ఞానియైన నేదునూరి గంగాధరం, అభిప్రాయమిచ్చుటయా! నేను—ఇది యెట్లున్నదనఁగా సూర్యభగవానుని కరదీపికతో చూపించినట్లున్నది.

నాకు శిష్యప్రాయుఁడైన చిరంజీవి గంగాధరంచేసిన వాఙ్మయసేవ, దేశసేవ, సంఘసేవ, శాస్త్రపరిశోధనములను, విబుధులు మెచ్చి 1 కవికోకిల, 2 వాస్తువిశారద, 3 అముద్రిత వాఙ్మయసేవక అను బిరుదములచే పిలుచుచున్నారు.

గంగాధరం తన తీరికకాలమునంతయు, పట్టుదలతో; నిరాడంబరముతో, ఇట్టి గ్రంథనిర్మాణముల కుపయోగించుట మేల్తరము. ఈ గ్రంథరచనతో, "పండిత" బిరుదము నొందఁగల ప్రతిభను ప్రకటించినాఁడీ గంగాధరం—

మహాయోగి వేమనకవీంద్రునిగూర్చి నేఁటికి పెక్కుగ్రంథములు వెల్వడినవి. కాని; ఇంత విపులాంశముతోను, విజ్ఞానముతోను ఒక్క గ్రంథమైనను లేదు.

ఈ గ్రంథ మామూలాగ్రముగా పరిశీలించినచో, వేమన శక్తిసామర్థ్యములు తేటతెల్లము కాఁగలవు.

ఇట్టి గ్రంథము లింకను రచియింపఁగలందులకు గంగాధరమునకును, ధనవ్యయమునకు సంకోచింపక, వేమనయందుగల భక్తితో

ప్రకటించిన యస్. అప్పలస్వామిగారికిని, ముచ్చటగా నచ్చొత్తించిన గౌతమీ ప్రెస్ వారికిని, ఇతోధిక కృషి చేయగలందులకు ఇష్టార్థముల నిచ్చి రక్షించుగాక యని భగవంతుని కోరుచున్నాను.

ఆంధ్రమహాజను లీగ్రంథము నాదరింతురుగాక యని హెచ్చరించుచున్నాను.

రాజమహేంద్రవరము ఇట్లు
26-1-50 కాళహస్తి వేంకటసూరయ్య సిద్ధాంతిగారు

---

# పండితాభిప్రాయము

—: * :—

వాస్తు శాస్త్రవేత్తలును, వైద్యశాస్త్ర విజ్ఞానులును అగు బ్రహ్మశ్రీ వేదమూర్తులైన, సింహాద్రి అప్పలాచార్యులు వారొసంగిన అభిప్రాయము.

వేమనను గురించి, పెక్కండ్రు పెక్కువిధములుగా రచియించినారు. 1300 సం॥ నుండి 1700 సం॥ వరకు జననకాలము, కర్నూలు మండలమునుండి గోదావరి మండలమువరకు, స్థలము, అగ్రజాతులను, అంత్యజాతులను విడిచి మధ్యజాతులలో కులము, ఇట్లు అయోమయముగా పక్షపాతములకు వృక్షమూలములై, చౌర్యములకు చందాకులై యుప్పే విమర్శనలతో చాలమంది చరిత్రకారులు నిర్ణయించినారు—

నేదునూరి గంగాధరం ఎంతోకాలము కృషిచేసి, యెన్నెన్నో గ్రంథములను పరిశీలించి, శోధించి తర్కించి తర్కించి, నిగ్గుతేల్చి

నిజాయితీని చూపినాఁడు మావంటివా రమందానంద మొందునట్లు తన కృషిసాగించి కృతకృత్యుఁడై నాఁడు.

యీ గ్రంథము తెలుఁగు భాషామతల్లికొక వెలుఁగువంటిదని నే నూహించుచున్నాను.

ఈ గ్రంథమువలెనే, ఓర్పు, నేర్పు, కూర్పు, తీర్పులను చూపుచు మరుగుపడిన మహాద్విషయములను రచియించగలందులకు, చరిత్రకారుడును, పండితుఁడును, కవియును, భక్తుఁడును, జ్యోతిష్కుఁడును అగు చిరంజీవి నేదునూరి గంగాధరంను దీవించుచు హెచ్చరించుచున్నాను.

"మహాయోగి వేమనకవి జీవితము" అను నీ గ్రంథము పేరునకు తగినదై, వరుసక్రమ విభజనతో, చక్కని శీర్షికలతో, విపుల విషయములతో, విజ్ఞానవంతముతో చదువ చదువ చవులూరునట్టి భాషాభావములతో విలసిల్లుచున్నది—

ఈ గ్రంథమును, పుస్తకభాండాగారముల వారును, పాఠ్యగ్రంథ నిర్ణయాధికారులును, స్థానికసంస్థలవారును, భాషాభిమానులును సర్వవిధముల నాదరింతురుగాక, యని కోరుచున్నాను—

రాజమండ్రి
26-1-50

ఇట్లు
సింహాద్రి అప్పలాచార్యులు వ్రాలు

# ఉపోద్ఘాతము

—:०:—

శ్రీపరాత్పరుఁడు ప్రపంచమును సృష్టించునపుఁడు, ఎనుబది నాల్గులక్షల జీవరాసులను సృజించెను. వీటి యాహార విహారాదులకై స్త్రీపురుషభేదములను కల్పించి, పంచభూతముల నాధారముగా నొనర్చెను. జీవరాసులందు మాంసాహారులనియు, శాకాహారులనియు ద్వివిధములుగా నొనర్చెను. రానురాను మానవులు బుద్ధి పరిజ్ఞానము చేత తమయిచ్ఛవచ్చినట్లు ఆహార విహారములందు మదోన్మత్తులై యుక్తాయుక్త పరిజ్ఞానమును పాటించక జార చోరాది దురాచారము లకులోనై జీవితములను సాగించుకొనుచున్నారు. మానవకోటిలో కొందరు, జాతిమతాభిమానముల చేతను, రాజ్యమదాంధత చేతను విద్యా యుద్యోగ గర్వముల చేతను, తమ ప్రాబల్యములను ప్రకట పరచుకొనుటకై, అల్పుల ననేక విధముల బాధించుచున్నారు.

దేవునాన చేత నప్పుడప్పుడు కొందరు మహాత్ము లుద్భవించి ధర్మమును స్థాపించుచున్నారు. ఈ నియమము ప్రతియుగమునందును పరిపాటిగా జరుగుచున్నది. శ్రీకృష్ణ భగవానుఁడు బుద్ధభగవానుఁడు ఏసుక్రీస్తు, మహమ్మదు, మహాత్మాగాంధి, మున్నగు మహాపురుషు లుద్భవించి ప్రజలకు నయమార్గములను బోధించియున్నారు. రాజా రామమోహానరాయలు, పోతులూరి వీరబ్రహ్మము, వేమన మొదలగు మహామహులు ప్రజలకు సద్బోధనలు చేసియున్నారు. ఇట్టివారి జీవితచరిత్రములు చిరస్మరణీయములు!

''మహాకవి'' వేమనయోగి నేటికారువందల సంవత్సరములనాటి వాఁడు. ఈ కవీంద్రుని సూక్తులను స్మరింపనివారు లేరు. పాశ్చాత్యులు సైతము వేమనసూక్తులను భాషాంతరీకరించి వాడుకొనుచున్నారు.

సి. పి. బ్రౌన్ దొర వేమనపద్యములకు ఆంగ్లభావార్థమును వ్రాసి అచ్చొత్తించినాఁడు. వేమనపద్యములను వేలాదిసేకరించి చెన్నపురిలో పుస్తక భాండాగారమునందుంచినాడు.

వేమననీతులు విద్యార్థిలోకమునకును పాఠ్యగ్రంథములం దుపయోగింపబడుచున్నవి. వేమనయోగి మహానీయుఁడు, యిట్టికవిపుంగవుని జీవితచరిత్రమును వ్రాయునపుడు పక్షపాతములేకుండ యదార్థముగనే వ్రాయవలెను. యీయన వేదాంతియా? కవియా? అనురంధ్రాన్వేషకులు కొందరు 'శూద్రుడనియు, విద్యాగంధము లేనివాఁడనియు, వేదబాహ్యుడనియు, మతద్వేషియనియు లక్షణవిరుద్ధముగ కవిత్వమల్లినాడనియు, జారుఁడనియు, తప్పులు తడకగానున్న యీతని పద్యములు దిద్దుటకు సాధ్యపడవనియు' పక్షపాతబుద్ధితో విమర్శింపసాగిరి.

వేశ్యకాంతతోనుంటినని వేమనయే చెప్పుకొనెను. అన్యస్త్రీసంపర్కమెరుగని ఏకనారీవ్రతుడే యీ మహాకవి. అన్నగారు ప్రజాపాలకుఁడైనరాజు రాజసోదరుడగు వేమన యెల్లర కల్లారుముద్దుగాఁ బెరిగినవాఁడు సుశీలవతియగు వదినెగారు వేమనను పుత్రవాత్సల్యముతో గారాబముగా చూచుచుండెడిది. వేమన వదినెగారిని మాతృదేవతగా భావించి భక్తి విశ్వాసములతో వర్తించుచుండెడివాడు. యుక్తవయస్సున పెండ్లాడక వేశ్యాలోలుడై కాలము గడపినాడీ మహాయోగి. వేశ్య కేమైన నీయనెంచినచో వదినెగారినడిగి తీసుకొనెడివాఁడు. యింటనున్నధనము చాలవరకు వేశ్యకు సమర్పించెను. ఈతని మనస్సును వేశ్యమీదనుండి మరల్పనెంచి అన్నయు వదినెయు అనేకవిధము లాలోచించుచుండిరి. ఒకానొకదినమునందు 'వేశ్య మీ వదినెగారుధరించే చీనాంబరమును బులాకియును దెమ్ము' అని వేమనను నిర్బంధించినదఁట వేమన యీకోరికను వదినెగారితో చెప్పగా "నాయనా! నీకోరికప్రకారము వాటినియిచ్చెదను; కాని; నేను చెప్పి

నట్లు చేసెదవా!'' అని వదినెగారడుగగా, 'అట్లే చేయుదునమ్మా' అని వేమన్న వాగ్దానము చేసెనట. ''ఇదిగో పట్టుపీతాంబరము; ఇదిగో నాళికాభరణము; వీట్లను నీవు తీసుకొనివెళ్ళి వారకాంత దిసమొలతో ముందునకువంగి వెనుక భాగముగా నీవద్దనుండి వీట్లను అందుకొనునట్లు చేయుము. అందులకా వారాంగన యంగీకరించినచో యిచ్చివేయుము యీ నియమమున కంగీకరింపకున్నచో నావినాకు తెచ్చి యిమ్ము.'' అని వదినెగా రాజ్ఞాపింప, వేమన యందులకు సమ్మతించి వాటిని తీసుకొని వేశ్యదరికరిగి యీనియమమును వేశ్యతో చెప్పగా అందుకామె యంగీకరించి వాటిని తీసుకొనెనట.

ఆపరిస్థితిలోనున్న వేశ్యాంగనను కళ్ళారచూచిన వేమన్నకు అసహ్యమును వికలత్వమునుగల్గి నాటినుండియు వేశ్యయింటికి వెళ్ళుట మాని వేశ్యాజారత్వ సంసారమును విడచి, స్వబంధురాలిని వివాహ మాడినట్లు కొన్ని పుక్కిటిగాథలు కలవు వేమన్న వేశ్యావిముఖుఁడైన నాటినుండియు పురాణకాలక్షేపణము జేసికొనుచు, లంబికాశివయోగి నాశ్రయించి, మంత్రోపదేశమునంది గురుపూజసేయుచు జ్ఞానమును సంపాదించి, మానవకోటియందలి దురాచారములను నిర్మూలించుటకు పూనుకొని దేశాటనజేయుచు, స్వానుభవమును పద్యరూపముగా ప్రజలకు బోధించినట్లు తెలియుచున్నది.

పూర్వకవులలో కాళిదాసును, తెనాలి రామలింగమును దేవీ వరప్రసాదమున మహాకవులైనట్లు మనచరిత్రలు వాకొనుచున్నవి. గొఱ్ఱెల కాపరియగు అజ్ఞాని కాళికా వరప్రసాదమున సంస్కృత ప్రబంధకవియై ప్రపంచ ప్రఖ్యాతినంది, భారతమాత యొక్క ప్రతిభ దశదిశల వ్యాపింపజేసినట్లే; వేమన్నయును లంబికాశివయోగి ఆశీర్వచన ప్రభావమున ఆంధ్రమహాకవియై తెలుఁగు భాషామతల్లి ఖ్యాతిని పలుప్రాంతములందు వ్యాపింపఁజేసెను.

---

# ఆధారగ్రంథములు

—:o:—

(1) 1845 సంవత్సరములో కడపమండల వ్యాస్తవ్యుడు వ్రాసికొని ఆంధ్రసాహిత్యపరిషత్తు వారికిచ్చిన 'వేమనచరిత్ర' అను ద్విపద కావ్యము. (2) 1825 సం॥లో కృష్ణామండలన్యాయవాది సి. పి. బ్రౌన్ దొరగారు "వేమన" పద్యములు అనుపేర ముద్రింపించినదియును. (3) ఈ దొరగారే దీనిని భాషాంతరీకరించి, స్వహస్తములతో వ్రాసి చెన్నపురి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమునం దుంచినదియును (4) 1903 సం॥ పమ్మి త్యాగరాయ శెట్టి కంపెనీవారు ముద్రించిన 'వేమనయోగి విరచిత వేదాంత సిద్ధాంతము' (5) 1913 సం॥లో బందరు కాపురస్తులు రాయవరపు పూర్ణయాచార్యులు (నాదెళ్ల పురుషోత్తముడు) గార్లు ప్రకటించిన వేమనసూక్తి సుధాకరమును (6) వారే ముద్రింపించిన వేమనకవి జీవితమును (7) 1915 సం॥లో జి. ఆర్. సుబ్రామయ్య పంతులుగా రాంగ్లభాషలో రచియించి అచ్చువేయించిన 'వేమన వయస్సు'ను (8) 1917 సం॥లో పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారిచే వ్రాయబడి వావిళ్ళరామస్వామి శాస్త్రిగారిచే ప్రచురింపబడిన '(శ్రీ) వేమనయోగి జీవితము'ను (9) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారిచే ముద్రింపబడిన 'వేమన పద్యములు'ను (10) చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే వ్రాయబడిన "వేమనకవి" యును (11) వంగూరి సుబ్బారావుగారిచే వ్రాయబడి పిఠాపుర ఆంధ్రపరిశోధక మహామండలిపక్షమున శాలివాహనశకము 1845 దుందుభి వత్సరమున ప్రకటింపబడినదియును (12) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు ప్రకటించిన 'వేమన' యును (13) నేదునూరి సోదరకవులచే కూర్పబడి యస్. అప్పలస్వామిగారిచే 1949 సం॥లో అచ్చొత్తించబడిన 'వేమననీతిపద్యరత్నావళి' యును (14) మదరాసు

ఓరియంటల్ గ్రంథాలయమునందున్న 52 వ్రాతపతులున్ను 15 పరిశోధకమహామండలిలోగల రెండుప్రతులున్ను—

పైన నుదహరించిన గ్రంథ సముదాయములో, వేమన యోగీంద్రుని జననమునుగురించి గాని; మరణమునుగురించిగాని; ఇదమిద్ధమని సిద్ధాంతము చేయఁబడలేదు. "కావచ్చును, తోచుచున్నది, ఊహింపవచ్చును" అనెడి సంశయములతోడనే ముగించిరి. కొందరు 'రెడ్డి' అనియు, కొందరు 'కాపు' అనియు, మొత్తమువిూఁద శూద్రుఁడని నిర్ణయించిరి.

పరిశోధకులలో చాలమంది బ్రాహ్మణులై యుండుటవలన, ఈర్ష్యాసూయాదులను వెదజల్లి, కుమ్మరి మొల్ల, కంసాలి రుద్రయ్య, జంగము చిక్కన్న, మంగలి మహాదేవుఁడు, మడివాలు మాచయ్య, మాల దాసయ్య, గాజుల తమ్మయ్య, తురక కబీరు, నంబి నాంచారి, రెడ్డిసంగయ్య, కాపుకవిత్వము, మున్నగుపేర్లతో ఖానోనియున్నారు. అందు కొందరు నిందావాక్యముల నుపయోగించక గౌరవార్థముగనే సంబోధించియున్నారు. అట్టివారు (1) శ్రీ చిలుకూరి వీరభద్రరావు గారు (2) శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు (3) శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారు (4) శ్రీగురుజాడ అప్పారావుగారు (5) శ్రీదేవిడీ జమీందారుగారు మున్నగు భాషామనీషులు.

జంగంకథలు, వీధినాటకములు, స్త్రీలపాటలు, పదములు, ఏలపాటలు మొదలగునవి చాలవరకు శూద్రకవులే రచియించిరి. అందుచేతనే యీ వాఙ్మయమునకు తగిన ఆదరణ లేకపోయెనని కొందరు భాషాచరిత్రకారు లనుచున్నారు.

"వేమన్నకు సంస్కృతము రాదు. వేదములలో నేమున్నదో తెలియదు" అని కొందరు వ్రాసినారు. వేమన్నకే కాదు; చాలమందికి వేదములలో నేమున్నదో తెలియదు. వేదము లెందుకు

పుట్టినవో కూడ కొందరూహింపజాలకున్నారు. "వేదములను బ్రాహ్మణే తరులు చదువరాదు; వినరాదు; కనరాదు; అని కొందరు పండితులు ధర్మశాస్త్రములలో లిఖించినారు. వేదములను మానవలోకమునకే పరమేశ్వరుడు కల్పించెను. యిట్టి పవిత్రగ్రంథముల కర్థము లెవ్వరును వ్రాయలేదు. మన వేదములకు విదేశీయులు వ్యాఖ్యానములు చేయించి, విరివిగా వ్యాపింపఁజేసి తత్ఫలితమును వా రనుభవించు చున్నారు. మన దేశములో వైదికు లావేదములను నిత్యపారాయణ ముగా వల్లింతురు. కాని; అందు చాలమంది కందలి యర్థము తెలియదు. తెలిసిన విబుధులు బైటపెట్టరు.

---

## వేదవేదాంగముల వివరణము—వేదములు

వేదము 'విద్' అను ధాతువునుం డుద్భవమైనది. శ్రుతిః, అమ్నాయః, అని దీని పర్యాయపదములు. "వేదయితీతి వేదః" తెలియఁజేయునది కాబట్టి వేదమని చెప్పబడెను. ఈ శబ్దమునకు నిష్పత్తి యెట్లనగా:—"విదంతీ యతోధర్మా ధర్మావితివేదః" = దీని సహాయముచేత ధర్మాధర్మములు తెలియఁబడును. 'శ్రూయత ఇతి శ్రుతిః' = వినఁబడుటచేత శ్రుతి యనబడెను. (పరమేశ్వరునిచే వినబడెను) శ్రోత్రేంద్రియముచే శబ్దరూపముగాఁ తెలియుటవలన 'శ్రుతిః' అనఁబడెను.

వేదమును ఆదియందు పరమేశ్వరుఁడు బ్రహ్మ కుపదేశించెను. తదుపరి బ్రహ్మ ఋషుల కుపదేశించెను. ఋషులు తమ తమ శిష్యకోటి కుపదేశించిరి. కొంతకాల మిట్లుండగా సోమకాసురుఁడు

వేదములను దొంగిలించి సముద్రమున దాగియుండ భగవంతుఁడు మత్స్యావతారమెత్తి సోమకాసురుని సంహరించి, వేదములను తెచ్చి బ్రహ్మకిచ్చెను. ఈ కారణమువలననే వేదములు వ్రాతపూర్వకముగా లేక, ఉపదేశపూర్వకముగా నున్నవి. ఈ కారణముచేతనే శ్రుతులు అని పేర్లు కలిగెను.

'ఆమ్నాయః' అనఁగా వల్లించుట యని యర్థము, 'ఆమ్నాయతే పరంపరయే త్యామ్నాయః' అనఁగా (గురుశిష్యులు) పరంపరగా నభ్యసించుటనుబట్టి ఆమ్నాయమనఁబడెను.

వేదములను కాలక్రమముగా ననేకమంది రచియించినట్లు విబుధులు వాకొనుచున్నారు. ఎందుచేత ననఁగా! విశ్వామిత్ర మహర్షి ఋగ్వేదములోని తృతీయ ఖండమునందలి గీతములకును; భారద్వాజుఁడు ఋగ్వేదములోని షష్ఠమ ఖండమునందలి కొన్ని గీతములకును, వసిష్ఠమహర్షి ఋగ్వేదములోని సప్తమ ఖండమునందలి గీతములకును, వామదేవుఁడు ఋగ్వేదములోని చతుర్థఖండమునందలి గీతములకును, ఇదేవిధముగా అగస్త్య, కశ్యప, ఆంగీరస, జమదగ్ని, పరాశర, గౌతమ, నారద, కణ్వ, మేధాతిథి, శునశ్శేప మొదలగు ఋషులు వేదములందలి కొన్ని కొన్ని గీతములను రచియించుటనుబట్టి ఋషులే వేదములకు కర్తలని తోఁచుచున్నది.

వేదములందు గల విషయములు, అత్యంత శ్లాఘనీయములైనవి. ప్రపంచవిషయ జ్ఞానమును; ఆముష్మికవిషయ జ్ఞానమును; వివిధ విజ్ఞానమును శోధించునట్టివై యున్నవి. శ్రీమన్నారాయణుని శ్వాసరూపమే వేదమనియును, గరుత్మంతుని రూపమును ధరించి వేద పురుషుఁడు శ్రీమన్నారాయణునకు వాహనమై యున్నాఁడనియును, అర్థప్రమాణములు గలవు.

వేదములు మూఁడు భాగములు:—(1) కర్మకాండము :— ఇందులో, ఇహ పర సుఖములకుఁ దగిన కర్మానుష్ఠానములనుఁ జేయు పద్ధతులును, అశ్వమేధము, వాజపేయము మున్నగు యాగములు చేయు విధములును, ఆ యా యాగములు చేయుటవలన గలుగు ఫలములును యుండును.

(2) ఉపాసనాకాండము:—భగవంతునియందు భక్తి చేయు విధమును, అటువంటి భక్తవరులకు గలుగు ఫలములును, యిందులో నుండును.

(3) జ్ఞానకాండము :—తత్త్వజ్ఞానమువలన బ్రహ్మజ్ఞానము నందు మార్గమును, అద్దాన లభించు ప్రయోజనమును యిందులో నుండును.

మరియును; వేదమును త్రివిధముగా వాకొందురు.

(1) బ్రాహ్మణములు:—అనఁగా బ్రహ్మజ్ఞాను లనుష్ఠింపవలసిన విధులు. (ఋషులు తెలిసికొనినవని కొందరి మతము)

(2) మంత్రములు:—అనఁగా భగవంతుఁడు మొదలగువారిని స్తుతించు స్తోత్రములు (ఋషులు విన్నవని కొందరి మతము)

(3) ఆరణ్యకములు :—అనఁగా ఋషులు అరణ్యములందు భగవంతుని స్తుతించిన భాగములు (ఆరణ్యకములు బ్రాహ్మణములకు టీకలవంటివని కొందరి మతము)

ఋగ్వేదమునందున్న బ్రాహ్మణములు హోతలయొక్కయు, యజుర్వేదమునందున్న బ్రాహ్మణములు అధ్వర్యులయొక్కయు, సామవేదమునందున్న బ్రాహ్మణములు ఉద్గాతృలయొక్కయు విధులను స్పష్టపరచును. ఐతరేతి బ్రాహ్మణము, కౌషీతకీ బ్రాహ్మణము, తైత్తిరీయ బ్రాహ్మణము, శతపథ బ్రాహ్మణము, తాండ్య బ్రాహ్మ

ణము, గోపథబ్రాహ్మణములను నీ బ్రాహ్మణములు, ఆర్యులయొక్క ఆదివచన కావ్యములని, కొంద రూహించుచున్నారు.

పైన వివరించిన బ్రాహ్మణములును, ఆరణ్యకములును, ఉపనిషత్తులలోఁ జేరినవి. ఇవి విభజనలేక యేకముగా నుండినందున, అధ్యయనము చేయువారికి, సులభముగా నుండునటుల వేదవ్యాసుల వారు 1 ఋక్, 2 యజుర్, 3 సామ, 4 అథర్వణ అని నాలుగు భాగములుగా విభజించెను. 5 వది ప్రణవవేదము మన దక్షిణ హిందూదేశమందు లేదు. పంజాబు దేశములో ప్రకటించిరి.

రావణాసురుఁడు వేదములను చిక్కులు తీర్చి, భాగములుగా విభజించి, పదము, క్రమము, జట, ఘనము, మున్నగు వరుసలు కల్పించెను. వేదశ్లోకములకు స్వరమునుబట్టి యర్థము తీయవలసి యుండును. వేదములు స్వతస్సిద్ధములు. ఎవరైనను ఏ మతము వారైనను తమ కనువగు రీతులతో మార్పులు కలిగించి రేని; యామార్పులు ప్రత్యక్షముగఁ గనుపించుచుండును. ఇట్టి పవిత్రవంతములైన వేదములు ప్రజాబాహుళ్యమునకు లభింపనీయక బ్రాహ్మణులు మాత్రమే తమ స్వాధీనమునం దుంచుకొన్నారని పలువురనుచున్నారు. యీ పవిత్రవంతములగు వేదముల వృత్తాంతమును సంగ్రహముగా తెలిసికొనుట మేల్తరము గదా!

---

ఋగ్వేదము

పరమాత్మను స్తుతించు మంత్రము 'ఋక్' అందురు. ఇది మిక్కిలి పురాతనమైనది. మూఁడువేల సంవత్సరములకు పూర్వమే దీనియొక్క వాక్యములు, పదములు మొదలగు వివరములు గణింపఁబడినవని కొందరనుచున్నారు.

ఋగ్వేదము 10 మండలములుగా విభజింపఁబడినది. 10622 పద్యములును, 153826 కావ్యములును, 432000 పదములును గలిగి యున్నది. మొదటి ఏడు మండలములయందు పరబ్రహ్మమును, అగ్ని యను పేరుతోఁడను, ఏడవ మండలమున, ఇంద్రుఁడను పేరుతోఁడను స్తుతింపఁబడియున్నది, మిగిలిన గీతములు విశ్వదేవతలను పేరుతో స్తుతింపఁబడియున్నది. 8, 9 మండలములందు ప్రాధాన్యమైన గీత ములు పరబ్రహ్మమును స్తుతింపఁబడియున్నవి. 8 వ మండలములో 92 గీతములును, 9 వ మండలములో 114 గీతములు కలవు. వీని యందు కొన్ని సోమలతను గూర్చి స్తుతింపఁబడియున్నవి, ఈ దశ మండలములలోను నూటికి పైగా అనువాకములు గలవు.

వీనియందు గీతములు రచియించిన ఋషుల, నామధేయము లును, అని యే దేవతలయొక్క పేరులతో వివరించబడెనో: ఆదేవతల పేర్లను, ఏ విషయమునకై రచియింపఁబడినవో ఆ యా విషయముల యొక్క వివరణములను విశదముగాఁ జెప్పఁబడియున్నది. 1 వ మండ లము 15 వ అధ్యాయమునందు, కుత్సుని, ధృతుని గూర్చిన గీతము లును, కొందరు మును లొక యెడారిదారిని పోవునపుడు నీళ్ళకై యొకఁడొక బావిలో దిగఁగా; వేరొకఁడా బావిని బండిచక్రములో మూయఁగా, లోపలనున్న ముని పరితాపములో ప్రార్థించిన గీతము లును, 23 వ అధ్యాయమునందు అగస్త్యుఁడు, ఇంద్రుఁడు ఆదిగాగల వారికి జరిగిన సల్లాపములును, 24 వ అధ్యాయమునందు అగస్త్యుఁడు స్తుతించిన గీతములును, విషమునకు భయపడి ప్రార్థించిన గీతము లును కలవు. 7 వ మండలములో 3 వ అధ్యాయమునందు 8 వ ప్రక రణమున వసిష్ఠుఁడు విషవేదన తొలఁగుటకై ప్రార్థించి యున్నాఁడు. 3 వ మండలములో 5 వ అధ్యాయమునందు విశ్వామిత్రుఁడు రచి యించిన ప్రార్థనలయందలి కడపటి గీతములందు ఆరవ మంత్రములో పరమాత్మను "ఓంకార గాయత్రి" గా స్తుతింపఁబడియున్నది. 6 వ

మండలములో 3 వ గీతములందు పరమేశ్వరుని సూర్యునియొక్క పేరుతో స్తుతించినవియును, వర్షము నిమిత్తము వసిష్ఠుఁడు ప్రార్థించి నవియును గలవు. 7 వ మండలములో 3 వ అధ్యాయమునందు చివర భాగమున, ఆర్యులు ఆదియందు గృహములు మొదలగునవి నిర్మించు నపుడు పఠించే మంత్రములు కలవు. 4 వ అధ్యాయమునందు రుద్రుని గూర్చి స్తుతింపఁబడియున్నది. ఈ మండలములో కడపటి భాగమందు, ఆదికాలపు రాజుల చరిత్రలు ప్రస్తావింపఁబడియున్నవి. 8 వ మండల ములో 27 వ అధ్యాయమునందు రాజపట్టాభిషేకము చేయు వివరణ ములును, 8 మొదలు 38 వరకు గల అధ్యాయములందు, ఇంద్రాది దేవతలను వర్ణించురీతులును, 34 వ అధ్యాయమునందు భయభక్తి లబ్బుటకు సాధనమగు కర్మలును, 4 వ అధ్యాయమునందు పురోహితుల యొక్కయు, ఆచార్యులయొక్కయు లక్షణములును, వారి వారికి చేయవలసిన మర్యాదలును వివరింపఁబడియున్నవి. 10 వ మండల ములో 6 వ అధ్యాయమునందు శత్రుజయ విషయమైన 2 గీతము లును, 7 వ అధ్యాయమునందు సూర్యచంద్రుల సల్లాపములును, యముఁడు యమునను చెడుప యత్నించినపుడు నీతివాక్యములు వచి యించి యడ్డగించిన గీతములును 10 వ అధ్యాయము కడపటి భాగ మున అంబరీషుని కుమార్తెను గురించియును, సూర్యుని గుఱించియును, 11 వ అధ్యాయమునందు మొదట, లోకసృష్టి విషయమును గుఱించి యునుఁ జెప్పఁబడిన గీతములును కలవు.

ఋగ్వేదములోని ఐతరేయబ్రాహ్మణమును, ఐతరేయారణ్యక మును, ఐతరేయోపనిషత్తును, కౌషీతక్యుపనిషత్తును, మిక్కిలి ప్రశ స్తములైనవిగా విజ్ఞాను లెంచుచున్నారు

———

## య జు ర్వే ద ము

'యజ్' అను ధాతువునం దుద్భవించినది 'యజుర్వేదము' = యాగము, బలి, దానము మొదలగువానిని గురించి చెప్పఁబడిన దీవేదము. యాగము, బలి, దానము మొదలగునవి చేయునప్పుడు పురోహితులు, వారి సహోపాధ్యాయులు చెప్పునట్టి పద్యములు గలవు. ఈ వేదము ననుష్ఠించువారలకు 'అధ్వర్యులు' అని పేరు.

దీనియందలి ప్రధాన భాగములందు మంత్రములును, సంహిత యందలి 40 అధ్యాయములయందు స్తోత్రములును గలవు. ఇది 286 అనువాకములును, సుమారు 1987 ప్రకరణములును గల్గియున్నది.

1, 2 అధ్యాయములందు మొదట అమావాస్య, పౌర్ణమి దివసంబులందు చేయవలసిన యాగములును, కడపట పితృకర్మలను చేయు విధములును, 3 వ అధ్యాయమునందు నిత్యకర్మాదులును, 4 మొదలు 8 వ అధ్యాయములవరకు అగ్నిష్టోమాదులును, సోమపాన మును, 9, 10 అధ్యాయములందు, వాజపేయము, రాజసూయము మొదలగు యజ్ఞములును, 19, 20, 22, 23, 24, 25 అధ్యాయము లందు అశ్వమేధ యాగమును, 30, 31 అధ్యాయములందు పురుష మేధము, సౌత్రామణి, నారాయణ బలి మొదలగునవియును, మిగిలిన యధ్యాయములందెల్లను యాగముల విషయములు విరివిగా వర్ణింపఁ బడి యున్నవి.

స్తోత్రభాగములందు, పరమేశ్వరుని, ప్రజాపతి, పరమేష్ఠి, నారాయణుఁడు, బృహస్పతి, ఇంద్రుఁడు, వరుణుఁడు, అశ్విని మొదలైన నామములచే పొగడబడియున్నవి. వశిష్ఠుఁడు, వామ దేవుఁడు, విశ్వామిత్రుఁడు మొదలగువార లీ స్తోత్రములకు కర్తలుగ నున్నారు.

యజుర్వేదమునందు ప్రాణులను హింసింపరాదని, విధులున్నవి. శతపథ బ్రాహ్మణమునందు బలుల నీయరాదని శాసింపఁబడినది. యజుర్వేదము వాజసనేయుల కాలమున, కృష్ణ యజుర్వేద మనియు, శుక్ల యజుర్వేదమనియు ద్వివిధములైనది. శుక్ల యజుర్వేదము వాజసనేయసంహిత యనియును, తైత్తిరీయసంహిత యనియును పిలువఁబడుచున్నది. శుక్ల యజుర్వేదమునకు 'ఉదాత్త', 'అనుదాత్త' లను రెండు స్వరములును, కృష్ణ యజుర్వేదమునకు 'ఉదాత్త' 'అనుదాత్త' 'స్వరిత' 'ప్రచయము' అని నాల్గు స్వరములును గలవు.

శుక్ల యజుర్వేదమునందలి, ఈశావాస్యము ఉపనిషత్తులకెల్ల ప్రధానమైనదిగా గణింపఁబడుచున్నది.

---

## సామవేదము

గానరూపమైన గీతములు కలది సామవేదము. ఇయ్యది సహస్ర సంహితాభేదము కలదియై యున్నది. ఇందులో 1549 పద్యము లున్నవనియును, అందు 78 పద్యములు, ఋగ్వేదములోని వనియును, కొందరు చెప్పుచున్నారు. ఈ వేదమును వృథుశాఖను, వ్యాసమహర్షి వలన, జైమినిఋషియును, ఆయనవలన ఆయన కుమారులగు సుమంతాదులు అధ్యయనము చేసిరి.

దీనిలో పరమేశ్వరుని, ఇంద్రుఁడు, అగ్ని మొదలగు నామముల చేత స్తుతింపఁబడియుండెను. పాపహారణమగు గీతములును, వీనిని అధ్యయనము చేయువారికి లభించెడి ఫలములను చెప్పఁబడెను. దీని నధ్యయనము చేయువారిలో (1) ఉదీచ్యసామగులు (2) ప్రాచ్య

సామగులు అని రెండు రకములవారు గలరు. దీని నధ్యయనము చేయువారికి "ఉదాత్ములు" అనిపేరు. సుకర్మాదులు, ఏనూరుగురు దీని నధ్యయనము చేసియున్నారు.

ఈ వేదములోని (1) ఛాందోగ్యోపనిషత్తు (2) కేనోపనిషత్తులు రెండును మిక్కిలి ప్రశస్తములైనవి. భక్తిప్రాధాన్యమైన దీ సామవేదము,

---

## అథర్వణ వేదము

అథర్వణవేదములో, శాంతిక, పౌష్టిక, చరకాది మంత్ర తంత్ర ప్రయోగ పద్ధతులున్నవి. ఈ వేదమును వ్యాసమహర్షి శిష్యుఁడైన సుమంతుఋషి తన కుమారుండగు 'కబంధునకు' ఉపదేశించెను.

ఈ కబంధుఁడు దీనిని ద్విభాగ మొనర్చి 'దేవదర్శాది' శిష్యులకు ఉపదేశించెను.

ఇయ్యది 28 కాండములును, 1015 వాక్యములును, 200 లకు పైగా అనువాకములును, 760 పైగా సూక్తములును గలిగి, 40 ప్రపాఠకములుగా భాగింపఁబడియున్నది. ముఖ్యముగా శత్రునాశనము మొదలగు విషయము లిందు వచియింపఁబడియున్నవి. నక్షత్రముల యొక్కయు, మాసములయొక్కయు ప్రస్తావన గలదు. ద్వితీయ భాగమునందు ప్రపంచోత్పత్తిని గుఱించియును, ప్రపంచమున కాది కారణము బ్రహ్మమనియును, సంవత్సర మాసాది వివిధవిషయములును విశదీకరింపఁబడి యున్నవి—దీనిలో నంతర్భూతంబులగు (1) ముండకోపనిషత్తును, కేనోపనిషత్తును ప్రశస్తములైనవి.

---

## వే దా ం గ ము లు

వేద, వేదాంత (ఉపనిషత్తులు) ములకు, అంగములైనవి షట్ఛాస్త్రములు. వీనినే వేదాంగము లందురు.

శ్లో. శిక్షా, వ్యాకరణం, ఛందో । నిరు_క్తం, జ్యోతిషం తథా
కల్పశ్చేతి షడంగాని । వేదస్యాహుర్మనీషిణః.

అనగా 1 శిక్ష; 2 వ్యాకరణము, 3 ఛందము, 4 నిరు_క్తము, 5 జ్యోతిషము, 6 కల్పము. యీ యారు శాస్త్రములను వేదాంగములని వాడబడుచున్నవి.

శిక్ష—'పాణిని', దీనిని రచియించెను. దీనిలో వేదశబ్దముల యొక్క స్థానజ్ఞానమును, ఉదాత్తానుదా_త్త స్వరితస్వరములజ్ఞానమును చెప్పబడియెను. ఉదా_త్త = ఉచ్ఛము, అనుదా_త్త = నీచము, స్వరిత = సమానము అని అర్థము. వ్యాసశిక్ష, భరద్వాజశిక్ష, నారద శిక్షలు కలవు.

వ్యాకరణము:—దీనిన్ని పాణినియే రచియించెను. కాత్యాయనులును, పతంజలులును వ్యాఖ్యానములను చేసియున్నారు. దీనిలో వేదశబ్దములయొక్క ప్రకృతి, ప్రత్యయజ్ఞానము వివరింపఁబడియున్నది. దీనికి వ్యతిరి_క్తవ్యాకరణములు వేదాంగముగా గణింపఁబడవు. అయ్యవి పురాణముల కుపయోగించును.

ఛందము—పింగలముని దీనిని రచియించెను. దీనిలో వేదము నందుఁ జెప్పఁబడిన గాయత్రి మొదలగు ఛందములయొక్క జ్ఞానము వివరింపఁబడినది.

నిరు_క్తము—యాస్కమహర్షి దీనిని రచియించెను. దీనిలో వేదమంత్రములయొక్క ప్రయోజనమును స్పష్టపఱుచు నిమి_త్తమై,

అప్రసిద్ధపదములయొక్క అర్థములు వివరింపఁబడియున్నవి. (1) వేద శబ్దవివరణ నిఘంటువును (2) శాకపూర్ణి నిరుక్తమును గలవు. ఇది పదకాండ, అర్థకాండ అని ద్విభాగములుగా నున్నది.

జ్యోతిషము:—ఆదిత్యాదులు దీనిని రచియించిరి. దీనిలో వైదికకర్మల నారంభించుటకు కావలసిన కాలజ్ఞానమును, తత్ఫలమును, భవిష్యత్సూచనలును చెప్పఁబడియున్నవి. దీనిని వివరించు సూర్య సిద్ధాంత, దృక్సిద్ధాంతాది గ్రంథము లనేకము లున్నవి.

కల్పము:—దీనికి; అశ్వలాయన, కాత్యాయన, ఆపస్తంబ, బోధాయన, వైఖానస, ద్రాహ్యాయన, భారద్వాజ, సత్యాషాఢ, హిరణ్యకేశి మొదలగువారు, సూత్రకర్తలు; వేదములయం దుద్ఘో షింపఁబడిన యజ్ఞకర్మల ననుష్ఠించు విధములను వివరించును.

---

## ఉపవేదములు—ఉపనిషత్తులు

### ఉ ప వే ద ము లు

ఋగ్యజుస్సా మాథర్వణములనెడు నాల్గువేదముల కనుబంధము లగు నాలుగుపవేదములు గలవు. యీా యుపవేదములు, అసలు వేద ములనుండి క్రమముగా వెలసినవి; 1 ఆయుర్వేదము. 2 ధనుర్వేదము 3 గాంధర్వవేదము, 4 అర్థవేదము.

ఆయుర్వేదము:—దీనిని బ్రహ్మ, అశ్వినీదేవతలు, ధన్వంతరి మొదలైనవారు రచియించినారు. ఇది రోగనివారణ చేయుటను బోధించును. చరక, వాగ్భట్ట, సుశ్రుతాది గ్రంథములు దీని యంత ర్భాతములు. ఈ వేదము జ్ఞానదాయకమైనది. ఔషధ దానముచేత

పుణ్యము కలుగును. ఔషధముచేత రోగశమనము కాకపోయినచో; వైరాగ్యము కలుగును. వైరాగ్యమువలన భక్తిమార్గము, జ్ఞాన మార్గము లలవడి, తద్వారా ముక్తిమార్గాన్వేషణము కలుగును. అందుచేత యీ వేదము జ్ఞానమార్గము నంటియున్నదని వచియించు చున్నారు.

ధనుర్వేదము :—బ్రహ్మదేవుని వలన ఉపదేశము నొంది; విశ్వామిత్రమహర్షి యీ వేదమును రచియించెను. దీనిలో ముక్త, అముక్త, ముక్తాముక్త, యంత్రముక్తలనెడు చతుర్విధ శాస్త్రవిద్యలు కలవు. అనఁగా చక్రాదులు ముక్తము, ఖడ్గాదులు అముక్తము, నారాచాదులు ముక్తాముక్తము, శతఘ్ని మొదలగునవి యంత్ర ముక్తములు. ఈ వేదమునందు అస్త్ర శస్త్ర ప్రయోగమంత్రములును, శత్రునాశమును, శిష్టజనరక్షణమును, దుష్టజనశిక్షణమును వచియింపఁ బడి యున్నది. అందుచేత ప్రజాక్షేమమును, అద్దాన మోక్షమును లభించును. కావున యీ వేదము, మోక్షమార్గము నంటియున్నదని వచియించుచున్నారు.

గాంధర్వ వేదము:—భరతముని దీనిని రచియించెను. దీనిలో స్వర, తాళ, మూర్ఛాదులును, నృత్య, వాద్యాదుల విషయములును వివరముగా విశదీకరింపఁబడియున్నవి. సమ్య + గీత = సంగీతము, సంగీతమువలన సర్వేశ్వర స్తోత్ర మానందదాయకముగ నుండును. కావున యీ వేదము పరలోకసాధన నంటియున్నదని వచియించు చున్నారు.

అర్థ వేదము :— దీనిని అనేకులు మహాత్ములు రచియించి యున్నారు. దీనికి స్థాపత్యమని మరియొక పేరు గలదు. శిల్పశాస్త్రము పాకశాస్త్రము, నీతి శాస్త్రము, అశ్వశాస్త్రము మొదలగునవి అథర్వణ వేదాంతర్భూతములు. ఈశాస్త్రములు ధనసంపాదనకు హేతు

భూతములు, ధనసంగ్రహాము వలన, సత్కార్యాచరణము (దేవాలయ నిర్మాణము, యజ్ఞము చేయుట) మొదలగువానికి యుపయుక్తమై ఆముష్మిక ఫలమును లభింపఁజేయును. కావున యీ వేదము ఆముష్మిక ఫలమార్గము నంటియున్నదని వచియించుచున్నారు.

---

## ఉ ప ని ష త్తు లు

అసలు వేదములు నాలుగింటియందలి ముఖ్యాంశములను వివరించుటకు 'ఉపనిషత్తులు' వెలసినవి. ఉపనిషత్ అను శబ్దము మూఁడు పదముల చేరికయై యున్నది.

ఉప, ని, సత్, ఉప = సమీపమున, ని = చక్కఁగా సత్ = పొందఁబడినది. అనఁగా ; అచార్య సమీపమునుండి అధ్యాత్మ విద్య చక్కఁగా పొందఁబడినదని భావము. 'ఉపనిషత్'—అస్యాం శ్రేయః ఉపనిషీదతి—అని విగ్రహము. అనఁగా మేలు కలదనియు, లోక హితమును తెలియఁజేయునది యనియు భావము. ఉపనిషత్తులకు, వేదాంతములనియు, వేదశిరస్సులనియు, రహస్యములనియు వివిధ నామములు కలవు.

వేదాంతము = వేదముయొక్క పర్యవసానమును దెల్పునది. వేదశిరస్సు = (మానవునకు శిరస్సు ప్రధానమైనది) వేదమునకు శిర స్థానమైనది. రహస్యము = గురువునొద్ద పరమాత్మ జ్ఞానము నభ్యసింపదగినది. అంతరంగము = లోపలి రహస్యమును దెలుపునది, ప్రార్థనము = స్తోత్రము చేయునది, సమీపసాధనము = దగ్గరగాయుండి పరమాత్మ జ్ఞానమును సాధించునది. ఇత్యాది నామార్థములచే ఉపనిషత్తులు ప్రకాశింపుచున్నవి.

నాలుగు వేదములనుండియు 1180 ఉపనిషత్తులు కలిగినవి. ఋగ్వేదమునుండి 21 శాఖలును, యజుర్వేదమునుండి 109 శాఖలును, సామవేదమునుండి 1000 శాఖలును, అధర్వణవేదమునుండి 50 శాఖలును మొత్తము 1180 శాఖలును ప్రభవించినవి. వీనినే ఉపనిషత్తు లందురు.

ఇవి మూఁడు భాగములు— (1) కర్మకాండము = కర్మలను బోధించునవి 840, (2) ఉపాసనా కాండము = ధ్యేయబ్రహ్మను బోధించునవి 232, (3) జ్ఞానకాండము = జ్ఞేయబ్రహ్మనుబోధించునవి 108—జ్ఞేయబ్రహ్మను బోధించు 108 ఉపనిషత్తులును ప్రసిద్ధమైనవి. ఈ సుప్రసిద్ధ ఉపనిషత్తులు 108 దింటినిన్ని, శ్రీరామచంద్రమూర్తి తన భక్తుఁడగు ఆంజనేయునకు మోక్షసిద్ధికొఱ కుపదేశించెను. వీని యందు 10 ఉపనిషత్తులు మిగుల ప్రఖ్యాతములైనవి. వీనినే దశోపనిషత్తులందురు.

దశోపనిషత్తులు:—ఈశావాస్యోపనిషత్, కేనోపనిషత్, కఠోపనిషత్, ప్రశ్నోపనిషత్, ముండకోపనిషత్, మాండూక్యోపనిషత్, తైత్తిరీయోపనిషత్, ఐతరేయోపనిషత్, ఛాందోగ్యోపనిషత్, బృహదారణ్యకోపనిషత్, ఈ దశోపనిషత్తులను ద్వైత అద్వైత, విశిష్టాద్వైత, మతస్థు లంగీకరించియున్నారు.

---

## పురాణములు - ఉపపురాణములు - ఇతిహాసములు

### పు రా ణ ము

"పురాణం సర్వశాస్త్రాణాం । ప్రథమం బ్రహ్మణాస్మృతమ్,
అనంతరంతు వక్త్రేభ్యో । వేదా స్తస్య వినిర్గతాః"

ఈ శ్లోకము మత్స్యపురాణములోనిది. దీనినిబట్టి చూడఁగా, పురాణములను బ్రహ్మదేవుఁడు వచియించి తదుపరి వేదములను వచియించినట్లు నిర్ణయింపఁబడుచున్నది. పురాణము = వేదముకంటె పూర్వమునందుండినది.

పురాణము కృతయుగమునందు, నూఱులక్షల గ్రంథముగను, త్రేతాయుగమునందు నూటపదునొకండు లక్షల గ్రంథముగను, ద్వాపరయుగమునందు ఏఁబదియైదున్నర లక్షల గ్రంథముగను రచియింపఁబడెను. కలియుగమున పురాణమును పదునెనిమిదిగ విభజించి నాలుగులక్షల గ్రంథగలదిగ వేదవ్యాసమహర్షి రచియించెను.

---

## పురాణవిభజనము

శ్లో. బ్రాహ్మం పాద్మం వైష్ణవంచ, శైవం లైంగంచ గారుడమ్,
నారదీయం భాగవతం, ఆగ్నేయం స్కాందసంజ్ఞకమ్
భవిష్యం బ్రహ్మవైవర్తం, మార్కండేయంచ వామనమ్
వారాహం మాత్స్య కౌర్మాణి, బ్రహ్మాండాఖ్యమితి త్రిషట్.

1 బ్రహ్మ పురాణము —బ్రహ్మదేవుఁడు మరీచికి దీనిని బోధించెను. ఇది 10 శ్లోకములు గల గ్రంథము.

2 పాద్మపురాణము :—బ్రహ్మదేవునిచే మహర్షులకు చెప్పఁబడినది. 55 వేల శ్లోకములు గల గ్రంథము.

3 విష్ణుపురాణము:—పరాశరమహర్షి దీనిని రచియించెను. 8 వేల శ్లోకములుగల గ్రంథము.

4 శివపురాణము :—వాయుదేవుఁడు దీనిని రచియించెను. 24 వేల శ్లోకములుగల గ్రంథము. దీనికి వాయుపురాణమని మఱియొక పేరు గలదు.

5 భాగవత పురాణము:—శుక మహర్షి పరీక్షిన్మహారాజున కుపదేశించెను. 18 వేల శ్లోకములు గలది.

6 నారదీయ పురాణము :—ఇది నారదమహర్షి ప్రణీతము. 25 వేల శ్లోకములుగల గ్రంథము.

7 మార్కండేయ పురాణము:—ఇది మార్కండేయ మహాముని ప్రణీతము. 32 వేల శ్లోకములు గల గ్రంథము. ఇందు పక్షులు జైమినికి ధర్మములు జెప్పినవి ప్రశస్తము.

8 భవిష్యోత్తర పురాణము :—ఇది శతానీకునిచే సుమంతునకు బోధింపఁబడినది. 31 వేయి శ్లోకములు గల గ్రంథము.

9 ఆగ్నేయ పురాణము :—ఇది భృగుమహర్షి ప్రణీతము. 8 వేల శ్లోకములు గల గ్రంథము. ఇందు యాగాదివిధులు చెప్పబడెను.

10 బ్రహ్మవైవర్తపురాణము:—వసిష్ఠమహర్షి అంబరీషునకు, దీని నుపదేశించెను. 12 వేల శ్లోకములు గల గ్రంథము.

11 లింగపురాణము:—ఇది నందీశ్వర ప్రణీతము. 11 వేల శ్లోకములు గల గ్రంథము.

12 వరాహపురాణము:—ఇది వరాహమూర్తిచేత భూదేవి కుపదేశింపఁబడెను. 24 వేల శ్లోకములుగల గ్రంథము.

13 స్కాందపురాణము:—కుమారస్వామి దీనినిరచియించెను. 100 వేల శ్లోకములుగల గ్రంథము.

14 వామనపురాణము:—ఇది బ్రహ్మదేవుని ప్రణీతము. 14 వేల శ్లోకములు గల గ్రంథము.

15 మత్స్యపురాణము:—శ్రీమహావిష్ణువు మత్స్యావతారియై మనువున కుపదేశించినది. 14 వేల శ్లోకములుగల గ్రంథము.

16 కూర్మపురాణము:—శ్రీ మహావిష్ణువు కూర్మరూపమున రచియించిన దీ గ్రంథము. ఇందు 6 వేల శ్లోకములున్నవి.

17 గారుడ పురాణము :—శ్రీ మహావిష్ణువు గరుత్మంతున కుపదేశించిన దీ గ్రంథము. ఇందు 16 వేల శ్లోకము లున్నవి.

18 బ్రహ్మాండపురాణము:—బ్రహ్మదేవుండు దీనిని రచియించెను. 12 వేల 2 వందల శ్లోకములు గల గ్రంథము.

యీ 18 పురాణములలో:—1 విష్ణు, 2 భాగవత, 3 నారదీయ, 4 గారుడ, 5 పాద్మ, 6 వారాహ అనునవి సాత్త్వికపురాణములు. ఇవి శ్రీమహావిష్ణు ప్రతిపాద్యములు—

1 బ్రహ్మ, 2 బ్రహ్మాండ, 3 బ్రహ్మవైవర్త, 4 మార్కండేయ, 5 భవిష్య, 6 వామన అనునవి రాజసపురాణములు. ఇవి బ్రహ్మదేవ ప్రతిపాద్యములు—1 శైవ, 2 లైంగ, 3 స్కాంద, 4 ఆగ్నేయ, 5 మాత్స్య, 6 కౌర్మ అనునవి తామసపురాణములు. ఇవి సాంబశివ ప్రతిపాద్యములు.

కొంతమంది మతద్వేషముచేత, తామసములను సాత్త్వికములనియును, సాత్త్వికములను తామసములనియును చెప్పుచుందురు. కొందరు దేవీభాగవతమును భాగవతపురాణముగా గణింపవలెనని వాదింతురు.

---

## ఉ ప పు రా ణ ము లు

పైన నుదహరించిన 18 పురాణములకును 18 ఉపపురాణములు కలవు. 1 ఉశన, 2 కపిల, 3 కాళీ, 4 సనత్కుమార, 5 శంభు, 6 సౌర, 7 దూర్వాస, 8 నందీయ, 9 నారసింహ, 10 నారదీయ, 11 పారాశర, 12 అంగీరస సంహిత, 13 భృగు సంహిత, 14 మారీచ, 15 మానవ, 16 వాశిష్ఠ, 17 లింగ, 18 వారుణ అను 18 ఉపపురాణములు కలవు.

---

## ఇ తి హా స ము లు

శ్రుతి మొదలు ఇతిహాసములవరకు నన్నిటికిని పదార్థవాద మనియును, గుణార్థవాదమనియును, లేక బాహ్యార్థమనియును, అంత రార్థమనియును రెండర్థములు గలవని వచియించుచున్నారు. మానవుఁడు పొందవలసినట్టి ధర్మార్థ కామ మోక్షములనెడి పురుషార్థ చతుష్టయముతోడను, పూర్వవృత్తాంత కథలతోడను, ఉపదేశముల తోడను వెలసినది 'ఇతిహాస' మని వారొందురు.

'శ్లో. ధర్మార్థ కామ మోక్షాణా, ముపదేశసమన్వితం,
పూర్వవృత్త కథాయుక్త మితిహాసం ప్రచక్షతే.'

(1) రామాయణము (2) భారతము (3) హరివంశము. ఈ మూఁడును ఇతిహాసములు.

వేమనయోగి వేదములను చదువలేదు. సంస్కృతము రాదు. కాని, వేద వేదాంగములలోని పరిజ్ఞానమును లోకమునకు వెలజల్లినాఁడీ మహాకవి. పురాణేతిహాసముల అనుభవఛాయలుం తన పద్యములలో ప్రకటించినాఁడు. వేదాంత మనఁగా వేదముల కతీతమైనది. కేవలము బ్రహ్మజిజ్ఞాస, అనఁగా బ్రహ్మమును కనుఁగొనుట. పరాత్పరుఁడు తనయందే గలఁడని గుర్తించుట. శైవమత ప్రాబల్యము వేదములవలననే గల్గినది. శివునిగూర్చి వర్ణించు మంత్రము 'శివపంచాక్షరి' విద్యావంతులు, అంగన్యాస, కరన్యాసములతో పరమేశ్వరుని పూజింతురు. మఱికొందరు షట్స్థలార్చనలచే పూజింతురు. మరికొందరు పార్థివలింగపూజ గావింతురు. ఇది మహత్తరమగు ఫలము గల్గించునను ప్రతీతి గలదు. కావున వేదములందలి ముఖ్యమంత్రము 'పంచాక్షరి' దీనిచేతనే భక్తులు శివసాయుజ్య మందగలరు. మన వేమన్న వేదములు చదువలేదు కదా? నీతనికి వేదాంత మెట్లల వడెనను సందియము పండితులకు కలుగవచ్చును.

వేమన శివభక్తుఁడు. లంబికాశివయోగి నాశ్రయించి, మంత్రోపదేశమును పొందియుండెను. అద్దాన వేమనకు వేదములతోఁ బనిలేదు. సద్గురుబోధయే నీతనిని వేదాంతిగా మార్చెను. 'ఇనుమునకు పరుసవేది సోకినచో బంగారమగు' నట్లు వేమన పవిత్రగురూపదేశము చేత వేదాంతియును, మహాకవియును అయ్యెను. అంచేతనే 'వేదాతీతుఁడు వేమన సుమ్మా, వేమన వాక్యము వేదము సుమ్మా' అని రచియింపగల్గెను. 'వెఱ్ఱివేమన్న మాటయే వేదమయ్యె' అను లోకోక్తి గల్గినది. గురుమంత్రోపదేశముచేత వేమన తపస్సు ఫలించినది. తన జ్ఞాననేత్రముతో లోకమును జూచి; సుజ్ఞాని యయ్యెను. సరస్వతి వేమనయందు మూర్తీభవించినది. వేమన ధర్మాధర్మములను గుర్తించి, జ్ఞానబోధ కుపక్రమించి బ్రహ్మజ్ఞానమును బొంది, సిద్ధుఁడైనాఁడు. ఈయన మహాకవి, మహాయోగి యని లోకము గ్రహించి పూజించుచున్నది. ఇట్టి మహాపురుషుని చరిత్రమును, కూలంకషముగా తెలిసికొనుట మేల్తరముకదా!

మహాకవి వేమనయోగి చరిత్ర వ్రాయుటకు నిదివరలో వ్రాయఁబడిన గ్రంథములే యాధారములు. నా నేర్పుకొలఁది యీ చరిత్రను చర్చించి వ్రాసియున్నాఁడ. రెడ్లవంశము, రెడ్డిరాజులకాలము, రెడ్ల వంశవృత్తములు, క్రమక్రమ రాజకీయ విప్లవములు, ఆంగ్లేయుల పాలనము, నేఁటి స్వతంత్రభారతదేశమువరకును వ్రాసియున్నాఁడను.

ఇందలి భ్రమప్రమాదములను క్షీర నీర న్యాయమున సదయ హృదయులు తెలియపర్చినచో వందనములతో నందుకొని, వీలుఁ ననుసరించి ద్వితీయ ముద్రణమునందు చేర్చుకొందునని యిందు మూలముగా ప్రాజ్ఞులకు ప్రాంజలి గావించుచున్నాఁడను.

రాజమహేంద్రవరము — విద్వజ్జన విధేయుఁడు,

24-10-1949 — నే దు నూ రి గం గా ధ రం.

హరిహర హిరణ్య గురుభ్యోనమః

# మహాయోగి వేమనకవి

## ప్రస్తావన

—:o:—

శ్రీ పరమేశ్వరునిచే, సృష్టింపఁబడిన యీ భూమండలమున కలంకార ప్రాయమైనది ఆసియాఖండము ఆసియాఖండమునకు మండ నాయమానమైనది మన భరతఖండము. భారతదేశమనియు, హిందూదేశమనియు, ఆర్యావర్తమనియు, రత్నగర్భయనియు, పుణ్యభూమియనియు మొదలగు నామములచే మన మాతృదేశము పిలువఁబడు చున్నది. జాతీయకవిపుంగవులైన శ్రీ జి. జాషువగారు మాతృదేశమును యీక్రింది విధముగా స్తుతించియున్నారు.

"సీ. సగరమాంధాతాది ♦ షట్చక్రవర్తుల
యంకసీమలనిల్చి ♦ నట్టిసాధ్వి
కమలనాభుని వేణు ♦ గాన సుధాంబుధి
మునిఁగి తేలిన పరి ♦ పూతదేహ
కాళిదాసాది, స♦త్కవికుమారులగాంచి
కీర్తినందిన పెద్ద ♦ గేస్తురాలు
బుద్ధాది ముని జనం ♦ బుల తపంబులమోద
భాష్పముల్ విడిచిన ♦ భక్తురాలు

తే. సింధు గంగానదీజల ♦ క్షీరమెపుడు
గురిసిబిడ్డలఁ బోషించు ♦ కొనుచునున్న
పచ్చి బాలెంతరాలు, మా ♦ భరతమాత
మాతలకుమాత సకల సం ♦ పన్నమేత."

## మాతృదేశారాధన

ఇట్టి పవిత్రమైన భారతదేశములో నొక భాగమై, దశదిశల తన ప్రాభవమును వెదజల్లినది మన తెలుఁగుదేశము. దీనిని తెలుఁగుదేశమనియు, తెనుఁగుదేశమనియు, త్రిలింగదేశమనియు, ఆంధ్రదేశమనియు, వచియింపుచుందురు.

ఆంధ్రదేశాభిమానులును; కవిశేఖరులున్నైన శ్రీతుమ్మల సీతారామమూర్తిచౌదరిగారు తమ రాష్ట్రగానములో యీక్రింది విధముగా మాతృదేశమును స్మరించి యున్నారు.

సీ. నన్నపాచార్యతి ♦ క్కన్నాది కవికోటి
యేతల్లి కుఱువుపై ♦ నెక్కియాడె
కృష్ణరాయాదిక ♦ క్షితిపాలు రేతల్లి
జోలపాటలలో పు ♦ ష్టిగనిరి
రావెల్ల మల్లన ♦ ప్రముఖవీరవరేణ్యు
లొత్తిల్లి రేతల్లి ♦ యుదరసీమ
త్యాగరాజాది భ ♦ క్తసమాజమేతల్లి
యందిచ్చు వెన్నల ♦ నారగించె

గీ. గౌతమాపత్య కృష్ణవే ♦ ణీతరంగ
పాళియే తల్లి తూఁగుటు ♦ య్యాలలయ్యె
దీక్షమైఁగొల్తు నయ్యాంధ్ర ♦ దేశ, మాతృ
విమలచరణ ద్వయంబు హృ ♦ ద్వీథినిల్పి.

### తెలుఁగు వెలుఁగు

ఉ. కాంచితి పండితోత్తములఁ ♦ గార్యధురీణులఁ గావ్యకర్తలన్
గాంచితి లోకమాన్యులను ♦ గానకళా విభవాభిరాములన్

గాంచితి దానశీలురను । జ్ఞానమనస్కుల దివ్యభక్తులన్
గాంచితి వీరవర్గమును । గర్భఫలంబుగ నాంధ్రమాతరో.

ధీర, వీర, శూర, వర్గమునుగాంచి, దివ్యకీర్తులందినది తెలుఁగు తల్లి. లత, చతురపుమైళ్ళ విస్తీర్ణముతో విరాజిల్లుచు, మూఁడుకోట్ల జనాభాగల సంతతితో నొప్పారుచు, 1 సముద్రతీరము, 2 తూర్పు కనుమలు, 3 దక్కనుపీఠభూమి, 4 మన్యప్రాంతములుగా నాల్గుభాగములు నై సర్గికస్వరూపమున వర్ణింపతరముగాని, పర్వతసౌందర్యముతో రుధిరశ్యామలవర్ణంబులు నిమ్నోన్నతములుగ సాగిపోవుచు నయనానందకరమై, కృష్ణ, గోదావరి, పినాకినీ, తుంగభద్ర మహానదులుగల్గి పర్వతకందరములందు, జలజల ప్రవహించు యుపనదులును, అవి కల్పించు చిత్తాకర్షకస్థానములును వర్ణనాతీతములై సాటిలేని మేటి విభవముతో విరాజిల్లుచున్నది.

తెలుఁగు దేశమున కుత్తరమున మహారాష్ట్ర ఉత్కలదేశ భాగము లున్నవి. తూర్పున ప్రాక్సముద్రము. దీనిని ఆంధ్రసముద్రము (బంగాళాఖాతము) అందురు. దక్షిణమున తమిళనాఁడు. పడమట కర్ణాటరాష్ట్రములు గలిగియున్నవి. మన తెలుఁగువారికి, ఉత్కలుల కంటె తమిళ కర్ణాట మహారాష్ట్రిలతో భాషాచార వ్యవహారములలో, నెక్కువ సంబంధమున్నది. వారితో కలిసి మనము పంచాంధ్రులలోని వారలమైతిమి. భాషయొక్క యుత్పత్తి విషయములో; ఆంధ్రమునకు అరవమునకును సంబంధ మెక్కువగా నున్నది. లిపివిషయములో; ఆంధ్రమునకును, కర్ణాటమునకును సంబంధము చేరికగా నున్నది. ఆచార సంప్రదాయములో; ఆంధ్రులకును, మహారాష్ట్రిలకును సంబంధము విరివిగా నున్నది.

తెలుఁగుజాతి, మధ్యభారతదేశము నంటుండుటచేత, ఔత్త రాహులయొక్కయు, దాక్షిణాత్యులయొక్కయు, గుణగణములు మనయందు చక్కగ మిశ్రితములై యున్నందున, దాన, వీర, శూర, ధీర, జ్ఞానవంతులు తెలుఁగువారిలో విశేషముగా నుద్భవించి, తెలుగు తల్లియొక్క ప్రతిభను దశదిశల వ్యాపింపఁజేసినారు.

అట్టివారిలో, ఆంధ్రమహావిష్ణువు, శ్రీముఖచక్రవర్తి, శాలి వాహనుఁడు, గౌతమీపుత్ర శాతకర్ణి, పులమావి, రాజరాజ నరేం ద్రుఁడు, గణపతి రుద్రదేవుఁడు, శ్రీ కృష్ణదేవరాయులు మొదలగు మహారాజులును, ఆపస్తంబఋషి, నాగార్జునుఁడు, వేమన్న, పోతన్న, త్యాగయ్య, గోపన్న ఆదిగాగల మహాజ్ఞానులును, వీరప్రతాపుఁడు, బాలచంద్రుఁడు, ఖడ్గతిక్కన్న, తాండ్రపాపయ్య, వెలమవీరులు, రెడ్డి శూరులు, మొదలైన పరాక్రమ వీరులును, మాంచాలి, నాగమ్మ, రుద్రమదేవి, గోవిందమ్మ, మల్లమాంబాది వీరవనితలును, భాస్క రుఁడు, డొక్కా సీతమ్మ, కాశీనాథుని నాగేశ్వరరావు మున్నగు దాత లును తెలుఁగుతల్లి కీర్తిని వ్యాపింపఁజేసియున్నారు.

## కొండవీటి ప్రాచీన ప్రాభవము

అట్టి మహామహులలోచేరి శిల్పజ్ఞానము, రసవాదము, ఆయు ర్వేద పరిజ్ఞానము, యోగమహిమ, తాకిలవిజ్ఞానము, ప్రపంచవ్యవహా రము, రాజకీయనేర్పు, వేదాంతసార కూర్పులు గల్గిన మహావ్యక్తి వేమనయోగి. యీ యోగీంద్రుని జన్మస్థానము ఆంధ్రావని కలంకార ప్రాయమైన "కొండువీడు", యీ కొండవీటి ప్రాభవమును శ్రీనాథ కవిరాజు యీ క్రిందివిధముగా పొగడియున్నాఁడు.

సీ. పరరాయ, పరదుర్గ • పరవైభవ శ్రీలఁ
గొనకొని విడనాడు • కొండవీడు

పరిపంథిరాజన్య ♦ బలములఁ బంధించు
గురుతైన యుత్కీర్తి వాఁడు ♦ కొండవీడు
ముగురు రాజులకును ♦ మోహంబుఁ బుట్టించు
కోమరు మీరినవీడు ♦ కొండవీడు
చటులవిక్రమకళా ♦ సాహసంబొనరించు
కుటిలాత్ములకు సూడు ♦ కొండవీడు

తే. సాధుసైంధవ ఖామినీ ♦ సరసవీర
భటనటానేక ఘోటక ♦ ప్రకటగంధ
సింధురాద్భుత మోహన ♦ శ్రీలఁదనరు
కూర్మి నమరావతికిఁజోడు ♦ కొండవీడు.

"కొండవీటి దండకవిలె" అనునది పూర్వ నరపాలుర పరిపాలనా విషయములను గుఱించి వ్రాయఁబడిన చరిత్రము. మనప్రాచీనులు రచియించినవి యిట్టి చరిత్రములు పెక్కులుగలవు. కాని; సరియైన విమర్శకులు లేక యవి యుత్సన్నము లగుచున్నవి. చరిత్రలు వ్రాయుటకు డండకవిలెలు, కైఫీయ్యతులు నాఁటి గ్రంథములు. రాగి శిలాశాసనములు మార్గదర్శకములు.

క్రీ. శ. 1810 యవ వత్సరప్రాంతమున ప్రభుత్వమువారివలన, "సర్వేయర్ జనరల్" ఉద్యోగిగా నియమింపఁబడిన "శ్రీ మెకంజీ దొర" గారు కొందరు ఉద్యోగస్థుల ద్వారా దేశచరిత్రలు సంపాదింపఁజేసి; కూర్చిన, గ్రంథసామగ్రి వ్రాయించినారు. వారు గ్రామగ్రామములను దర్శించి అందందుగల శాసనములను సంపాదించి, ఆ యా గ్రామాధికారులవలవ వాఙ్మూలములను విని; యందుపై కొంత చర్చ జరిపి, నిగ్గుతేల్చి, వ్రాసియిచ్చినవారి సంతకములతోఁ గూడిన, అసలు ప్రతులనున్ను, కొంతకాలమునకు వాటికి మచ్చు ప్రతులనున్ను వ్రాయించిరి. "శ్రీ సి. పి. బ్రౌన్ దొర" గారి విమర్శ

నలతో గూడిన శుద్ధప్రతులను లోకల్ రికార్డులు 1 నెం. బాల్యము అను పేర మదరాసునందు దొరతనమువారి పుస్తకభాండాగారమున నుంచఁబడినవి.

కొండవీటికి సంబంధించిన (1) దండకవిలె, (2) కొండవీటికైఫీయ్యతు, యీ రెండింటిని వ్రాసియిచ్చినవారి పేర్లులేవు. అందుచేత వాటిని "కర్తృనామరహితములు" అని కొందరు గణింపకుండిరి. అట్లు గణింపకుండుట పొరపాటు, కైఫీయతులవలె శ్రీ మెకంజీ దొర వారి కాలమున పుట్టినదిగాక; పురాతనమునాఁటిదైనట్టు దానియందే కనుపట్టుచున్నది. "ఇది జయని నాగాభట్టు వ్రాసిన ప్రకారము, శా. శ. ౧౭౫౦ నల సంవత్సరములో వ్రాసిన ప్రతిక్రమం వ్రాసిరి" అనియున్న పిదప "సంపుటం కోనప్ప" వ్రాయించినట్లున్న, యిందు వ్రాయబడియున్నది. ఈకోనప్ప యెవరైనదియును, ఏకాలపువాడై నదియును వ్రాయబడి యుండలేదు. కొండవీటి కరణముల యింటిపేరు "సంపుటము" వారనియును, తరువాత "కొండ" వారనియును మారి నట్లు తెలియుచున్నది. వీరిలో నూరు సంవత్సరములకు పూర్వము "కొండ కోనప్ప" అను వతఁడు యీ దండకవిలెను సంపాదించెనని కొందరు చెప్పుచున్నారు. ఈదండకవిలెయే, చరిత్ర కాధారమైనది. కాని; కొందరు వారి వారి మార్గానుసారములను ఉద్దేశములను సత్యములని ప్రకటించుట న్యాయము కానేరదు. ఇది విచారింప దగ్గ విషయము—

## జా తీ య దృ శ్య ము

కొండవీడు గుంటూరు జిల్లాలో చేరిన నర్సారావుపేటయందలి యొక దుర్గారణ్యస్థలము. అనఁగా గొప్ప పర్వతము. దీనియెత్తు 1725 అడుగులు, చుట్టుకొలత 30 మైళ్ళుండును. ఈ పర్వతమున 50 శిఖరములున్నవి, అందు (1) బొల్లారి వెంకటేశ్వరుని శిఖరము.

ఇందు శ్రీ వెంకటేశ్వరుని ఆలయము కలదు. దీని నిర్మాణము తెలియదు. ఇచ్చోట వివాహములు జరుపుచుందురు. ఆలయమునకు దక్షిణమున కన్యకల బావి కలదు. దీని రెుుడ్డున కన్యకల ప్రతిమ లున్నవి. దేవకన్యక లిద్దానిలో స్నానమాడుదురని పెద్దలు వచించు చున్నారు. (2) ఆదంవఫీకొండ; దీనిని రుద్రపాదశిఖరమందురు. దీనిపై ప్రాచీన శిథిల శివాలయమున్నది. దీనికి దక్షిణమున పాదాకారమగు "రుద్రపాదము" అను గుంట కలదు. దీనియందు నీరు నిత్యమును యుండును. దీనిపై మహమ్మదీయులు మంటపము నిర్మించి నవాజులు, కందొర్లు మొదలగునవి చేయుచున్నారంట. (3) బొల్లుమూరి కొండ శాగ్నేయభాగమున బింగుల యెత్తయిన గురునాధుని బోడు కలదు. మానవులు దీనిపైకి పోవుటకు వీలులేక, భయంకరచరియలు యెత్తుగ నుండును. శిఖరములను బోడులని యందురు. ఈ పర్వతముయొక్క భోగట్టాను 1876 సం॥ సెప్టెంబరు 12 వ తేదీని కరణములు తయారు చేసి కాగితములపై వ్రాసియుంచిరి. ఇవిగాక చిన్న చిన్న శిఖరములు 49 వరకు గలవు. దీనిలో (1) బైరాగుల గుహ (2) మేకలగయి, (3) బిళం నరసింహుని గుహ (4) యేదెట్లగుహ (5) మేడలబండ దగ్గరగయి (6) చనుగొండ దగ్గరగయి అను 6 గుహలున్నవి. ఈ పర్వతశిఖరములకు పడమటి భాగమునఁ బర్వతముపై 3 మైళ్ళ చదర మున్నది. అందు మూఁడు చెఱువులున్నవి. (1) వెదుళ్ళచెఱువు దీనికి పశ్చిమమున 5 గజముల వెడల్పు 20 గజముల పొడవుగల 36 స్థంభముల మండపము గలదు. ఇది రెడ్ల భోజనశాల యని చెప్పు చుందురు. (2) ముత్యాలమ్మ చెఱువు (కూనలమ్మ చెఱువు) (3) పుట్టలమ్మ చెఱువు దీని కట్టమీఁద 2 దిగుడు బావులు కలవు. ఈశాన్యమున నొక శివాలయమున్నది. ఇందు 15 శాసనములును 2 మండపములును యున్నవి. శిథిలములగు రాజమందిరములు పెక్కులు కలవు.

## శిల్పసంపత్తి

6 గ॥ పొడవు 4 గ॥ వెడల్పు 1½ గ॥ లోతు గల నేతికొట్టు గలదు, రెడ్డిరాజులు నేయిపోసుకొనెడిదని యందురు. కాని, ఇది మందుసామగ్రి పెట్టెడి కొలవలె నున్నది. దీని కుత్తరమున రెండు వరసలుగల 24 స్థంభములు, రెండు వరసలుగల 22 స్థంభములు గల్గిన రెండు మండపములు కలవు. పైన చెప్పఁబడిన శివాలయమునకు తూర్పున గణపతిగుడి; సుబ్రహ్మణ్యుఁడు; నాగకన్యకల విగ్రహములు కలవు. వీని నానుకొని కొండగుహయందు లింగము పానపట్టము గలదు. పై చదరపు స్థలమునకుఁ జుట్టుగల పర్వతశిఖరములపై నుండి కొండయంతట వ్యాపించునట్లు కోటలు కట్టబడినవి.

కొండపైకి బోవు సోపానమార్గము దగ్గర శిథిలమైన నృసింహాలయము గలదు. దీనిలోని విగ్రహము శిథిలమై కొండక్రిందఁ బడి యున్నది. ఇందులో పెక్కు శాసనము లున్నవి.

మందిరమున కాగ్నేయమున శిథిలదేవళము, పశ్చిమమున మండపము, దిగువకు వచ్చుమార్గమున మరొక మంటపమును గలవు. దీనికి రెండస్థుల ద్వారము కలదు.

ఈ మందిరము నానుకొని తూర్పున రెండు వరసలుగల 16 స్థంభముల మండపము గలదు. దీనిని "శ్రీ వేమనయోగి మండప" మని చెప్పుదురు. దీనికి తూర్పున "అంబ" గుడి యున్నది.

పర్వతమార్గమునకు దక్షిణమున గంజికాలువయొద్ద గంగాధర రామేశ్వరాలయము గలదు. ఈ యాలయ స్థంభముమీఁద శ్రీరంగ రాయలవారి శాసనము కలదు. కొండపై చెఱువులకు పోవుత్రోవకు తూర్పున 1 విష్ణ్వాలయము, 1 శివాలయము శిథిలములై యున్నవి.

కొండమీఁద రెండు మహమ్మదీయ మసీదులు మంచి దశ యందున్నవి. కొండల మధ్యభాగమున నొక గుహయందు "కొండ

సింగరయ్య" అను నృసింహస్వామి గలదు. పుట్టకోటకు వెలుపల నవులూరి పోతరాజు, నాగవరమ్మ గుళ్ళుండినట్లు ప్రస్తుతము గుంటూరులో అద్దనూరి వారితోఁట కంచెలోనున్న శాసనము తెలుపుచున్నది—ఈ పోతరాజుగుడినే; శ్రీనాథుడు "గృహరాజుమేడ" అని పోతరాజునకు ఉత్తరము వ్రాసినట్లు తోఁచుచున్నది. నేఁ డీప్రదేశమునఁ గొన్ని మంటిదిబ్బలుతప్ప తక్కిన విశేషము లేవియును లేవు. 1898 సం॥ పుట్టకోట నివాసియగు కుడుముల బొల్లయ్య చేనిలో; వీరభద్ర, భద్రకాళీ విగ్రహములు బయలుపడఁగా 6 నెలలు మహోత్సవములు జరిపి ఆలయప్రతిష్ఠితములు చేసిరి.

కొండదిగువను ప్రస్తుతము కోటయని పిలువఁబడుచున్న గ్రామ దక్షిణమున గోపినాథస్వామి ఆలయమున్నది. ఇయ్యది మిగుల రమణీయమైన పనితనముగల స్తంభములచేతను, చిత్తరువులచేతను నిర్మింపఁబడియున్నది. దీనిప్రక్కను వేయిగాళ్ళ మంటపమున్నది. ఇది శిథిలావస్థలో నున్నది. ఈ దేవమందిరము ప్రస్తుతము మహమ్మదీయ మసీదుగా నున్నది. దీనియెదుట 20 గ॥ ఎత్తుగల శిలాధ్వజమున్నది. దీనిపై నొక శాసనమును, గుడి యుత్తరద్వారశాఖయందు రెండువైపులను శా॥ శ॥ ౧౪౮౭ రక్తాక్షి సం॥ ఆషాఢ శు॥ ౧౧ శీ తేదీగల సదాశివరాయల శాసనములు గలవు.

ఈ గుడి నాలుగు అంతరాళములుగలదై, విశాలముగనున్నది. దీని చిత్రవిచిత్రములగు తీగెలు; చిత్తరువులు తీర్చిన రాళ్ళతో నమర్చిన జవకట్లును గలవు. గోపీనాథస్వామి గుడికి దక్షిణమున నొక శిథిలమైన శివాలయమున్నది. అక్కడ చక్కని నందిగలదు. నందిగర్భమునందు వరహాలుండెనని దొంగలు తోఁకయొద్ద కన్నముచేసి తీసికొనిరఁట. ఇచ్చోట "లంకెలబావి" "వసంతఖుర్" అను రాజమందిరములు నామావశిష్టములై యున్నవి.

పుట్టకోటసమీపమున పూర్వము రెడ్లుకట్టించిన "రంగనాయకాలయ"మున్నది. ఇందలి నాగేంద్రప్రతిమ నేఁటికిని చక్కగనున్నది. ఇక్కడ మాణిక్యాలరావువారి కోనేరున్నది. దీనిని ఆయన కర్ణాటక ప్రభువులకాలమున "ఖిల్లేదారు" గానుండి కట్టించెనట. దీనికి తూర్పున మాణిక్యాలరావువారి గుండములున్నవి. ఇవి యుద్ధమున రావువారు వధింపఁబడఁగ వారిస్త్రీలు సహగమనము చేసినగుండములఁట. వీటికి దక్షిణదిశను రెడ్డిరాజులగృహము లుండెడివఁట. గృహరాజు మేడదిబ్బల దగ్గర "జడ్డిగలబావి" గలదు. ఇయ్యది గృహరాజుమేడయందు నెలకొల్పఁబడిన "శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి" అమ్మవారి జలక్రీడా విహారార్థమై త్రవ్వఁబడినదట.

దీనికి దక్షిణదిశయందు కొండయడుగుభాగమునంటి, రాయిక చెఱువుగలదు. దీనిలోపలితట్టు కొండలమధ్య స్థలమున "పెదదాసరయ్య" "చినదాసరయ్య" అనువారు రెండుతోటలు వేయించిరట. చెరువు కట్టమీద వేణుగోపాలస్వామివారి ఆలయమున్నది. కొండల క్రిందిభాగమునందు, "తిరుమల లక్ష్మి నరసింహస్వామి" వారి ఆలయముకలదు. దీనికి పశ్చిమమున రామేశ్వరస్వామి గుడియును, తూర్పున మదన గోపాలస్వామి గుడియును కలవు.

దీనికిఁ బశ్చిమదిశను "సీతాపతి" అను తాతిమాతిగల చెఱువొకటి గలదు. నేఁటి కొండవీటి కుత్తరమున శ్రీ వీరభద్రాలయమును, దానికుత్తరమున "పాదిశెరఖాణా పాహేబు దరగా" అను మూఁడు గోరీమంటపములు నున్నవి. దీనికుత్తరమున "పతేఖాన మసీదు" ను, "భోజరా" అనెడి అత్తార్ చౌదరి మసీదును, దానిదగ్గర "సురుఖానా" అను మసీదును, దానికి దక్షిణమున "నల్లమసీదు"ను, దానికిపడమర "గుమ్మల్ మసీదు"ను జామతానా మశీదు" లును, వాటికి దక్షిణమున "చిన మసీదు" రెండుదరగాలును నున్నవి.

ప్రస్తుతమున్న కొండవీటికి దక్షిణమున రెండుమైళ్ళ దూరమున "శిఖవస్ ఖాసుపేట" అను గ్రామము గలదు. అక్కడ శ్రీ వెన్న ముద్దు కృష్ణస్వామి ఆలయమున్నది. దీనిలోని విగ్రహములు పూర్వము కొండవీటి రాజులచేత ప్రతిష్ఠింపఁబడినవి. దీనికి నైఋతిదిశను దివాన్ వారి మసీదు గలదు. పోలయ వేమన్న "చదలవాడ రాఘువాలయము"ను, నాదెండ్లగోపయ్య "రఘునాయకుల దేవళమును" నిర్మించినట్లు వారి చరిత్రభాగములందలి శాసనమువలన తెలియుచున్నవి. ఇవి నామావశిష్టములు—

ఆలయములెన్నియో శిథిలములై రూపుమాసి పోయినవి. వాటి సుందరపుష్పలతా వితానముల చిత్రితములగు శిలాసంపత్తి, అన్య గ్రామము లందలి దేవాలయములకుఁ గొంపోఁబడినవి. వాటిపై పెక్కు శాసనములున్నవి. గుంటూరు నృసింహస్వామి దేవళము శింగిస్కా[illegible] పేటలోని ఆలయము మొదలగు చోట్లకు శిలలు, విగ్రహములు గొంపోఁబడినవి. సౌందర్యముగునొక కళ్యాణమండపము సమూలముగ తీసికొనిపోఁబడి పురుషోత్తమ పట్టణమున "విష్ణ్వాలయము" నందు నిలుపఁబడినది. దీనిస్థంభములు దారువులుకన్న మిన్నయైన పనితనము గల్గి కంచువలె ధ్వని గల్గియుండును. ఇట్టిశిల్పమును తెలుఁగుతల్లి ఎంత మాయము చేసుకున్నదో!

## కోటలు

కొండపై నెటుఁజూచినను, గొప్ప కోటగోడలుశిథిలములై క్రిందికి గోచరమగుచుండును. వీనిని 800 సం. క్రిందట "విశ్వంభరదేవు" అనురాజు నిర్మించెనని దండకవిలె యందున్నది. కొండపైని యుత్తరదిక్కున నొకచోట 5 కోటలు వెలువడినవి. (1) అరకోట (2) పిల్లకోట. (3) పెదమాలెముకోట, (4) చినమాలెముకోట (5) తట్టుకోట అనునవి. వీట్లకు పెక్కు రహస్యద్వారములున్నవి.

క్రిందినుండి యీ కోటలగుండ పైకిపోవుమార్గమునందు "ఖిల్లె దర్వాజా" అనెడి మందిరమున్నది. కొండక్రింద పశ్చిమదిశయందు 1½ మైలు చుట్టుకొలతగల కోటగలదు. దీనిచుట్టు 50 గ॥ వెడల్పు 10 గ॥ లోతుగల నగడ్తయు, నాల్గుకోణములందేగాక; మధ్య మధ్య బురుజులును గలవు. ఈకోటను రాయనిభాస్కరుడు కట్టించి గోపీనాథపురమను గ్రామమును, గోపీనాథుని దేవాలయమును నిర్మించెను. దీనికుత్తరమునం దిప్పటికిని సింహద్వారమున్నది. పశ్చిమభాగమునం దొకరాతిమీద రాయని భాస్కరుని ప్రశంసించు పద్యమున్నది. దీనికి "కొండపల్లిగవ" అని పేరు. దక్షిణ ద్వారము శిథిలమైనది. "నాదెండ్లగవని" అని దీనిని పిలుతురు.

కొండ కుత్తరదిశయందు కొండలమధ్యభాగమున "పుట్టకోట" ఉన్నది. దీనిని ప్రోలయ వేమారెడ్డి కట్టించెను. "కుండినపుర" మను దాని నిందే కట్టించెనని దండకవిలెలో లిఖింపబడియున్నది. ఈ నగరమునందు "నగరేశ్వరస్వామి" ఆలయమున్నట్లు కొండవీటి యుత్తర దిశఁగల "దరగా" యందున్న మండపస్థంభముపైగల వ్రాతను బట్టియు, గుంటూరు నరసింహాలయ గాలిగోపుర ద్వార శాఖయందు గల శాసనమునుబట్టియు రుజువుపడుచున్నది.

పర్వత సోపానముల కుత్తరదిక్కున (1) తారాబురుజు (చుక్కలకొండబురుజు) దీని కాగ్నేయమున (2) శెట్టిబురుజు, దీనికి దక్షిణమున (3) కట్టెలదిడ్డి దర్వాజా, దీనికి దక్షిణమున (4) నెమళ్లబురుజు దీనికి దక్షిణమున (5) రమణలాల్ బురుజు, దీనికుత్తరమున (6) సజ్జామహాల్ బురుజు, దీని కుత్తరమున ఖిల్లాదర్వాజా బురుజు, దీని కుత్తరమున (7) మిర్యాలచుట్టుబురుజు దీనికుత్తరమునగల తారాబురుజుతోఁ గలసిన 8 కోటలు కలవు.

## కోట బురుజులు

కొండమీఁదినుండి కనుపించే కోటలకు, కొండయొక్క ప్రతి శిఖరమునందును బురుజులు నిర్మింపఁబడినవి. శిథిలములైన బురుజుల గుఱుతు లింకను కనఁబడుచున్నవి. మొత్తము 25 బురుజులుండినట్లు తెలుచున్నది.

(1) ఇల్లాదర్వాజా
(2) రమణాలాల్ బురుజు
(3) కోనేటయ్య బురుజు
(4) పెదతిరుపతయ్య బురుజు
(5) చుక్కలకొండ బురుజు
(6) సజ్జామహాల్ బురుజు
(7) బొల్లుమారయ్య బురుజు
(8) కాశ్రేటి బురుజు
(9) మిర్యాలచుట్టు బురుజు
(10) పాముకుదురు బురుజు
(11) గంజికాలువ బురుజు
(12) పోతరాజు బురుజు
(13) శెట్టి బురుజు
(14) తేళ్ళకురువ బురుజు
(15) పడమటిగవిని బురుజు
(16) హనుమంతుని బురుజు
(17) వీరన్న బురుజు
(18) బ్రహ్మదేవుని బురుజు
(19) తిరుపతి బురుజు
(20) బోడంకొండల బురుజు
(21) తూర్పుకవైల బురుజు
(22) ఆళ్ళవారి బురుజు
(23) ముల్లగూరమ్మ బురుజు
(24) రాజు బురుజు
(25) మల్కా బురుజు

### కుండినపురము – కొండవీడు

ఈ నగరము 5 మైళ్ళ వైశాల్యమును, 18 పేటలును గలవని చెప్పుచున్నారు. శింగిష్ఠానుపేట మొదలు ముల్లగూరమ్మ కొండవరకు వ్యాపించియుండినట్లు నిదర్శనములు గోచరమగుచున్నవి.

దమయంతి, రుక్మిణియు జన్మించిన "కుండిన నగర" మిదియే యనియును, అమీనాబాదు నొద్ద గల కొండపై నున్న "ముల్ల గూరమ్మ" యే తొల్లి రుక్మిణీదేవి పూజించిన "పార్వతీదేవి"

అనియు వచించుచున్నారు. దండకవిలెయందును వ్రాయఁబడియున్నది. ఋజువుపరచు ముఖ్యాధారములు:—

(1) లోకల్ రికార్డ్సు 12 వాల్యూం 16 వ పేజి—మంచాళ్ళ శాసనము: "శా ౧౨౬౨ విక్రమ సం॥ మార్గశిర శు ౧౫ లు సోమవారమందు శ్రీవల్లభశిష్ట నామధేయ ద్విజాయ కుండిననామ నగర ప్రాగ్దిగ్భాగే భద్రానది పశ్చిమతీర ప్రాంత దేశ శ్రీకృష్ణానదీ పశ్చిమయామ్య దిక్సంధిస్థజనపదేవ ప్రసిద్ధ మంచాళ్ళాఖ్య గ్రామ మతి ముఖ్యాగ్రహారదానం కర్తుమిచ్ఛన్" అని కలదు.

(2) కొండవీటి గోపినాథుని ఆలయం వెనుక, రెండవ ఆలయ స్థంభమునందున్న "శా॥ ౧౩౨౬ విభవ సం॥ మాఘ శు ౧౨ శాసనమునందు "శ్రీరామేశ్వరాయనమః కుండిననామ ప్రసద్దేషు భవతి విభవవత్సరే మాఘశుద్ధ ద్వాదశ్యాం జీవవాసరే సవితరి మకర సాహిని లగ్నేశిద్ధ శ్రీరామభక్తాజగతి రఘునాథ్యా శ్రీమాఖ్యా వహ్యాకల్పం కొండవీట్యా మదగిరి కృతవానామలింగప్రతిష్ఠా" అని యున్నది.

(3) దండకవిలెలో

"శ్లో. తస్యపాదభవేద్రస్య, కుండినక్షోణి శాసితః ।
వేమాఖ్యశ్చ తురః పుత్రాః నిత్యధర్మ పరాయణాః"

అని చెప్పబడినది. ఇత్యాది నిదర్శనములనుబట్టి కొండవీటి పురమునకు, కుండిననగరమను పర్యాయపదముగా వాడబడినట్లు తోచుచున్నది.

ఆంధ్రసముద్రతీరము నానుకొని, గంజాము, విశాఖపట్టణము, గోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాలున్నవి. ఈ జిల్లాలలోని దేశము లనే ప్రాచీనము "కళింగ, వేగి, విదర్భ"లను దేశములుగ వ్యవహరించిరి. చింతలపాటివారిచే గుణింపఁబడిన పంచాంగ పీఠికనుబట్టియు,

రచియింపఁబడిన కాలామృతవ్యాఖ్య పీఠికనుబట్టియు కొండవీడు, కుండినగరము; ఈ రెండును ఒకటే యని నిర్ధారణ యగుచున్నది.

ప్రభువులు—కాలము

పురాణకాలమునుండియు, కొండవీడు భీమరాజు, భీష్మకుఁడు మొదలగువారికి రాజధానిగా ఉండెనని తెలుచున్నది.

శ్రీరామచంద్రుని తల్లియగు కౌసల్య ఆంధ్రుల ఆడబడుచు అయినట్లే దమయంతి, రుక్మిణీదేవియు ఆంధ్రుల ఆడబడుచులే.

గణపతి వంశజులను కాకతీయులనియు, దుర్జయవంశస్థులనియు చెప్పుదురు. ఈ వంశస్థుండగు "విశ్వంభరదేవుఁడు" కొండవీటి కొండపై తొలుదొల్తఁ గోటఁగట్టించి 12 సం॥ పాలించెననియు, దండకవిలెయందు గలదు. మోటుపల్లి శాసనమునందలి "పోయం కొండపట్టణే" అను వాక్యమునుబట్టి శా॥ ౧౧౬౦ సం॥ గణపతి దేవుని కాలమునాటికే రాజధానిగ నుండినట్లును వేయేండ్లకు పూర్వమే కోటలు మొదలగునవి నిర్మించినట్లును చెప్పవచ్చును. ఆంధ్రదేశమును పాలించిన

శాతవాహన వంశజులు క్రీ. పూ. 73 సం॥ మొ॥ క్రీ. త. 240

శ్రీముఖశాతవాహనుఁడు క్రీ. పూ. 73—50
హాలశాతవాహనుఁడు క్రీ. త. 50—78
గోతమ పుత్రశాతకర్ణి క్రీ. త. 133—154
వాసిష్ఠిపుత్రపులమావి క్రీ. త. 154—158
పల్లవ వం. జులు క్రీ. త. 240—500
చాళుక్య వంశజులు క్రీ. త. 500—1064
విజయాదిత్యుఁడు, విష్ణువర్ధనుఁడు, పులకేశి వలభమహారాజు | క్రీ. త. 500—615.

కుబ్జ విష్ణువర్ధనమహారాజు క్రీ॥ శ॥ 615—633

633 నుండి 945 వరకు యీతూర్పు చాళుక్యుల కార్యకలాపము తెల్వియును కానరావు.

అమ్మరాజ విష్ణువర్ధనుడు క్రీ. శ. 945—973
శక్తివర్మ, విమలాదిత్యుఁడు క్రీ. శ. 973—1023
రాజరాజనరేంద్రుఁడు క్రీ. శ. 1023—1064
(రాజరాజ విష్ణువర్ధనుఁడు)
రాజరాజచోడుఁడు | క్రీ. శ. 1064—1100
(సారంగధరుడ సెదరుగాని, కాదు)
కుళోత్తుంగచోడుఁడు | క్రీ. శ. 1064—1100
వీరచోడుఁడు | క్రీ. శ. 1064—1100
విక్రమచోడుఁడు | క్రీ. శ. 1064—1100

## కాకతీయ వంశము క్రీ. శ. 1100—1200

దుర్జయుఁడు, బేతిరాజు క్రీ. శ. 1100—1120
ప్రోలరాజు క్రీ. శ. 1120—1140
ప్రతాప రుద్రదేవుఁడు క్రీ. శ. 1140—1196
కాకతి మహాదేవరాజు క్రీ. శ. 1196—1199
కాకతి గణపతిదేవచక్రవర్తి క్రీ. శ. 1199—1260
రుద్రమదేవి క్రీ. శ. 1260—1295
రెండవ ప్రతాపరుద్రుఁడు క్రీ. శ. 1295—1323

## రెడ్డివంశము క్రీ. శ. 1250—1424

దొంతి అల్లారెడ్డి ధరణికోట దుర్గాధ్యక్షుఁడు క్రీ. శ. 1225—
ప్రోలయ వేమారెడ్డి కొండవీటిలో పుట్ట
కోటకట్టినది (ఎఱ్ఱాప్రగడ ఆస్థానకవి) క్రీ. శ. 1324—1350
అనపోతారెడ్డి ... ... క్రీ. శ. 1350—1362

అనవేమారెడ్డి ... ... క్రీ. శ. 1362—1380

కుమారగిరిరెడ్డి ... ... క్రీ. శ. 1380—1400

పెదకోమటివేమారెడ్డి ... క్రీ. శ. 1400—1420

(శ్రీనాధమహాకవి పోషకుఁడు, వేమనయోగి)

రాచ వేమారెడ్డి ... క్రీ. శ. 1420—1424

విజయనగర సామ్రాజ్యయుగము క్రీ. శ. 1350—1565

విజయనగర సామ్రాజ్యస్థాపనము క్రీ. శ. 1336—1350

(హరిహరరాయలు, బుక్కరాయలు) క్రీ. శ. 1350—1377

రెండవ హరిహరరాయలు 1377—1404

రెండవ బుక్కరాయలు క్రీ. శ. 1404—1422

రెండవ దేవరాయలు క్రీ. శ. 1423—1446

మల్లికార్జునరాయలు క్రీ. శ. 1446—1465

విరూపాక్షరాయలు క్రీ. శ. 1465—1478

సాళువ నరసింహరాజు క్రీ. శ. 1487—1490

(పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు ఆస్థానకవి)

తుళువ నరసరాజు క్రీ. శ. 1490—1509

(నందిమల్లయ్య, ఘంట సింగయ్యలు ఆస్థానకవులు)

కృష్ణదేవరాయలు క్రీ. శ. 1509—1530

(అష్టదిగ్గజాదికవులు)

అచ్యుతదేవరాయలు క్రీ. శ. 1530—1542

సదాశివరాయలు క్రీ. శ. 1542—1568

విజయనగర సామ్రాజ్య విచ్ఛిన్నము క్రీ. శ. 1565

తిరుమలరాజు మొదలు శ్రీరంగరాయలువరకు

క్రీ. శ. 1568—1640

మహామ్మదీయయుగము క్రీ॥ శ॥ 1512

సుల్తాను కూలీకుత్బుశాహ క్రీ. శ. 1512—1543
జంషీదు కుత్బుషా క్రీ. శ. 1543—1550
ఇభరాంకుత్బుషా క్రీ. శ. 1550—1580
మహామ్మదు కూలీకుద్బుశాహ క్రీ. శ. 1580—1611
మహామ్మదు కుద్బుశాహ క్రీ. శ. 1611—1627
(డచ్చివారును, ఇంగ్లీషువారును వ్యాపారారంభము)
అబ్దుల్లా కుద్బుశాహ క్రీ. శ. 1627—1669
(అక్కన్న మాదన్న మంత్రులు)
(సుల్తాను ఫర్మానాపొంది మచిలీపట్టణప్రవేశము) క్రీ. శ. 1628
అబుల్ హుస్సేను (తానీషా) క్రీ. శ. 1669—1686
(రామదాసు) (అక్కన్న మాదన్న మంత్రులు)
అరాజకము క్రీ. శ. 1687—1707
ఫ్రెంచివారి ఆధీనము క్రీ. శ. 1750—1757
ఇంగ్లీషువారు క్రీ. శ. 1758—1947
స్వతంత్ర భారతప్రభుత్వము క్రీ. శ. 1947

రెడ్డిరాజులతరువాత కొండవీటిని పాలించినవారు

లాంగూలగజపతి క్రీ. శ. 1424—1431
ప్రతాపదేవరాయలు, హరిహరదేవరాయలు
క్రీ. శ. 1431—1454
కపిలేశ్వర గజపతి క్రీ. శ. 1455—1461
పురుషోత్తమగజపతి క్రీ. శ. 1462—1496
ప్రతాపరుద్రగజపతి, వీరభద్రగజపతి క్రీ. శ. 1497—1505
కృష్ణదేవరాయలు క్రీ. శ. 1505—1530

అచ్యుతదేవరాయలు—రామయభాస్కరుఁడు
క్రీ. శ. 1530—1542
సదాశివరాయలు క్రీ. శ. 1542—1570
మృత్తుజాఖానుఁడు క్రీ. శ. 1570—1571
(అద్దంకి గంగాధరకవి)
తిరుమలరాజు క్రీ. శ. 1571—1572
శ్రీరంగరాయలు క్రీ. శ. 1572—1578
వెలిగోటితిమ్మన్న క్రీ. శ. 1578—1579
రాయరావు క్రీ. శ. 1580—1590
అమీనుముల్కు క్రీ. శ. 1591—1598
శిఖవసుఖానుఁడు క్రీ. శ. 1598—1599
పరాన్ ఖానుఁడు క్రీ. శ. 1599—1601
అబుశిద్దిబివులుల్ ఖాన్ క్రీ. శ. 1601—1602
అసరన్ ఖాన్ క్రీ. శ. 1602—1605
యకలాస్ ఖాన్, గుంటుపల్లి ముత్తరాజయ్య
క్రీ. శ. 1605—1611
ముత్తరాజయ్య క్రీ. శ. 1611—1628
గుంటుపల్లి భాస్కరుఁడు క్రీ. శ. 1623—1628
నవాబు ముబారక్ ఖాను బహదర్, నిజాముల్ముల్కు
బహదరు 1628—1749
ఫ్రెంచివారు 1750—1757
మహమ్మదీయులు అనేకులు అమీనులు క్రీ. శ. 1758—1786
ఇంగ్లీషువారు క్రీ. శ. 1788—1947
స్వతంత్రభారతదేశము 1947

కొండవీటి సామ్రాజ్యమునకు పేరు ప్రఖ్యాతినిఁ దెచ్చినవారు రెడ్డిరాజులు, వాపీకూప తటాక దేవాలయాది నిర్మాణములు, అగ్రహా

రాది వివిధదానము, కృతి కర్తృత్వ కృతిభర్తృత్వములు గావించి ఆంధ్ర మాతకు వన్నెవాసులు గల్గించినారీ రెడ్డిప్రభువులు.

ఈ రెడ్డివంశమునందే మహాతత్వశాస్త్రసంపన్నుఁడును, తన వాఙ్మయప్రభావముచే నాంధ్రజనహృదయముల నాకర్షించిన మహాకవి యును, ఆయుగలక్షణములను తనపల్కులలో చిత్రించిన మహాపండితుఁ డును, మానవజీవితముయొక్క సకలప్రకరణములను తేఁటమాటలతో సూటిగ చమత్కారముగ నిర్మొగమాటముగ విమర్శించిన మహా జ్ఞానియును, వేదసారమును గోరుముద్దలుగా ఆంధ్రులకర్పించిన మహా యోగియును, అగు వేమనకవి జన్మించినాఁడు.

ఈ యోగీంద్రుని వంశముయొక్క పూర్వచరిత్ర చర్చింపవలసి యున్నది.

## రె డ్డి వం శ ము

సంస్కృతపదమగు రాట్ శబ్దము రడ్డి, రాష్ట్రకూట, రెడ్డి అను పదములుగా మారెను. రాష్ట్రకూటులే రెడ్లు. రెడ్డి వారాంధ్రదేశము నకు నాంధ్రభాషకు నాంధ్రులకు గావించినసేవ యపారమైనది. శిల్ప ముల నుద్ధరించి, మొక్కపోయిన యాంధ్రపరాక్రమమునకు మెఱుంగు పెట్టి యాంధ్రజాతీయతనుఁ గాపాడినారు.

ఈ రెడ్డిప్రభువులు కృష్ణా, గోదావరి, కర్నూలు, కడప మండ లములు, నిజాము రాష్ట్రములోని మహబూబునగరు, రాయచూరు, మెదకు, నల్లగొండ, వరంగల్లు మొదలగు మండలములను స్వతంత్ర ముగా నూరు సంవత్సరములు పాలించినారు. కొండవీడు, కొండపల్లి, అద్దంకి, గద్వాల, భువనగిరి, కంబముమెట్టు, కోలేరు, కోరుకొండ, మెదకు, రాయచూరు మొదలగు దుర్గములను నిర్మించిరి. ఒందిన కృతులు, రచియించిన గ్రంథములు, పాలించిన విశాలరాజ్యములు,

స్థాపించిన శాసనములు, కట్టించిన దేవాలయములు, యిచ్చిన దానములు నేటికిని చరిత్రయందు శాశ్వతముగా నున్నవి. శాస్త్రపురాణేతిహాసములందు భక్తియుంచిన దీ రెడ్డిజాతి; ధర్మసంరక్షణార్థము, కత్తిఁబట్టి కదనరంగమున కార్యము నెరపిన దీ రెడ్డిజాతి; ఆంధ్రాభ్యుదయమును గోరి ఖండాంతరులవారి కత్తివాయికి మెడలొగ్గి పవిత్రక్షేత్ర రక్తముచే నాంధ్రజాతీయలక్ష్మి నభిషేకించి పునీతము గావించి సజీవను జేసిన దీ రెడ్డిజాతి; ఆంధ్రదేశము యవనవార్ధిని మగ్నముగాకుండ పెక్కు వత్సరము లడ్డి కాలవాహినిలో సమధికైశ్వర్యములతో లీనమైనదీ రెడ్డిజాతి.

ప్రబంధపరమేశుని, శ్రీనాథుని, పట్టమెట్ట సోమనాథకవిని, నిశ్శంక కొమ్మనామాత్యుని, శాణాదము పెద్దనను, వెన్నెలకంటి సూరనను, రావాక లక్ష్మీపతిని తమ పతాకచ్ఛాయల సుఖజీవనులుగా జేసి సారస్వతభిక్షాప్రదాతలైనా రీరెడ్డిప్రభువులు. వివిధ గ్రంథములు రచియించి ఆంధ్రభాషామతల్లి కలంకారము గూర్చిన దీ రెడ్డిజాతి.

"తే. గండుకొండలనుడుము, ను ♦ ద్దండులగుచు
కొండలట్టుల భావముల్ ♦ దండిఁ బెరుఁగ
దానమీయను నాలంపు ♦ దానమీయఁ
గరము వెనుదీయఁ జాలని ♦ ఘనులు రెడ్లు."

అని ప్రశంసించినాఁ డొక మహాకవి.

## రెడ్డిరాజులు—దొంతి అల్లాడరెడ్డి

రెడ్డివంశమునకు మూలపురుషుఁడు "దొంతి అల్లాడరెడ్డి" పంటరెడ్డిశాఖకు చెందినవాఁడు. ఈతను నైజాము రాజ్యములోని "చదలవాడ" అను గ్రామమున సామాన్య కర్షకుఁడై కృషిసేయుచుండగ నొకనాఁడు ధనము దొరకెను. దాని నపహరించవలెనని

ఘాతలు యత్నింప నా రాత్రి చదలువాడ వీరరాఘవస్వామివారు, స్వప్నమునందు కనఁబడి "తక్షణ మీ గ్రామమును వదలి దండనాధికారులుగల గ్రామమును చేరుము" అని యాజ్ఞాపించఁగా, అల్లాడరెడ్డి తన యిష్టమురొక్క ఆజ్ఞానుసారముగా "హనుమకొండ" గ్రామమును ప్రవేశించెను. అక్కడ సువర్ణ వీరరాఘవ విగ్రహమును చేయించి పూజించుచుండెను. కొంత కాలమునకు మిక్కిలి ధనవంతుఁడయ్యెను. తరువాత హనుమకొండను విడిచి, కొండవీటిసీమలోని కవులూరిలోను, ధరణికోటలోను మేడలు గట్టి గొప్పరైతు యయి, అతిథి అభ్యాగతులను పూజించుచు ధర్మవంతుఁడై యుండెను.

### "పరుసవేది"

ఒకనాఁడు "వేమన" అను వైశ్యభక్తుఁడు శ్రీశైలయాత్రకు, పోయి యచ్చట "పరుసవేది" అను రసాయనమును సంపాదించి యొక కుండలో నింపుకొని, తనతోకూడఁ దీసికొనివచ్చి అల్లాడరెడ్డి యింటికి అతిథిగాఁ జేరెను. అల్లాడరెడ్డి వైశ్యునకు భోజనపదార్థములిచ్చి, పరుసవేది గల కుండను పశువులశాలలోఁ బెట్టుకొననిచ్చెను. వైశ్యుఁడు వంట చేసికొనుటకు వెళ్ళెను. రెడ్డి తన పనిముట్లు చూచుకొనుటకు పశువులశాలలోనికి రాగా, పరుసవేది సోకుటవలన నాగలియొక్క కఱుకోల బంగారమై కానఁబడగా, దానింగాంచి అటఁ బరుసవేది యుండుటెఱిఁగి, పరుసవేదిగల కుండను దీసికొని తన యింటఁ దాచి పశువులశాలకు నిప్పంటించెను. శాల కాలుచుండఁగా వైశ్యభక్తుఁడు వచ్చి, తన పరుసవేది కాలిపోయినదని భరింపరాని దుఃఖముతో యా మంటలోఁ బడి మృతుఁడయ్యెను.

ఆ రాత్రి వేమన అల్లాడరెడ్డికి స్వప్నమున గోచరమై "నేను బహుశ్రమఁ జేసి సంపాదించుకొన్న స్పర్శవేదిని నీవు హరించి యిట్లు కపటమును పన్నితివి. స్పర్శవేది భూతమగునట్లును, నీ వంశము

నాశనమగునట్లును శపింపఁగలను; కాని; నీవు నన్నాదరించుటవలన నీయందు దయగల్గినది. ముందు నీ వంశీయు లార్గురు నూరుపత్సర ములు రాజ్యమును పాలింపగలరు. నీ వంశమునఁ బుట్టినవారి కెల్ల రకు నా పేరుబెట్టించి వారు చేసెడి ధర్మములన్నియు నా కర్పణములు సేయునట్లేర్పాట్లు చేయుము'' అని యానతిచ్చెను. అద్దాన రెడ్డిరాజు లందరికి "వేమ" అను నామము చేర్చఁబడినది. వీరి గృహానామ ములు, "దొంతి", "దేసటి" అను రెండును గలవు.

## కోమటి ప్రోలయ వేమారెడ్డి

ఈ యల్లాడరెడ్డి కుమారుడు "కోమటి ప్రోలయ వేమారెడ్డి". ఈయన తన భాగ్యగరిమచేతను, బాహుబలసంపదచేతను, ప్రతాప రుద్రునివద్ద సైన్యాధ్యక్షుఁడుగనుండి, ప్రతాపరుద్రుఁడు తురుష్కులకు జిక్కగా దేశము నాక్రమించుకొని, రెడ్డిరాజ్యమును 1324 సం॥ స్థాపించి 1350 వరకు పాలించెను. అద్దంకిని రాజధానిగఁ జేకొని పాలన మొనర్చినట్లు హరివంశమునందు చెప్పఁబడియున్నది. కొంత కాలమునకు కొండవీటికి రాజధానిని మార్చుకొనెను. 1320 సం॥ కొండవీటి పుట్టకోటను కట్టించెను. ఈ కొండవీటి దుర్గము నేటికిని చూపఱ కాశ్చర్యమును గొల్పుచుండెను.

## అనపోత వేమారెడ్డి

ప్రోలయవేమారెడ్డికి (1) కోమటిరెడ్డి, (2) అనపోతవేమా రెడ్డి, (3) అనవేమారెడ్డి అనెడి ముప్వురు పుత్రులు గలరు. అందులో అనపోతవేమారెడ్డి రాజై 1350 నుండి 1364 వరకు దేశాభ్యుదయ ముగా పరిపాలనఁ జేసెను. తూర్పుసముద్రతీరమున వ్యాపార మభివృద్ధి గావించెను. 108 శివప్రతిష్ఠలు చేయించెను. కుండిన నగరమును, దేవాలయములును నిర్మించెను.

## అనవేమారెడ్డి

అన్నగారి తరువాత యీతఁడు రాజై 1362 నుండి 1380 వరకు చక్కఁగ పరిపాలనఁ జేసెను. బలపౌరుషమున్ను, విద్యా వ్యాసంగములును గలవాఁడు. విశేష దానధర్మములచేతను, పండితసన్మానములచేతను ప్రసిద్ధికెక్కినవాఁడు. సంస్కృతాంధ్రములం దపార పాండిత్యముగల రసజ్ఞుఁడు. ఈయన కవులపాలిటి కల్పవృక్షము. కవిచాతుర్యమునకు మెచ్చి బహుమతు లొసంగుటయందు ఆవేశ మతిశయముగా జూపినవా రాంధ్రరాజులే. అందులో అనవేమభూపాలుని ముందుగా చెప్పకతీరదు.

## కుమారగిరి వేమారెడ్డి

ఈయన 1380 నుండి 1400 సం॥ వరకు పాలించెను. అనపోత వేమారెడ్డి కుమారుఁ డీయన. మంచి విద్యావంతుఁడు. "వసంత రాజీయము" అను నాట్యశాస్త్రమును రచియించెను. పరిపాలనకంటె వసంతోత్సవాదులయం దెక్కువ యాసక్తిగలవాఁడు. 1400 సం॥ మరణించెను. తదనంతర మీతని పెత్తాతమనుమఁడైన, పెదకోమటి వేమారెడ్డి కొండవీటికి ప్రభువయ్యెను.

## పెదకోమటి వేమారెడ్డి

ఈయన 1400 నుండి 1420 వరకు పాలించెను. శ్రీనాథమహాకవిని ఆస్థానమందుంచెను. "సర్వజ్ఞచక్రవర్తి" అను బిరుదును పొందెను. "అమరుక కావ్యము"నకు "శృంగారదీపిక" అనువ్యాఖ్యానము వ్రాసెను. ధరణికోటవద్ద జరిగిన యుద్ధములో పెదకోమటి వేమారెడ్డి తమ్ముఁడగు, మాచయను పినదేవగిరి చంపఁగా, పెద కోమటి వేమారెడ్డి ఆతనిని చంపెను. పినదేవగిరి తమ్ముఁడగు లింగయ పెదకోమటిరెడ్డిని చంపెను—మహాయోగి వేమన కవీంద్రుఁ డీకాలమువాఁడే—

## రాచవేమారెడ్డి

పెదకోమటి వేమారెడ్డి సుతుఁడగు రాచవేమారెడ్డి సింహాసనమెక్కి 1420 నుండి 1424 వరకు పాలించెను. ఈతఁడే కొండవీటి రెడ్డి ప్రభువులందు కడపటివాఁడు. ఈయన విధించిన "పురిటిపన్ను" యీయన మరణమునకు కారణమయ్యెను. "సారము యెల్లప్ప" అను బలిజనాయకుఁడు ముత్యాలమ్మగుడియొద్ద రాచవేమారెడ్డిని పొడిచి చంపెను.

### రెడ్డిప్రభువులు—వంశవృక్షములు

#### పంటరెడ్లు—ఆంధ్రహరివంశము

- వేమభూపాలుఁడు
  - కోమటి పోలిరెడ్డి
    - మాచిరెడ్డి
    - అన్న వేమారెడ్డి (హరివంశకృతిపతి)
      - పోతయరెడ్డి
      - వేమాంబ
      - కోమటి పోలయరెడ్డి
    - అన్నంరెడ్డి
    - మల్లారెడ్డి

#### హరివంశమునగల పంటరెడ్లు

- దొడ్డయరెడ్డి
  - పోతయరెడ్డి
  - చిన్నయరెడ్డి
    - మాచారెడ్డి
  - అన్నమ్మ మొదటి కోమటిపోలనభార్య
  - నాగయ్యరెడ్డి

## మల్లవరపు శాసనమున పంటరెడ్లు

వేమారెడ్డి—వీరే శ్రీశైల పాతాళగంగకు మెట్లు గట్టించిన ప్రభువు. ఈయనకు అన్నగారగు మాచయరెడ్డి గలరు. ఈ పాతాళగంగ యను నది (కృష్ణానది)

- దొడ్డమ్మ
  - కాటయవేమారెడ్డి
- అనపోతరెడ్డి
  - కూతురుమల్లమ్మ
- అనవేమారెడ్డి
  వీనికి కర్పూరవసంతరాయఁడను బిరుదుకలదు.

## రెడ్డిప్రభువుల వంశవృతము

### ఆంధ్రకాశీఖండము—పంటరెడ్ల వంశావళి

దువ్వూరి పెరుమాళ్లురెడ్డి
భార్య అన్నమ్మ

- అనపోలయరెడ్డి
- పెదకోటరెడ్డి
- అనపోలరెడ్డి
- దొడ్డయరెడ్డి
  భార్యఅనవేమారెడ్డిపౌత్రి వేమాంబ
  - వేమభూపాలుఁడు
    రాజధాని రాజమహేంద్రవరము
  - వీరభద్రారెడ్డి
    భార్య కాటయవేమా
    - కూతురుతల్లెమ్మ
  - దొడ్డారెడ్డి
  - అన్నమరెడ్డి
- కోటభూపరెడ్డి

మరియొక శాసనము అమరుక కావ్యవ్యాఖ్యానము వ్రాసిన

రెడ్లకుటుంబము

మాచరెడ్డి భూపతి—ఈతఁడు శ్రీశైల సంగటు
మెట్లు గట్టించిన వేమా
రెడ్డికి పెద్దఅన్నగారు.

కేడిపోతరెడ్డి

కోమటిరెడ్డి

నాగారెడ్డి

వేమారెడ్డి

మాచరెడ్డి
అమరుక కావ్యవ్యాఖ్యాత

మల్లవర శాసనము

కాటయరెడ్డి

మారయరెడ్డి

కాటయరెడ్డి—ఈతనిభార్య దొడ్డమ్మ ఈమెతండ్రి వేమారెడ్డి

సోదరులు
అనపోతరెడ్డి—అనవేమారెడ్డి

వేమారెడ్డిభార్య

మల్లమ్మ—ఈ మల్లమాంబతండ్రి అనపోతరెడ్డి యీమె
సోదరుఁడు కుమారగిరిరెడ్డి

ఈకుమారగిరిరెడ్డి కొండవీటిదుర్గమేలినవాఁడు. మంత్రి కాటయ వేమారెడ్డి బంధువుఁడు. తరువాత గాటయ వేమారెడ్డికి కుమారగిరిరెడ్డి రాజమహేంద్రవర రాజ్యము బహుమానమిచ్చెను.

దూపూరి పెరుమాళ్లురెడ్డి—భార్య అన్నమ్మ

అల్లయ్యరెడ్డి పెదకోటరెడ్డి అన్నప్రోలిరెడ్డి దొడ్డయరెడ్డి పిన్నకోటరెడ్డి

ప్రోలరెడ్డి అన్నంరెడ్డి అల్లాడరెడ్డి భార్యఅన్నమరెడ్డి
పౌత్రి వేమాంబ

వేమారెడ్డి లేక అళ్ళయవేమనరెడ్డి వీరభద్రారెడ్డి

కొండవీటి ప్రభువులు

పంటరెడ్ల శాఖ

వేమారెడ్డినృపతి

అనపోతరెడ్డి అనవేమారెడ్డి

శాలశక సంవత్సరం 1222–1251–మంత్రి అయ్యలమంత్రి

కూతురుమల్లమ్మ లేక తల్లెమ్మ లేక తల్లీదేవి యనుచుండిరి.

కుమారగిరిరెడ్డి

కొండవీటి రాజ్యప్రభువు. వీరికడ గాటయ వేమారెడ్డి దివానుగ నుండెను. కుమారగిరిరెడ్డికి గాటయ వేమారెడ్డి చెల్లెలు భర్తఅయిన వావమరది. ఆయన కుమార్తెయు, వీరభద్రారెడ్డి భార్యయగు మల్లమ్మ మేనగోడలని తెల్పుదు.

## రేచర్ల రెడ్ల సంతతి

(గద్వాలవారు ప్రకటించిన రెడ్డికులచంద్రిక జూడవచ్చును.)

- బ్రహ్మారెడ్డి
  - ముచ్చారెడ్డి సేనాని
    - కాటచమూపతి
      - కామచమూపతి
        - చేతరెడ్డి భార్య ఎరకసాని
          - మల్లారెడ్డి
        - కాటయరెడ్డి భార్య కామాంబ
          - రుద్రారెడ్డి
        - నామిరెడ్డి భార్య ఐతాంబ
          - కాచ్రెడ్డి భార్య పారసాని
            - కామయరెడ్డి
            - నాయకురెడ్డి
            - మల్లయరెడ్డి
          - కామిరెడ్డి భార్య కామసాని
            - గణపరెడ్డి
            - మ్రరెడ్డి

అల్లాడరెడ్డి

దేసటిప్రోలయరెడ్డి—(భార్య అన్నమ్మ)

- మాచనరెడ్డి
  - పెదకోమటిరెడ్డి
    - కోమటివేమారెడ్డి
      క్రీ. శ. 1400–1420
      కొండవీటిరాజ్యము
      - రాజవేమారెడ్డి
        క్రీ. శ. 1420–1424 కొండవీటి కడపటి ప్రభువు.
- వేమారెడ్డి మొదటిప్రభువు
  క్రీ. శ. 1320–1349
- దొడ్డారెడ్డి
  - కూతురు దొడ్డాంబ
    భర్త కాటయ్యరెడ్డి
    1386–1400
    - అల్లాడరెడ్డి
      క్రీ. శ. 1416–1426
      తరువాత వీరభద్రారెడ్డి చూడుడు.
- అన్నారెడ్డి
- మల్లారెడ్డి

| అనపోతురెడ్డి 1350-1361 | అనవేమనరెడ్డి 1362-1380 | కుమార్తె వేమసాని అనవేమునిపౌత్రి భర్త-భీమలింగారెడ్డి |
| --- | --- | --- |

| కుమారగిరిరెడ్డి-కొండవీటిరాజ్యము క్రీ. శ. 1380-1400 | కుమార్తె-మల్లాంబ మల్లమ్మభర్త కాటయవేమారెడ్డి రాజమహేంద్రవరరాజ్యప్రభువు 1389-1400 సం॥ |
| --- | --- |

అని | తల్లి
భ | ర్త

వీరభద్రారెడ్డి
క్రీ. శ. 1426-1450 సం॥

పీశలింగంగారి ఆంధ్రకవుల
చరిత్ర నుడువుచున్నది.

వేమనసూక్తి రత్నాకరగ్రంథ ప్రకటనకర్తలగు శ్రీ రాయవరపు
పూర్ణయాచార్యులుగారు ప్రకటించిన వంశవృక్షము

దొంతి అలియరెడ్డి 1323 సం॥ లో అనుముకొండ విడచి కొండ
వీడులో నివసించిన మూలపురుషుఁడు

| 1 | 2 | 3 |
|---|---|---|
| పుల్లయవేమారెడ్డి 1328–1340 | అనుపోతవేమారెడ్డి ప్రభువు 1340–1370 | అనువేమారెడ్డిప్రభువు 1370–1382 |

ఎ. డి. 1328–1428 వరకు
100 సం॥లు రెడ్డిప్రభుత్వమని
వీరి సిద్ధాంతము.

4 కొమరుగిరివేమారెడ్డి ప్రభువు 1382–1396

| 5 | 6 | 7 |
|---|---|---|
| కోమటి వెంకారెడ్డి యను అనవేమారెడ్డి ప్రభువు 1396–1424 | రాచవేమారెడ్డి ప్రభువు 1424–1428 | వేమారెడ్డి అనఁగా వేమనయోగి |

ఈ వేమనయోగి ఇప్పటికి
ఎ. డి. 1430 వ సం॥ వరకు
530 సం॥ క్రిందటివారు.

కందుకూరి వీరేశలింగంగారు లిఖించిన కొండవీటిరెడ్ల వంశము
లోని పద్యము "ఆంధ్రకవులచరిత్రము ప్రథమభాగము 165 వ పేజీ"

సీ. పోలయవేమన్న ♦ పొలుపార బంద్రెండు
వత్సరంబులు ♦ గాచె వసుధయందు!
అటువెన్కముప్పది ♦ యనపోతవేమన్న
వన్నెవాసికినెక్కి ♦ వసుధయేలె!

ధర్మాత్ముఁడన వేమ • ధరణీశశత్రుండు
పదియునేనిట భూమి • పదిలపరచె
ప్రజలకుబ్బసముగఁ • బదునాలుగేడులు
కొమరగిరేను-సమ • యుదాఁక

తే. గీ. నేలెఁ గోమటివేమన • యిరువదేండ్లు।
రాచవేమన్ననాల్గు వ • ర్షంబులేలె
మించికట్టిరి గృహరాజు • మేడకొండ
వీట నూటేండ్లు రెడ్లు భూ • విదితయశులు॥

1-2-3-4-5-6 సంఖ్యలు వేసినవారు వరుసగా వచ్చిన రెడ్డి రాజులు. వారు రాజ్యము చేసినకాలము వారిక్రింద వేయబడినది. ఇందు వేయఁబడిన కాలమిప్పటివరకు దొరకిన శాసనములనుబట్టి నిర్ణయింపఁబడినది. ముందు లభింపబోయెడు శాసనములనుబట్టి యైనను వీరి కాలమంతగా మాఱక రెండు మూఁడు సంవత్సరము లెక్కువ తక్కువగా సరిపోవును. కాని యంతకంటె నెక్కువ వ్యత్యాసముండదు. మూఁడవవాఁడైన "అనవేమారెడ్డి" రాజధానిని అద్దంకినుండి కొండవీటికి మార్చెను. నాలవవాఁడైన కుమారగిరిరెడ్డి రాజమహేంద్రవర రాజ్యమును తన చెల్లెలయిన మల్లాంబ కరణముగా నిచ్చినందున, నామె భర్తయు, మేనత్త కొడుకునయిన "కాటయవేముఁ" డా రాజ్యమును—1386 మొదలుకొని 1400 వ సంవత్సరమువరకును పాలించెను. కాటయవేముని తండ్రి కాటయ. కుమారగిరిరెడ్డి తండ్రి యొక్క చెల్లెలయిన దొడ్డాంబను వివాహమాడెను. అనవేముని మనుమరాలయిన వేమాంబికను వివాహమాడిన యల్లారెడ్డి కాటయవేముని దండనాథుఁడుగానుండి రాజ్యము నాక్రమించుకొని 1416 వ-సంవత్సరము వఱకును తనపేరనే రాజ్యముచేయ నారంభించెను. కాని పిమ్మట కాటయవేముని పుత్రికను, తన ద్వితీయపుత్రుఁడైన వీరభద్ర

రెడ్డికిఁ బెండ్లి చేసి రాజ్యము వారికిచ్చి వేసెను. కొందఱు కాటయవేమునికి "కొమరగిరి" యను పుత్రుడు పసివాడని తల్లి తమ్ముఁడొకడుండెననియు, ..........................................
ఆతని బాల్యములో తాను మంత్రిగానుండి యల్లాడరెడ్డి శత్రుభయము లేకుండఁగాపాడి యాతని పక్షమున రాజ్యము చేసెననియు, అతఁడు మృతినొందఁగా రాజ్యమతనిచెల్లి వశము చేసెననియు, చెప్పుచున్నారు"
"స్థానిక చరిత్రములలో రెడ్లరాజ్యకాల పరిమితినిగూర్చి సీసపద్యమును ముందు వివరించి యున్నాను."

ఈకాలమునందే శ్రీనాథమహాకవి - వెన్నెలకంటి సూరన్న పెదతండ్రి వెన్నెలకంటి సూరయ్యయను కవియొకఁడు వేమారెడ్డి కాలములో నున్నట్లు విక్రమార్క చరిత్రలోని యీక్రింది పద్యమువలనఁ దెలియవచ్చుచున్నది.

ఉ. "వెన్నెలకంటసూర్యుఁడు వి◆వేకగుణాఢ్యుఁడు వేదశాస్త్ర సం
పన్నుఁడు రెడ్డివేమ నరపాలకుచేత మహాగ్రహారముల్
గొన్నకవీంద్ర కుంజరుఁడు ◆ కుంఠిత తేజుఁడు పెద్దతండ్రిగా
సన్నుతి గన్న సిద్ధనకు ◆ సంతతదాన కళావినోదికిన్॥"

ఇందు జెప్పఁబడిన రెడ్డివేమన, ప్రోలయవేమన, విష్ణుపురాణమునందు కవిచే వ్రాయబడియున్నది.

ఉ. "ఈ నిఖిలంబుమెచ్చ నమ◆రేశ్వర దేవుఁడు చూడఁగృష్ణ వే
ణీనది సాక్షిగా నవికి ◆ నిల్చిన రావుతుఁ గేసభూవిభుం
గానకుఁ దోలి వెన్నడిచి ◆ కాచిన వేమయ యన్నపోతభూ
జానికి సత్రబంధము లొ◆సంగిన వెన్నెలగంటి వారిలోఁ."

మరియు యనపోతరెడ్డి దండనాథుఁడుగానుండి తండ్రి జీవితకాలమందే ప్రసిద్ధిజెందియుండెను. వేమారెడ్డి పట్టాభిషేకము1320సం॥

మొదలు 1849 సం॥ వఱకును, అతని పుత్రుఁడైన వేమయ యన్న పోతారెడ్డి 1850—1361 వఱకు రాజ్యము చేసినట్లును తెలుపఁబడెను.

వేమన కించుకపూర్వము కొండవీటిరాజులైన కుమారగిరిరెడ్డి-కాటయరెడ్డి మున్నగువారు పండితులై సంస్కృతభాషను పోషించుచు కవులను, పండితులను ఆదరించుచు, అగ్రహారములిచ్చుచు పోషించుచుండిరి. మంత్రి మామిడి సింగన్న-రామాప్రగ్గడ, మల్లినాథ మంత్రి వేమచమూపతి, వేమనామాత్యుఁడు - ప్రెగడనామాత్యుఁడు మున్నగు బ్రాహ్మణులు మంత్రులుగ - చమూపతులుగ నుండిరి. శ్రీనాథుఁడు మున్నగువారు రెడ్డిరాజ్యమున నిరంకుశ ప్రవర్తనముగ గొప్ప గౌరవములనందుచుండిరి. వేమన పుట్టిన తరువాతనుగూడ మంత్రులు-చమూపతులు - దండనాథులు వేదపారంగులగు వైదికులు నియోగిబ్రాహ్మణులునై, రెడ్లఛత్రచామరాందోళికాది సన్మానములందుచు, నిత్యకల్యాణముగఁ బచ్చతోరణముగ కృతులిచ్చి యగ్రహారములు వివిధదానములు పొందుచుండిరి. ఏరాజైనను చూతమన్న పద్యములనోరుకోలఁది బూకరించి, శంభుదాసు-శ్రీనాథుడు-పిల్లలమఱ్ఱి-పెద్దిరాజు మున్నగుకవులు నిశ్శంకవిహారులై యుండిరి.

కోమటివేమారెడ్డి "సర్వజ్ఞ" బిరుదమునందెను. మహాపండితులచే నలంకృతమగు రెడ్డిరాజుల కొల్వుకూటమునందు మన వేమన్నను లెక్కసేయకుండ సంచరింపుచు వందలకొలది నగ్రహారములు మున్నగునవి మంత్రులు గూడ పొందుచుండిరి. రాజకార్య నిర్వాహకములందు రెడ్డిరాజు లప్రమత్తులై మహాపండితులే స్వర్గలోకముగ నెంచుకొనుచుండిరి. వీని నన్నింటినింజూచిన వేమన్న బ్రాహ్మణ నిరంకుశత్వమున-రాజ్యవినశ్వరత్వము, తనకులము వంశము ననుసరించి యుండిన బాగుండునని యోచించుచు, మనోస్వాతంత్ర్యము లేకుండుట

టచే నాతని హృదయమునందు గలిగిన యాందోళన నాతని భవిష్య త్తును నిర్ణయించుకొన వలసినవాఁడాయెను. వేమన్న కొండవీటిరాజ్య మహద్దశయందు జన్మించినవాఁడై విపద్దశయందు మునిగిపోయెను. వేమన్న కండ్లముందర పెదకోమటి వేమభూపాలుఁడు మరణించు టయు - రాచవేమారెడ్డి రాజ్యమునకువచ్చిన నాలుగేండ్లకే మన వేమనయోగి యౌవనప్రాయముగలవాఁడుగ నుండుటచే కొండవీటి రాజ్యము గోల్పోవుటయు, రెడ్లు కర్ణాటరాజులకు సామంతులగు టయు వేమన్నకు వైరాగ్యముగాక మరేమిగలదు. ఈమనస్సంక్షో భమే వేమన్నమదిలో జీర్ణించినది. 1435 లో రాజమహేంద్రవరరెడ్లు కూడ సింహాసన భ్రష్టులైరి. మహోన్నత దశయందున్న రెడ్డిరాజ్య ములు కొండవీడు—రాజమహేంద్రవరము 20 సంవత్సరములు గాక పూర్వమే పరాధీనములైనవి.

వేమన్నప్రతిభ - బుద్ధిసూక్ష్మత - హృదయవిశాలత విజ్ఞానము లొక్కుమ్మడిరేకెత్తినవి. పండితుల బోధలు విన్నవాఁడు, నిరంకుశు లగు కవుల నెందరినో కనులారగాంచిన వాఁడునగుటచే, హృదయము తరంగమువలె పొంగి ఝరీవేగములవలెను - వాయువుతోగూడిన వర్ష పాతములవలెను, నీరై కూలిపోయినది. రెడ్డిరాజుల దానములంబొందు వారలంజూచిన వేమన్నకు మనస్సుకుదురుండునా? మహాదాతలగు రెడ్డిప్రభువులధనము-ధాన్యములు-అగ్రహారములు దేవాలయ నిర్మా ణము లెవ్వియును రెడ్డిరాజ్యమును రక్షింపలేదు. కవుల పొగడ్తలు గాని బ్రాహ్మణాశీర్వచనములుగాని రెడ్డిరాజ్యములను కాపాడలేదు. బ్రాహ్మణుల శాంతిపౌష్టిక కర్మకాండలు రెడ్డిప్రభుత్వమును నిలుపలేక నిష్ప్రయోజనములైనవి. ఏమియును రెడ్డిరాజ్యము నిలువబెట్టు సమ ర్థత లేకపోయెను.

అహో; వేమన్న మనోవిచారమందుచు బ్రాహ్మణుఁడగ్రహార ములందునేగాని, తన మంత్రపటిమచే మహాత్త్వమును బ్రదర్శింప

జాలిన వాఁడుకాఁడు. రాజ్యములకువచ్చిన దోసగులను బరిమార్చ లేడు. విప్రుఁడు ధనముకొరకు దాంభికవృత్తి నవలంభించి రాజులను పొగడి ధన - దాన, అగ్రహారాదులను స్వీకరించును. బ్రాహ్మణులను పూజించిన ఫలముగలదని రాజులు బ్రాహ్మణుల దాంభికపుపొగడ్తలు మోక్షమని, పుణ్యమని, భగవత్సేవయని దలఁచి పూజించి వారికి గావలసిన వసతులను యిచ్చుచుండిరి. ఇవన్నియు, నేవిధమైనఫలము లను గల్గింపవని వేమన్న తలంచెను. ఇది మహాఘోర దురన్యాయమని గ్రహించెను. రాజ్యరమనాశనమాయెను. రాజులు పరాధీనులైరి. తనకు చిన్నతనము. ఏమిచేయగలఁడు ? హృదయమును చలింపనీయలేదు - ధైర్యమును వహించెను. బుద్ధిని సారించెను - వితర్కించుకొనెను. విప్రుఁడు వంచకుండని తీర్మానించుకొనెను. బ్రాహ్మణులపై యాగ్రహము గలిగినది-ఏమిచేయగలఁడు ? బ్రాహ్మణమాయ నెన్నటికైనను బైటపెట్టగలనా ? పరమేశ్వరా! ద్వేషులను సంహరించుటకు ఖడ్గము పూనవలెను. తనచేతకత్తిలేదు. నాగంటమే ఖడ్గము - నా కోర్కె దీర్చుకొనుటకు నా గంటము సహాయము గల్గించుగాక ! నా గంటమే ఏనాటికైనను పగతుర నిర్జించగలఁదు''. అని ధైర్యమూనెను.

## వేమనయోగి కుల, తల, కాలనిర్ణయము

వేమనయోగి జీవితకాలమునుగూర్చి యిదమిద్ధమను చరిత్రా ధారములు గానరావు. వేమన పూర్వకాలపు తేట తెలుఁగు భాషా పోషకుఁడైనను ప్రబంధకవి గాకపోవుటచే, వీనిజీవితమును చారిత్రక పరిశోధకులెవ్వరును తగినంతశ్రద్ధను దీసికొనలేదు. ఈతనిచరిత్రను కవి జీవితములందుగాని, భక్తుల చరిత్రములందుగాని గానము. కారణము రాజులనాశ్రయించి జీవించుకవిగాని, యోగిగాని, కానేరఁడు. స్వతంత్రుఁడు. పొగడ్తలన్న నేవగించుకొనెను. అయినను బ్రాహ్మణేతరుఁడు. మహనీయుల చరిత్రలు వ్రాసినవారు బ్రాహ్మణులు. వేమన

నొకరి నాశ్రయించు బుద్ధిలేనివాఁడు. ఆ కాలములందు మతద్వేషములు తాండవం బాడుచుండుటచేతను వేమన సంస్కర్తయై మతాచారము లను ఖండించుటచేతను యీతని చరిత్రమానా దశ్రద్ధతో జారవిడిచి రనుట కవకాశమున్నది.

తెలుఁగు వాఙ్మయమందలి రసపుష్టిని గ్రహించిన పాశ్చాత్య భాషా పండితుఁడగు బ్రౌనుదొరగారు క్రీస్తుశకము 1825 వ, సంవత్స రము నుండియు బ్రయత్నించిరి. వేమన పద్యములకు ఇంగ్లీషునను, లాటిన్ భాషయందును, వ్యాఖ్యానములు వ్రాసికొనెను. వానిఁజూచి మనవా రీతని చరిత్రమునకై పెనుఁగులాడఁజొచ్చిరి. వేమన ఏసంవత్స రమున జన్మించినది, ఏకాలమునందు జీవితము చాలించినదియు యింతవర కెవ్వరును కనుగొనజాలరైరి. చారిత్రక పరిశోధకులగు శ్రీవంకూరి సుబ్బారావుగారు కొంతవరకును పరిశోధించిరి. కాని వేమన నిర్యాణకాలముమాత్రము "శార్వరినామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి" యని మాత్రము లిఖంచిరి. ఆశార్వరిసంవత్సర మే శతా బ్దిలోనిదో యిదమిద్ధమని నిర్ణయింప లేక పోయిరి.

కొండవీటి రెడ్లను గుఱించిన చరిత్రలు వంశవృక్షమును కందు కూరి వీరేశలింగం పంతులుగారు వ్రాసిరేకాని అందు వేమనను గురిం చిన ప్రశంసయే లేదు. కొమరగిరిరెడ్డి కొక కుమారుఁడు గలడనియు, ఉన్నను కోమటి వేముఁడు కొండవీటిరాజ్యమును బలవంతముగ, నక్ర మముగ నాక్రమించుకొనెనని మాత్రము వ్రాసిరి. కాని నాతని యుదం తమేమియు నెత్తుకొనలేదు. నాతఁడేమయ్యెనోకూడఁ జెప్పలేదు. ఈ కాలము బదునాల్గవ శతాబ్దాంత మందలి పాలనమును గుఱించినదియే! ఈ కాలమునందే శ్రీనాథుఁడు పెదకోమటి వేమారెడ్డి సభలోవిద్యాధి కారిగ నుండెనని నాఁటి శాసనములు దెలుపుచున్నవి.

కోమటి వేమారెడ్డి 1400–1420 సం॥ వరకు పరిపాలించెను. ఈతని కుమారుఁడే రాచవేముఁడు. ఈతఁడు 1420–1424 సం॥ వరకు రాజ్యముచేసెను. ఈతఁడే కొండవీటి రాజులలో కడపటివాఁడు. ఇతఁడే వేమన్నకు నన్నయగుచో, వేమనయోగి పదునైదవ శతాబ్ద మునందు ముందటివాఁడు కావలయును. ఈ కాలనిర్ణయము సరియైన దైనచో వేమన శ్రీనాథుని కాలపువాఁడై యుండనోపు.

కాలనిర్ణయమునుగూర్చి విచారించినచో 17 వ శతాబ్దము వాడని బ్రౌను దొరగారభిప్రాయపడిరి. 18 వ శతాబ్దము వాఁడని మ్యాక్లీను దొరగారు సూచించిరి. వేమన కొండవీటిప్రభువైన రాచవేమారెడ్డి సోదరుఁడని వ్రాసియున్నాడు. కొమరగిరిరెడ్డికి కోమటి వెంకారెడ్డి - రాచవేమారెడ్డి - వేమనయోగియను - ముగ్వురు సోద రులుండినట్లు చెప్పబడినది. కాని శాసనాదులనుబట్టి విచారింపగా కుమారగిరిరెడ్డి 1380—1400 వరకు రాజ్యముచేసినట్లు గనుపడు చున్నది. ఈతఁడు అనపోతరెడ్డి కుమారుఁడు - ఇతని చెల్లెలి భర్తయే కాటయవేముఁడు. కుమారగిరికి సంతతి లేనందున రాజ్యభారమును సీతనికి దత్తముచేసిరి. ఇప్పటికి 380 సం॥ రములక్రితము వాడని క్యాం బెలు దొరగారు వ్రాసిరి. 1950 వ సం॥ రమునాటి కాకువండల సంవ త్సరములనాటి వాడని పూర్ణయాచార్యులుగారు వ్రాసిరి. పై విష యములను పోల్చి వ్రాయబడినవి-ఏది ఎట్లున్నను, వేమన్న పదునాల్గవ శతాబ్దమునకు చెందినవాఁడనుట స్పష్టము.

కృష్ణదేవరాయనికిఁ బూర్వుఁడైన కాటయవేముని సభలో క్రీ॥ శ॥ 1386 వ ప్రాంతముఁన దొరక రాయనిభాస్కరుఁ డున్నట్లు బోధ్యమగుచున్నది. ఈ క్రిందిపద్యమును జూడుఁడు.

"చ. కలయ బసిండి గంటమునఁ గాటయవేముసమక్షమందు స
త్ఫలముగ రాయని ప్రభునిబాచఁడు వ్రాసిన వ్రాలవ్రేఁతలుఁ

గలుగలు గల్లు గల్లురనఁ గంటకమంత్రులగుండె లన్నియున్
జలుజలు జల్లుజల్లురని సత్కవివర్యులు మేలు మేలనన్."

ఈ క్రిందిపద్దె మప్పకవీయములోనున్నది. రావిపాట త్రిపురాంత కుని చాటుధార. అనఁగా రావిపాటి తిప్పరాజు.

"మ. సరిచేసై రిపుడేల భాస్కరులు భాషానాథపుత్రావసుం
ధరయందొక్కఁడు మంత్రియయ్యె, వినుకొండన్రాయనామాత్యభా
స్కరుఁడేయా నయినన్ సహస్రకరశాఖల్లేవె వేయున్న వే:
తిరమైదానము చేయుచోఁ,రిపుల హేతిన్ వ్రేయుచోఁ, వ్రాయుచోన్!"

వేమనసూక్తిరత్నాకరమున వేమనచరిత్రమందు క్రీ.శ. 1328 నుండి 1428 వరకు నూరేండ్లు రెడ్డిరాజులు కొండవీటిలో రాజ్యము చేసినట్లు గలదు. అందు కడపటివాఁడగు రాచయవేమారెడ్డికి వేమన్న తమ్ముఁడు. వేమన కటార్లపల్లెలో సిద్ధిపొందినట్లు నాతనిసమాధియున్న ట్లును తెలియుచున్నది. వేమన్న కొండవీటిలో పుట్టి పెరిగినవాడనుటకు వేమనపద్యములలో గలదు. "ఊరుకొండవీఁడు – ఉనికి పశ్చిమవీధి। మూగచింతపల్లె మొదటియిల్లు। ఎడ్డి రెడ్డికులము దేమని తెల్పుదు। విశ్వదాభిరామ వినురవేమ॥

మరియు :—

"వినుతులొనర్తు నాంధ్రసుకవి ప్రభుపన్నయభట్టుఁ దిక్కయ
జ్వను, శివదేవు, భాస్కరుని, జక్కన, నాచనసోము, సర్వదే
వుని, భవదూరు, వేము, నలపోతన। బిల్లలమఱ్ఱి పినవీరభ
ద్రుని, శరభాంకు, వీరకవి, దూర్జటి, గేతన, భట్టుబాణునిన్."

కృష్ణరాయని కాలముననున్న ఎడపాటి ఎఱ్ఱాప్రగడకంటె వేమన పూర్వుఁడై యుండవలెను. వేమన్నను "భవదూరు, వేము" అని సంబోధించుటచే వేమన్నను మహాత్మునిగ, బరిగణించుచుండిరని

తలంపవచ్చును. కాని వేమన్న కృష్ణరాయనికి పూర్వుఁడని తోచు చున్నది. కాని ఏసంవత్సరమున జన్మించెనో, ఏ సంవత్సరమున సిద్ధి పొందెనో చరిత్రాధారములు గానరావు.

నిమ్మల వెంకటార్యుని కుమారుఁడగు లక్ష్మణకవి, కంచి ఏకామ్రలింగ శతకమున "భీమ వేమానంత బిరుదకవుల" యని పొగడెను.

ఇవ్వటూరి శరభనారాధ్య శిష్యుఁడగు పింగళి యెల్లనార్యుఁడు తన తోభ్య చరిత్రమునందు :—

సీ. భక్తామిరేణుక ప్రమదోత్తము నుతించి
మాయదేవాహ్వాయ ♦ మహిమపొగడి
తెలుఁగియధావాక్యముల నన్నమయగారి
భుజించి మ్రొక్కిడి ♦ పాలకురికి
సోమన్నగారి ప్రస్తుతిచేసి ప్రియమంది
శివదేవ ముఖనవ కవులనెంచి
గణపతిదేవుని ఘనతసన్నుతిచేసి
వేమన గీర్తించి విమలమతిని

గీ. వ్యాస వాల్మీకి కాళిదాసాది ఘనుల
నన్నపార్యునిఁ దిక్కన యజ్వనెఱ్ఱ
ప్రెగడ ధూర్జటి ♦ పోతన భీమకవినిఁ
దెలుఁగి శ్రీనాథముఖకవిశ్రేణిఁదలఁచి.

సిద్ధాంత శిఖామణి గ్రంథకర్తయగు శివయోగీంద్రుఁడు పాల కురికి సోమనాథునిపేర "అన్యవాద కోలాహలము" లో వేమన్నను బొగడెను.

సీ. బసవయ్య నాచన్న బసవయ్యనిజలింగ
చిక్కయ్య కక్కయ్య చిత్తగించి

మాచయ్య సవరదనాచయ్య కవికేత
బ్రహ్మయ్య జొమ్మయ్యఁ బ్రస్తుతించి
వేమయ్య నేకాంత రామయ్య బల్లేశు
మల్లయ్య వల్లయమదిభజించి
హొన్నయ్యమేదర చన్నయ్య శివరాత్రి
సంగయ్య వంకయ్య సన్నుతించి

కోరి యన్యవాద కోలాహలంబను
సీసకతకఱింపు జిగురులొత్త
నేనుపన్యసింతు నేకామ్ర గురుచిత్త
నలినభృంగ సోమనాథలింగ ॥

క్రీ. శ. 1581 సం॥ రం॥ కాలమున తురగారామకవి-అయ్యంకి బాలసరస్వతి యనెడు కవులు నాగరఖండమును తెనుగించినవారు అందు :—

సీ. ప్రాచేతసుఁ, బరాశరకుమారుఁ, గాళిదా
సు, మయూరుఁ, భవభూతిఁ జోరు, దండి,
బాణు, ధనంజయు, భారవి, జయదేవు
భాసుని, శ్రీహర్షు, బ్రవరసేను,
మల్హణు, బిల్హణు, మాఘు, మురారిని
హేమేంద్రు, పటమాలు, సోమనాథు,
శివతత్త్వ, శివదేవుఁ, జిన్మయు భవదూరు,
శరభాంకు, రాజశేఖరుని. వేము

గీ. వన్నపను, దిక్కముఖుఁ, బ్రబంధపరమేశు
సాధునాథర్వణాచార్యుఁ, జంద్రమౌళి
భాస్కరును వలరు శ్రీనాథభట్టు, భీము
సోము, నమరేంద్రు, దలతునుత్సుకత నాత్మ

దీనింబట్టి వేమన తురగారామకవికి పూర్వుఁడై నట్టును క్రీ. శ. 1581 సం॥ రమునకు ముందువాఁడని స్పష్టపడుచున్నది. ఓరియంటల్ గ్రంథాలయమునందలి తాటియాకుల పుస్తకమందు—

"నందన సంవత్సరమున పొందుగ కార్తీకశుద్ధ పున్నమనాఁడు
వింధ్యాద్రిసేతుబంధన సందునకౌక వీరుఁడేలు సరగున వేమా"

అని యుండియున్నది—గావున వేమన్న శాలివాహనశకము 1334 నందననామ సంవత్సర కార్తీకశుద్ధ పౌర్ణమియందు జన్మించి యుండునని సిద్ధాంతము కావలసియున్నది-ఇతఁడు జీవించినది 68 సంవత్సరముల కాలము - అనఁగా క్రీ. శ. 1412 సంవత్సరమైయుండును. 1480 సం॥ రము శార్వరినామసంవత్సర చైత్రశుద్ధ నవమికి 68 ఏండ్లును నిండినవిగాన క్రీ. శ. 1480 వ సంవత్సరమందు సిద్ధిపొందెనని మనమూహించవగును. క్రీస్తుశకము 1950 సం॥ నాటికి వేమన కాలము 470 సం॥ రములు గడచినవనుట నిశ్చయము—

ఇదియుగాక తుంగ వేమన్నయును నొక వేమన్న గలఁడు - ఇతని తండ్రిపేరు కేశవుఁడు. తల్లి లక్ష్మమ్మ - కేశవుఁడు - నారాయణుఁడు తమ్ములు-వీరు మార్కాపురమున చెన్న కేశవస్వామిభక్తులు. తరువాత "కదిరి" దగ్గఱనుండు కేపల్లెకు వచ్చినట్లును దీనినే ప్రాఁత కేపల్లె పట్టణమనియు, పాతర్లపల్లెపట్టణమనియుఁ బిలువఁబడుచున్నది. ఈ వేమన నిక్కడనే జన్మించెను. ఈతఁడు తత్వబోధ జేయుచు కటారుపల్లెలోనుండెనని మరియొకరి సిద్ధాంతము. కాని యీ వేమన కొండవీటి వేమన కాడని మరొకరి సిద్ధాంతము. తుంగవేమన్న క్రీ. శ. 1869 సం॥ లో, సిద్ధిపొందినట్లు చెప్పుదురు. తుంగవేమన్న శతకము గూడకలదు. తత్వబోధియు, శివభక్తుడును నగు కొండవీటి వేమన్నను గూర్చిన కథాంశములు మనకుఁ గావలసినవి. తుంగవేమన్న కొండవీటి రెడ్డివంశమునకుఁ జెందినవాఁడు కాడు. వేమనయోగి అద్దంకినుండి

వచ్చిన రెడ్లసంతతియని స్పష్టపడును. నివాసము ధరణికోటలోని పూర్వులీ వేమన జ్ఞాతులు:—

కులనిర్ణయము

ఆ. వె. కలియుగమునయున్న ♦ కాపుకులానకు
వేమన తనకీర్తి ♦ విక్రయించి
యున్న ధర్మమెల్ల ♦ నుర్విపై నరులకు
గోరుపెట్టు, పరము గోరి వేమ.

ఆ. వె. కాపుకులజులెంత ♦ కర్ములైననుగాని
పాపరాశికొంత ♦ పరిసిపోవు
వివరమెఱుఁగనట్టి ♦ వెఱ్ఱిజీవులుగాన-వి.

వేమనను, కొందరు బ్రాహ్మణుఁడనియును, కొందరు విశ్వబ్రాహ్మణుఁడనియును, కొందరు కాపు అనియును, కొందరు రెడ్డి అనియును, రెడ్డి, కాపు, తెలఁగ, నాయుఁడు, ఒకటే కావున ఆవర్గము లోని వాఁడని కొందరును, బ్రౌనుదొరగారు జంగాల కులస్థుఁడనియును వ్రాసినారు.

ఎందరెన్ని విధముల తర్కించి వేమన కులనిర్ణయమును చేయక పోయినను, ఆతార్కిక వాదమును వేమనయే తీర్చినాఁడు,

"మనమున వేసిన ♦ మైనపు జడ్డి
ప్రణతము నైదగు ♦ రావులదొడ్డి
యనువునఁ జేసెను ♦ నందఅనొడ్డి
వితతముగాఁగను వేమనరెడ్డి" (ఓ. లై. ౧3-3-3౯)

మాఱుపాఠము

"ఇనుమునఁ జేసిన ♦ మైనపుకడ్డి
ఇంటివెనుక నల్లావులదొడ్డి

అవిటికి మోపిన కుందురుగడ్డి
విప్పి చెప్పరా! వేమారెడ్డి''

ఇంతకన్న తేటతెల్లముగా నేమి కావలయును! ఇటువంటి పద్యము లింకను చాలగలవు. "రెడ్డికులము" అని స్పష్టమైనది కదా! శాసనాదుల వలనను, పూర్వగ్రంథములవలనను, దండకవిలె వలనను, చూపఁబడిన వంశవృక్షములుకూడ ప్రబల నిదర్శనములుగా నున్నవి.

## స్థలనిర్ణయము

వేమనయోగి తన స్థలనిర్ణయమును దానే చెప్పుకొన్నాఁడు.

ఆ. వె. ఊరుకొండవీడు ♦ ఉనికి పశ్చిమవీధి
మూఁగచింతపల్లె ♦ మొదటియిల్లు
ఎడ్డ రెడ్డికుల మ ♦ దేమని తెల్పుదు॥ వి॥

## మారు పాఠము

ఆ. వె. ఊరుకొండవీడు ♦ నునికి పశ్చిమవీధి
మూఁగ చింతపల్లె ♦ మొదటియిల్లు
అరసిచూడబయలు ♦ నదె ముక్తిశివుఁడయా॥ వి॥

MEMORIAL LIBRARY V.R.NARLA
V.R.NARLA D.P.R.I. Acc. No. 11460

ఈయన జన్మస్థానమును చరిత్రకారు లాంధ్రావనియంతటను సూచించినారు.

కొండవీడు జన్మస్థానము. ఈమహాపట్టణములో 82 పేటలుండెడి నఁట. అందు మూఁగచింతపల్లె అనుపేటలో మొదటి గృహమఁట. ఆహా! ఏమి తెలియని వారికికూడ తనచోటును తేటతెల్లముగా తెలియఁజేసినాఁడు.

"ఆ. గండికోటలోనఁ ♦ గస్తూరిమృగముండు
రాజుగాఁడు గొప్ప ♦ రౌతుగాఁడు
నెంతవారినైన ♦ నెత్తిపడంగొట్టు॥ వి॥ (బ్రౌ॥ వా॥ 2-670)

## మూఁడు పాఠము

ఆ. "గండికోటలోన ♦ క త్తిఁబట్టినయంత
రాజుగారి దొడ్డ ♦ రౌతుగాఁడు
నెంతవారినైన ♦ నెత్తిపడంగొట్టు॥ వి॥" (ఓ॥ లై॥ 12-1-31)

ఇట్టి పద్యము లింకను గలవు. ఇవి మచ్చుపద్యములు. మన వేమన "గండికోటలో" నివసించినయట్లు రూఢిపరుచుచున్నవి.

## సమాధిస్థల నిర్ణయము

తన సమాధిస్థలమును వివరించినాఁడీ మహాయోగి

ఆ. కదిరి తూర్పునందు ♦ ఘనతశోభిల్లఁగా
బరగు వరకటార్ల ♦ పల్లె వెలసి
యచల నిష్ఠఁగూడ ♦ నమరియుండెదరయా॥ వి॥

కదలి అని పాఠభేదమున్నది.

కదిరికి కటార్లపల్లె తూర్పుననున్నది. "కదిరి" అనే గ్రామము నందే యీాయన శివసాయుజ్యమునందెనని రూఢియగుచున్నది.

## జననకాల నిర్ణయము

వేమన జనన కాలమునుగూర్చి చరిత్రకారులలో, పెక్కు వాదోపవాదములు గలవు. 1400 సం॥ నుండి 1700 సం॥ వరకు వారివారి యిష్టానుసారముగా తర్కించి తర్కించి యిదమిద్ధమని నిర్ణయించక పోయినారు.

వేమన తన జననకాలమును చక్కగా, తానే చిత్రించినాఁడు.

కం. నందన సంవత్సరమున
పొందుగఁగా ర్తీకశుద్ధ ♦ పున్నమనాఁడుఁ

వింధ్యాద్రి సేతుబంధన
సందున నీకవీరుఁడేలు • సరుగున వేమా!

(ఓ. లై. ౧3-ర-3౦ తాళపత్రగ్రంథం)

శ్రీ బ్రౌనుదొరగారీ పద్యమును పరిశీలించి 1652, 1772 సం॥లు కావచ్చు నదియును, వేరొకచోట వీరభోగవసంతరాయుల కాలమనియు, సూచించినారు.

కాని; 1412, 1472 సంవత్సరములలో, నందన సంవత్సరము వచ్చుచున్నది. వేమన, రాయని భాస్కరుని, ముత్తయమంత్రిని, స్తుతించుటయును, శివయోగీంద్రుఁడును, తురగారామకవియును. ప్రసన్నాంజనేయ శతకకర్తయగు నరసింహదాసు మొదలగు కవులు వేమన్నను పొగడియుండుటచేతను; వేమన 1412 వ సం॥ కార్తీకశుద్ధ ౧౫ నాఁడు జన్మించినట్లు ధృవపడుచున్నది—

సిద్ధిఁబొందిన కాలము

మన వేమనవంటి మరియొక వేమన యున్నాఁడు. ఈయనను కటారుపల్లె వేమన్నయనియు, కాలచక్ర వేమన్నయనియును, తుంగ వేమన్నయనియును పిలుతురు.

"సీ. వలనొప్ప తుంగాన్వ • వాయపావనమూర్తి
కేశవ నాముఁడు • కేశయాతు
రమణిపోలికశ్రీల • రంజిల్లు లక్ష్మాంబ
కును యగ్రతనయుఁడై • కోమరు మిగిలి
ఘనతర రాజయో • గ స్ఫూర్తి శార్వరి
సంవత్సర చైత్రశుక్ల • పక్షనవమి
శాలివాహన శకా • బ్దములు వేయునర్వొ
క్కనూరు • పైసను రెండు

తే. పరగ మిగిలినదినము, శ్రీ ♦ కాలచక్ర
వేమనార్యుండు నను భవ్య ♦ నామమమర
ఆది శ్రీలక్ష్మినారాయ ♦ ణావతార,
మైన శ్రీచెన్నరాయఁడై ♦ యవని వెలసె."

ఈ పద్యమునుబట్టి చూడఁగా తుంగవేమన్న జననము, కొండ వీటి వేమన్న మరణమును ఒకేదినమని తోఁచుచున్నది.

1412 సం॥ గడచిన తదుపరి 1480 సం॥ లో శార్వరి సంవత్సర చైత్రశుద్ధ నవమి దినమునందు తుంగవేమన్న జననమును, మన యోగివేమన్న మరణమును జరిగినట్లు రూఢియగుచున్నది. కావున 68 యేండ్లు జీవించినాఁడు మహాకవి వేమనయోగి.

---

## బాల్యదశ

—: * :—

వేమన జననకాలమునాటికి, కొండవీటికి ప్రభువు, "పెదకోమటి వేమభూపాలుఁడు" కర్ణాటక రాజ్యమునకు "దేవరాయఁడు" ప్రభువుగా నుండెను. పెదకోమటి వేమనకు మామిడి సింగన్న మంత్రి. శ్రీనాథుఁడు ఆస్థానకవి, మంత్రులు, దండనాథులు, చమూపతులు బ్రాహ్మణులే.

వేద విద్యాపారగులైన పండితులు వందలకొలఁది యగ్రహారములు, కట్నములు, అందుకొనుచు సన్మానింపఁబడుచుండిరి. రెడ్డి రాజుల అప్రతిమాన కీర్తిచంద్రిక దశదిశల వ్యాపించి, రెడ్డిరాజ్యమును కన్నెఱ్ఱతోఁ జూచుచున్న, పద్మనాయక; కర్ణాటక; రాచ; మహమ్మదీయ ప్రభువులకు సింహస్వప్నమై యుండెను.

బ్రాహ్మణులు నిరంకుశాధికారమును నెఱపుచుండిరి. మంత్రులు రాజుకంటె ఘనులమని చెప్పుకొనుటయును గలదు. ఆపరిస్థితు లరసిన వేమన్న మనస్సులో నొక మహావిప్లవ ముద్భవించినది. బ్రాహ్మణుల ఆశీర్వచనలు, కవుల పొగడ్తలు రెడ్డిరాజ్యమును రక్షించునా! శ్రీనాథుని యుద్దండత, నిరంకుశత్వము, తన్ను సహింపనిచ్చునా! ఏమి చేయగలఁడు! తగినంత పాండిత్యము లేదు; స్వతంత్రబుద్ధి మాత్ర మున్నది. విద్యాపరిశ్రమ, ఓపిక లేదు; బుద్ధిపాటవమున్నది. అందుచే వేమన మనోసాగరములో ఝంఝానిల ముద్భవించినది. అదే వేమన భవిష్యజ్జీవితమును మార్చినది.

బ్రాహ్మణుల నిరంకుశత్వము, రాజ్యముల వినశ్వరత్వము కళ్ళార చూచుచున్న వేమన్న యుల్లము సదా తల్లడిల్లుచుండెను. వేమన చూచుచుండగనే, పెదకోమటి వేమభూపాలుని మరణము, రాచవేమారెడ్డి అంత్యము, రెడ్డిరాజ్య నిర్మూలనము, పౌరుషప్రతాపములచే అరివీరుల గుండెలవియ రాజ్యచక్రమును ద్రిప్పిన రెడ్డివీరులు, పరరాజులకు సామంతులగుటయు మహాకవి వేమనయోగికి వైరాగ్య బుద్ధి యంకురించుటకు కారణమయ్యెను.

కొండవీడు రాజ్యము, రాజమహేంద్రవర రాజ్యములు పోయినవి. వేమనకు 20 సం|| వయస్సు దాటినది. వైరాగ్యబుద్ధి యతిశయించినది. స్వానుభవములగు పరిస్థితులు మనస్సును చక్కగా శుద్ధి జేసినవి. ప్రతిభాశాలి, బుద్ధిపాటవము గలవాఁడు, విశాలభావములు గలవాఁడు, పండితులబోధలు విన్నవాఁడు, బహుగ్రంథ పరిచయము గలవాఁడు, స్వతంత్ర బుద్ధిగలవాఁడు అగు వేమనయోగి, రెడ్డిరాజ్యమును రక్షింపలేని, ఆశీర్వచనలు పొగడ్తలుగల బ్రాహ్మణులపై పటుతర కోపమును జెందినాఁడు. విప్రులు వంచకులని నిర్ణయమును జేసుకొన్నాఁడు.

చిన్నతనమునందే వేమనకు శివభక్తి యలవడినది. తనకు తోచినదానిని, తాను చూచినదానిని, ఉన్నదున్నట్లు లోకమునకు వెల్లడిచేసి, ప్రజలను బాగుచేయవలెనని తీర్మానించుకొని, తన స్వాతంత్ర్య బుద్ధిని ప్రసరింపఁజేసి, తానొక, మతకర్తకావలెనని యూహించుకొని, తేటతెల్లముగా సూటిమాటలతో సాటిలేని కవిత్వమును జెప్పనారంభించినాడు, మహాయోగి మహాకవి; కానున్న వేమన్న—

## వేమన్న యొక్క గురువులు—శిష్యులు

కం. భవదూరుఁడు ♦ శరభాంకుఁడు
శివశీలుఁడు, వేయుగోటి ♦ సిద్ధేశ్వరుఁడున్
శివభృత్యుఁడు, పటమాలుఁడు
శివమయ, చిన్నయుఁడుసోమ ♦ శేఖరుగురుఁడు౯.

(ఓ. లై. 12-1-85)

వేమనయోగి తనగురువును చెప్పుకొన్నాఁడు - ఎవరీ సోమశేఖరగురువు? యీయన శైవమతగురువు.

"పరమ భద్రాసన ♦ ప్రముఖమార్గంబుల
యోగీంద్రు లితఁడాది ♦ యోగియనఁగ
అనఘుఁడివ్వటూరి ♦ యారాధ్యచంద్రుండు
సోమనాథసముఁడు ♦ సోమవిభుఁడు" (వీరభద్రవిజయము)

వీరభద్రవిజయము రచించినది బమ్మెరపోతరాజు. పోతరాజు గురువు సోమనాథుఁడు. ఈసోమనాథుఁడే సోమశేఖరుఁడు. పోతరాజు వ్రాసినపద్యము, గద్యములు యీరెండు నామములను తెల్పుచున్నవి. వేమనకు, పోతనకు, సోమశేఖరుఁడేగురువు. ఈమహానీయుఁడు యిద్దరు సహజపాండిత్యకవులను మనకు ప్రసాదించినాఁడు.

కొందరు చరిత్రకారులు - పోతరాజు వీరభద్రవిజయము రచింప లేదనియు, కొందరు పోతన, శ్రీనాథులు సమకాలికులుగాని; బావ మరదులుగాని కారనియును వాదింపుచున్నారు.

"ఉ. కాటుక కంటినీరు చను ♦ కట్టుపయిం బడనేల యేడ్చెదో;
కైటభదైత్య మర్దనుని ♦ గాదిలి కోడలరో మదంబరో
హాటక గర్భురాణి నిను ♦ నాకటికిం గొనిపోయి యల్లఁ, క
ర్ణాటకిరాతకీచకులఁ ♦ కమ్మ త్రిశుద్ధిగ నమ్మ భారతీ"

భాగవత మహాగ్రంథమును తన కంకిత మీయవలయునని కర్ణా టక ప్రభువగు రావుసింగమహీపాలుఁడు, పోతనామాత్యుని బలవంత పెట్టఁగా, సరస్వతీదేవి పోతరాజు పూరింట ప్రత్యక్షమైన సందర్భమున పోతరాజు చెప్పినదీ పద్యము—

"సర్వజ్ఞ సింగయ ♦ నమ్మవరుండది తన
కిమ్మని వేడిన ♦ నీయకున్న" (అప్పకవీయము)
అప్పకవి పైవిషయమును తెలియజేసియున్నాఁడు.

శ్రీనాథమహాకవి, కర్ణాటప్రభువగు "రావుసింగమహీపాలుని" గూర్చి చెప్పిన పద్యములు—

"సీ. దీనారటంకాల ♦ తీర్థమాడించితి
దక్షిణాధీశు, ము ♦ త్యాలశాల
పలుకుతోడయి కాంధ్ర ♦ భాషామహాకావ్య
నైషధగ్రంథ సం ♦ దర్భమునను
బగులఁగొట్టించి, తు ♦ ద్భటవివాదప్రౌఢి
గాడడిండిమభట్టు ♦ కంచుఢక్క
చంద్రభూషణక్రియా ♦ శక్తిరాయలయొద్ద
బాదుకొల్పితి సార్వ ♦ భౌమబిరుదు

తే. యెటుల మెప్పింతువో నన్ను ♦ నింకమీఁద
రావుసింగమహీపాలు ♦ ధీవిశాలు
నిండుకొలువున నెలకొని ♦ యుండినీవు
సరస సద్గుణనికురంబ ♦ శారదాంబ.

క. సర్వజ్ఞ నామధేయము, శర్వునకే, రావుసింగ ♦ జనపాలునకే
యుర్విం జెల్లును, దక్కొరు, సర్వజ్ఞుండనుటకుక్క ♦ సామజమనుటే''

ఉ. తక్కక రావుసింగవసు ♦ ధాధిపుఁ డర్థులకిచ్చుచున్న చో,

ఈ పద్యములలో శ్రీనాథుఁడు కర్ణాటక ప్రభువగు "రావు సింగ మహీపాలుని" ప్రశస్తి తెచ్చియున్నాఁడు. పోతరాజ యీా మహీపాలునకే భాగవత మంకితమీయ నిరాకరించినాఁడు. శ్రీనాథుఁడు పెదకోమటి వేమారెడ్డి ఆస్థానకవి. కావున, వీరు సమకాలికులేగదా! అట్టితరి పోతరాజు గురువగు సోమశేఖరుఁడు వేమనకు గురువగుటకు సందియము లేదు - కావున, పోతన వేమనలు ఒకగురువరుని శిష్యులే—

వేమన్న రాజకుటుంబ సన్యాసియై, దిగంబరియైయుండి తేట తెల్లములగు పరమ వేదాంతభావములు - వేదాంగసారములు, బోధించుటచే పామరులుకూడ వేదాంత భావములు గ్రహింపవలెనని యనేకు లాతనికి శిష్యులైరి. సంసారలంపటులగు వారెల్లరును వేమన్నను బూజించుచుండువారు. వేమనకాలమునందు వేదాంతగురువు లుండిరేకాని; వారు ప్రజలను మోసగించుటచే, వేమన్న అట్టి దాంభికుల మాయలను ఖండించి పద్యము లనేకములుఁ జెప్పుటచే వేమన్న బోధలు పామరుల కమృతప్రాయములైనవి. కాకులను పితృదేవతలని భావించి పిండములుబెట్టు ఓ ప్రజావంచకులారా! యని సంబోధించిన వేమనార్యుని పలుకులందలి సత్య జ్ఞానములు, తెలిసిన బ్రాహ్మణు

లకును, పామరులకును యాదరణపాత్రములైనవి. వేమన్న ఎంతకఠిన ముగ బలికినను, బ్రాహ్మణులుకాని; వైష్ణవులుకాని; శైవులుకాని వేమన్న సిద్ధాంతములందలి వేదాంతము - యుపనిషత్సారమును సులభముగ విమర్శింపలేకపోయిరి. పామరులెరుంగని గీతాశాస్త్రము బోధించుట కారంభించెను. బ్రాహ్మణులీ వేమన్నకు సాయపడలేదు- కాని; మొండిధైర్యముచే వేమన్న బ్రాహ్మణులను బ్రాధేయపడ లేదు - భయపడలేదు- తాఁజెప్పఁదలచినదానిని, నిర్మొగమాటముగా, సూటిగా, తేటతెల్లముగా బాహాటముగా వచియించినాఁడు.

వేమన్న కూటబ్రాహ్మణులనే గర్హించెనుగాని, బ్రాహ్మణుని పైగల యసూయచే గర్హించలేదు. వేమన్నజ్ఞాని, తనవలెనే యందరు జ్ఞానులుగ నుండవలయుననియెడి కోరికగలవాఁడగుటచే, నట్లుగర్హించి యుండును. బ్రాహ్మణుని ఘనతనెట్లు సత్యముకొరకు నిందించెనో; పంచముని ఘనతనంత గొప్పగ గౌరవించినాఁడు. ఇదియే వేమన్న యందలి గొప్పతనము. పూర్వకవులగు ఎడపాటి-ఎఱ్ఱాప్రగడ-తురగా రామకవి - పింగళి ఎల్లనార్యుఁడు మొదలగువార లనేకులు వేమన్నను స్తుతించి నమస్కరించి గౌరవించియున్నారు. వీరు మువ్వురును బ్రాహ్మణులైనను వీరి సోదరభావము మెచ్చదగియుండును.

వేమన్న శిష్యుఁడనదగిన కటారపల్లె వేమన - ఏగంటివారు - (పోతులూరి వీరబ్రహ్మము) - సదానందయోగి మున్నగువారందరును వేమన్నయోగి మతప్రచారమునే యనుసరించియుండిరి. వేమన్న దిగంబరధారియై వెఱ్ఱివానివలె దేశదేశములు దిరుగుచు వారివెంట వచ్చు శిష్యులువేయు ప్రశ్నలకుఁ బద్యరూపముననే సమాధానమిచ్చు చుండు వేదాంతిగనుండెను. తనకు యవసరము గలిగినప్పుడెల్లను పద్య ములఁ జెప్పుచుండెను. వానిని శిష్యులు వేదభాగములవలె జ్ఞాపక ముంచుకొని వ్రాసికొనుచుండువారు - క్రొత్తవారికి వేమన్న మత

మును బోధించుటకు నిదివరకుఁ జెప్పబడిన ప్రాతపద్యములను శిష్యులు గ్రంథముగ గూర్చుచుండిరి. వేమన అప్పుడప్పుడాయా గ్రామము లందు చెప్పిన పద్యములు కొన్ని గ్రంథరూపమున లేనివిగనుండెను.

వేమన్న హేమకారవిద్య నెరిఁగిన యోగియనెడివాదు. కం బట్టి పామరు లీతనికడకు గుంపులు గుంపులుగ జేరుచుండ వేమన్న వారికి జ్ఞాన వైరాగ్య బీజములను సులభమగు మాటలతోఁ జిన్న చిన్న పద్యములు, పాటలను జెప్పుచుండువాఁడు. వేమన్నకు హేమ కార్యవిద్యయందపరిమితమైన నమ్మకమున్నదని శ్రీవంగూరి సుబ్బా రావుగా రంగీకరించిరి. అభిరామయ్య కథనుదీసికొని సంవత్సరములో బంగారు యోగమును సాధించుటకు ప్రబలయత్నము చేసినట్లు సందే హింప వీలున్నదని యంగీకరించిరి.

"ఉప్పు చింతపండు లూరిలోనుండఁగాఁ
గలువ దేలవచ్చెఁ గాఁపులార
తాళకంబెఱుఁగరో తగరంబు నెఱుఁగరో॥
విశ్వదాభిరామ వినుర వేమా"

"ఉప్పుకెముడు పాలు నూర నేయుండంగ
గలవు కలవటంద్రు కాఁపులార
నత్తు పొత్తుజేసి సాధించిచూడక॥ వి॥"

"కాటికల్లుఁ దెచ్చి తాళకంబునువండి
కూటికింతయేల గురుతుమీద
కాటిమహినివండి కడతేరలేఁడయా॥ విశ్వ॥"

"తాళకంబు దెచ్చి కాటికమ్మరసాన
వండు నిపుణ తెలుఁగ వెండియగును
కల్లగాదు నిజము కరకంతటనీయాన॥ విశ్వ॥"

"నిమ్మపండుపుట్టె నిజమైనరసముండె
హేమమునకు నేడ్తురేల ప్రజలు
సత్తు పొత్తుఁజేసి సాధింపలేరొకో॥ విశ్వ॥"

"పరమున సుఖయింప బ్రహ్మవిద్య
ఇహమున సుఖయింప హేమతారకవిద్య
కడమ విద్యలెల్ల గల్లమాధులకేరా॥ విశ్వ॥"

"ఇంగిలీకమహిమ హేమింపనేరక
చిత్రపటము వ్రాసి చెలఁచినారు
బొంతజెముడుపాలఁ బొంగించనేరరు॥ విశ్వ॥"

పైన వివరించిన యోగములను అనేకులు ప్రయత్నించి విఫలులైరి. చింత నిప్పుల బూడిదతో బంగారమగునని, తాళకమురంతు - పాదరసము, రాగి, యిట్టి పదార్థములతో హేమాక్షి మున్నగునవి మిళితమొనర్చిన బంగారమగునని నమ్ముచుండిరి.

యిట్టి యోగములు సనారీవిశ్వేశ్వర సంవాదమందును, ఆయుర్వేదమందును గాననగును.

ఇప్పటి పాశ్చాత్యులలో రసవాద శాస్త్రజ్ఞులు బంగారము చేయుట కనేకులు ప్రయత్నించి యీక్రింది యోగములను గనిపెట్టి యున్నారు. నియ్యది అసలు బంగారము కాకున్నను బంగారముతో సమానమగు పదార్థము సిద్ధమగును.

(1) యోగము:—800 భాగములు రాగి - 28 భాగములు ప్లాటినము - 20 భాగములు, టంగస్టిక్ ద్రావకము; మూతవేసిన మూసలోఁ గలిపి కరుగవలెను. కరిగిన పిమ్మట ఆల్కలైన్ నీళ్ళలోనికిఁ బోసిన తరువాత 170 భాగములు నిజమైన బంగారముతోఁ గలుపవలెను. ఈ బంగారు ఉడుకుచున్న శంఖద్రావకముకూడ దీనిని నల్లఁ బఱుపలేదు.

(2) యోగము :— వెండి 2.48 భాగములు ; ప్లాటినం 32.02 భాగములు; రాఁగి 65 50 భాగములు - మొత్తము నూరు భాగములు కలిపి కరుగవలెను. ఉడుకుచున్న శంఖద్రావకమైనను దీనిని ఛేదించలేదు.

(3) యోగము :—చేతబంగారము :—రాగి 16 భాగములు; ప్లాటినము 7 భాగములు; జింక్ 1 భాగము; కలిపి కరుగవలెను. ఇది 16 కారట్లు అనఁగా పదహారువన్నె బంగారుతో సమముగ నుండును. చాల బలమగు నైట్రికాసిడు ద్రావకమైనను దీనిసేమియుఁ జేయలేదు.

వేమన్న హేమకారవిద్య తెలిసినను తెలియకున్నను ఆకాల మందట్టి విశ్వాసముండెను. వేమన్నకు హేమకారవిద్య తెలియకుండ నుండలేదు. వేమన్న రసవాదశాస్త్ర మెట్టిదైనను విశ్వాసమున్నట్లు గ్రహింపవలెను. "ఱాళ్ళయందు దేవుఁడులేడు - శరీరసంసారములు మాయలని, కాంతా కనకములు కల్ల కాంతులని త్యజించి లోకమున కుపదేశించ గలిగిన వేమన్నకసలు రసవాదము లభించెనా? యను సందేహము. ఆకాలమందు ప్రభువులు-ప్రజలు-పండితపామరులు" పరుసవేది కలదనియు బంగారును చేయుటకు సిద్ధులకు సాధ్యమనియు సంపూర్ణముగ విశ్వసించువారు గలరు. 1 మందాన భైరము 2 రస గంగాధరము 3 రసేంద్రచింతామణి 4 రసరత్న సముచ్చయము మొదలగు మన ప్రాచీనగ్రంథములు పరికించినచో "హేమకారక విద్యయొక్క సూత్రములు గుర్తింపవచ్చును.

వేమన్న వైద్యశాస్త్రమందు ప్రజ్ఞ గలవాఁడని యీక్రింది పద్యములు ఋజువు చేయుచున్నవి.

"ఉక్కుచూర్ణముఁ దిననుడుగును గష్టమ్ము
ఉక్కుచూర్ణముఁదిన నుడుగ క్షయము

నుక్కు చూర్ణముఁదిన నుడుగును గర్మముల్ ॥విశ్వ॥"
"ఉక్కు దిన్నవాఁడె యుర్విపై సిద్ధుండు
ఉక్కుఁదిన్నవాఁడె యోండుజగతి
ఉక్కుసుధకు మీరు నెక్కుడు కల్పంబు ॥విశ్వ॥"
ఉక్కు రసముఁ జేర్చి యుదుటుగ సిందూర
హారిదళముల చేర హాతము చేయఁ
గరస వాదమదియె ధరఁ జేయ లేరది ॥విశ్వ॥"
"ఉక్కు శుద్ధిచేసి యుంచి తినెడువాఁడు
ఉక్కు దిటవు వలెనె యుండు జగతి
ఉక్కు చూర్ణముఁ దినుట గొప్పగు కల్పంబు ॥విశ్వ॥"

రసవాద మందుగాని, వైద్యమందుగాని వేమన ప్రతిభను జూడగోరువారు ఓ - లై - యందుగల వ్రాత ప్రతులను జూచుకొన్న యనేక విషయములు గోచరించును.

వేమన్నకు యోగమార్గోపదేశము గావించిన గురువు 'లంబికా శివయోగి'. ఆ యోగాభ్యాసము చేతనే వేమన్న సిద్ధుండాయెను. ఈశ్వరుఁ డొక్కడే యని యాతని నెఱుంగుటకు తన మనస్సును నెమ్మది పరచు కొని వాని నియమములను మాత్రము శాశ్వతముగ నాచరింపుఁడని సర్వమత సారములను శిష్యుల కుపదేశించెను. ఈతని శిష్యపరంపర వారెంతవరకు ఆచరణయందుంచిరో ప్రజలు యోచించుకొనవలెను. ఏదియెట్లున్నను వేమన్న అన్ని విధముల చేతను లోకవ్యవహారములకు విరోధముగానే సంచరించినాఁడు. తన యుద్దేశ్య మెంతమంచిదైనను, గొప్పదైనను వానికిఁ దగిన బాహ్యస్వరూపము లేనిదే మానవులందు మర్యాదకలుగదు. దేవుఁడున్నాఁడని నమ్మకముగలవారు దేవునకు పూజోత్సవాదులు నడుపుచుందురు. ఆధ్యాత్మికముగ విలువయున్నను లేకపోయినను భౌతిక లోకమున జీవించుట కష్టము.

వేమన్న నేయే దేశముల తిరిగెనో; స్పష్టముగఁ జెప్పలేము. అనేక ప్రదేశములందు వేమన పటములు పూజించుచుండిరి. కొన్ని ప్రదేశములందు మందిరములుఁగూడ గలవు. వేమన్నవంటివారు కొంద రిటీవల బయలుదేరి వారు కొన్ని పద్యములను రచించిరి. కాని అసలు వేమన్నవంటిభావ ఖచితమైన అభిప్రాయములు - శాశ్వతకీర్తి గల భావములు, అనుభవసిద్ధములగు నీతి, ప్రజ లనుసరింపఁదగు నైతిక విజ్ఞానము, భాషయొక్క పోకడలు చిన్నచిన్న పదములతో పెద్ద పెద్ద భావములు కూర్చుటలో వేమన్నకు స్వాభావికముగ గలిగినవే గాని తెచ్చిపెట్టుకొను పదజాలము లేవియు గానరాకుండును. వేమన్నపద్యములకువలె చెప్పవలయునని యనేకులు ప్రయత్నించిరిగాని, యవి అనుకరణములేయని సులభముగ తెలిసికొనవచ్చును - అట్టివారినింగూర్చి ముందుప్రకరణమున వివరింపబడును.

"వేమన్న చరిత్రము"—ఇది ద్విపదకావ్యము. వేమనశిష్యులు రచియించిరి. అముద్రితగ్రంథము, వేమన్న శిష్యులలో కొందరు పద్యము లల్లువారును గలరు. కాని వేమన్న పరిభాషమాత్ర మెవ్వరికిని సాధ్యపడలేదు - అందుచే వేమన్నకు బ్రహ్మయొసంగిన కవితామాధుర్యము స్వతసిద్ధమైనదని యెల్లరును బల్కుచుండిరి. వేమన్న కనేక విషయములందు ప్రజ్ఞ, యనుభవముగలదు. శైలినిగూర్చి విమర్శకదృష్టితో బరీక్షగా చూచినవారికిఁ వేమన్న నే యను సంకల్పము దోపక మానదు. వేమన్న జాతికుల మతభేదముల కతీతుఁడై వానిని గర్హించెనను భావములు వేమన్న జీవితచరిత్ర తెలుసుకొను వారికి బోధ్యమగును. వేమన్న చెప్పు నీతులు నిశ్చయముగ లోకమునకు బోధించు ధైర్యసాహసములు, అతీంద్రియములగు, తత్త్వసాధనములు యనుభవ పూర్వకముగ సాధించెను. వేమన్నకు, ప్రపంచవ్యవహారములందలి సూక్ష్మదృష్టి, మూఢాచారములందలి యవినీతినిగూర్చి

నట్లు హాస్యముగఁ గొట్టినట్లు స్వార్థరహితముగ జెప్పెనేగాని, స్వార్థపరత్వముగ నాతఁ డుపయోగింపలేదు. ఇట్టి మేధాశక్తితో చెప్పగల వారాంధ్రులలో వేమన్న కుమించినవారు ప్రబంధకవులందైనను గానరారు. రెండువేల యేండ్లకు పూర్వముండిన సంస్కృతవాఙ్మయములో నుండు శబ్దార్థభావము లున్నవి యున్నట్లు ఆంధ్రీకరించువారరుదు. వేమన్న కువలె మతబోధ చేయు మతబోధకు లెవ్వరును గానరాకుండుట యొక విచిత్రము. సుప్రసిద్ధ మతస్థాపకు లెవ్వరును ఆంధ్రదేశమున బోధకులుగ ప్రచారము గావించిన వారెవ్వరును గానరారు. ఇట్టి విషయములందు యనేక ప్రదేశములు తిరిగి మతపుగుంపులను తయారు జేసినవారిలో బుద్ధుడొకఁడు మాత్రమే మనకు గోచరించుచున్నాఁడు. కొంతకాలమునకు శంకరాచార్యులు మలయాళదేశమందు జన్మించి యనేక ప్రదేశములు సంచరించి అద్వైతమతప్రచారము గావించుచు వైదికమతము నుపదేశించుచు యచ్చటచ్చట మతపీఠములను స్థాపించెను.

కొంతకాలమునకు అరవదేశమందు జన్మించిన రామానుజాచార్యులు, ఈతండును భరతఖండమందంతటను సంచరించి విశిష్టాద్వైత మతమును నెలకొల్పి మఠములనుగూడ స్థాపించెను. ఈతఁ డాంధ్రదేశమందు సంచారము చేయులేదు. ఈతనిని ఆంధ్రులు భ[illegible]పెట్టుట చేతను జన్మస్థానమగు కన్నడదేశమునకు పారిపోయెను. శుద్ధకర్ణాటకుఁడగు ఆనంద తీర్థాచార్యులు ద్వైతమతవ్యాప్తికి పాటుబడెను. నింబార్కాచార్యును - వల్లభాచార్యులుగూడ ఆంధ్రులేయైనను వారును ఆంధ్రదేశమున వారి మతవ్యాప్తి సాగినదికాదు. వీరికి స్వదేశము స్వజాతి పనికిరాదయ్యెను - ఆంధ్రుడైన బసవేశ్వరుఁడు యసత్య మత ప్రచారముగావించి యాతఁడు తన మతవ్యాప్తిని కన్నడభాషయందే సాగించెను. అందుచే కన్నడ వీరశైవులకు బసవేశ్వరునియందభిమానము మెండు. వివేకానందుఁడు - రామతీర్థస్వామి మున్నగు

వారలెన్ని ఉపన్యాసములిచ్చినను, రాజకీయవిప్లవములచే శాంతి ననుభవించినవారగుటచే పౌరలౌకిక తత్త్వవిషయములు విమర్శించు ప్రతిభ లేకుండెను. వీరశైవమతము, రామానుజమతము ఆంధ్రదేశమున కొంతవరకు నిల్చినవి. కాని తత్త్వవిచారమతమునందు బ్రాహ్మణులు అద్వైతులగుటచే శాంకరమతమం దభిమానులై యుండిరి.

వేమన్న తనకుఁ దోచినతత్త్వమును నిర్భయముగ ప్రజలకు బోధించి యందందు మతములను స్థాపించి తన మతమందు నమ్మిక గలవారిని కొందరను తయారుజేసిన వారిలో ముఖ్యుఁడు. ఈతఁడు యోగసాధనయు చేయుందలి యదార్థ సాధనను గ్రహించి తానను భవించి తనదేశస్థులపట్లాచరింప జేయవలెనని యుదారాశయముచే బోధించుట కుపక్రమించినాఁడు. అందుచేతనే యీాతని బోధలందు జీవము నిలచి యున్నది. ప్రాచీనులలో గణపతిదేవుఁడు శివయోగసారమును పండిత రంజకముగ రచించెను. ఇటులనే భక్తి ప్రధానముగనెంచి వైష్ణవమతమును వ్యాప్తికిం దెచ్చిన రామదాసు-త్యాగరాజు - తాళ్ళపాకవారు శృంగారరస ప్రధానమగు కీర్తనలచే విష్ణుభక్తిని వ్యాప్తికిం దెచ్చిరి. కాని వేమన్నకున్నంత విశేషకీర్తి వీరలకు లేదు.

త్యాగరాజు కీర్తనలలో భక్తియున్నను వారిపాండిత్యము భక్తిని గప్పియుండెను. పల్లవి దాఁటులు జాదపుటెత్తులుగ ననిపించునే గాని ప్రాయికముగ భక్తిని ప్రకటింతమను నాశగానరాదు. క్షేత్రయ పదములందు శృంగారమూల భూతమగుభక్తి యణగియుండి వినువారికి పచ్చిపచ్చిమాటలు తటాలున తలకెక్కును. ఇఁక రామదాసు పాటలందు రచనలేదు. ఇవి రచ్చభజనలకును తగునే కాని యందు కావ్యశక్తి శూన్యము - ఒక్కొక్క కీర్తనయందు భక్తియున్నను భావము శూన్యమై యుండెను. వేమన్న పద్యములట్టివిగాక, చిటికలో ముగింపగల జాను తెనుఁగు పదములు - ఇవి బిడియము, సందేహము

లేనివి. అందుచే సామాన్యుల కందరికి వీనియందు భక్తి నమ్మకము జనించినది.

వీరేశలింగం పంతులుగారు వేమన్నను కవిగా బరిగణింపలేదు. నిఘంటుకారులును, వ్యాకరణ శాస్త్రజ్ఞులును యేమనుకొన్నను, ఆంధ్రావనియందు వేమన్న బోధలు తెలుఁగువారి హృదయములందు నాటుకొనిపోయినవి. ఇతని పద్యములందు కవితానైపుణ్యమే ముఖ్య కారణము - వేమన్న తప్పులనెంచి వ్రాయువారిలో నసమానుఁడు తప్పునకు తగిన సమాధానములు విడనాడి వ్రాయువ్రాతలు నిరర్థకములు - రోగికి దేవతాభక్తి, కాసులేనివాఁడు బ్రహ్మచారియను భావములు ప్రకృతిసిద్ధములు - అనుభవ వేద్యములు - నిట్టిపోలికలను జూపుటయందు వేమన్నకు మించినవారు లేరనియే చెప్పవచ్చును. ఇట్టివిషయము లెంతవ్రాసినను తనివితీరదు. ముందు వేమన్న పోలికల ననుసరించిన వారుగలరు. వారినిగూర్చి చర్చింతము.

## వేమన గ్రంథరచన—అసలుగ్రంథము

శ్రీవేమనయోగి అనేక గ్రంథములు వ్రాయలేదు. అనేక భావములుగల పద్యములు వేలాదిగ రచియించినాఁడు అది ఒకేగ్రంథము. కాని; దీనికి అచ్చులేని వ్రాతప్రతులు, అచ్చుప్రతులుమాత్రము వందలాదిగలవు. ప్రతిగ్రంథ విక్రయశాలవారును యేదోయొక పేరున వేమనపద్యము లచ్చువేయించియేయున్నారు. ఒకే ముద్రాక్షరశాలలో అచ్చయిన ప్రతులకు "టైటిలు" పేజీమాత్రముమార్చి కావలసిన "పుస్తకప్రకాశకుల" పేరుతో అచ్చొత్తించినవియును గలవు. ఎన్ని పుస్తకములు ముద్రించియున్నను, మక్కీకిమక్కీగా ముద్రించినవే యెక్కువగానున్నవి. అసలు మనము గణింపదగిన గ్రంథములు; 1 రాయవరపు పూర్ణాచార్యులుగారి ప్రతి, 2 వావిళ్ళవారి ప్రతి, 3 బ్రౌనుదొరగారి ప్రతి, 4 పమ్మి త్యాగరాయశెట్టిగారి 4 ప్రతులు 5 కో. లక్ష్మణమొదలియారిగారి ప్రతి, 6 వెస్టువార్డు అండ్

కంపెనివారి ప్రతి 7 సిరికి అప్పలస్వామిగారి ప్రతి, ఇవే అచ్చు ప్రతులలో గణింపఁదగినవి; ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారమునందు 52 తాళపత్రగ్రంథములును ఇందులో రాయవరపువారి ప్రతిలో 4035 పద్యము లున్నవి. సాధారణముగా యీప్రతిలోని పద్యములే అన్నిటి యందును గలవు. ఇందులో లేనివి వావిళ్ళవారి ప్రతిలో సుమారు ఒక వంద పద్యములును, త్యాగరాయశెట్టిగారి వేదాంత సిద్ధాంతములో 125 పద్యములును, లక్ష్మణమొదలియారిగారి ప్రతిలో 50 పద్యములును, వెస్టువార్డువారి ప్రతిలో 50 పద్యములును అదనముగా గలవు. యీప్రతు లన్నిటిని సమీకరించి, ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారమునందలి 52 వ్రాత ప్రతులను సమీకరించినచో సుమారు 5 వేల పద్యములుండును. 6 వాక్యములు "వేమనవాక్యములు" అను పేరున ఒక గ్రంథ మచ్చొత్తింపఁబడినది. ఈప్రతి రాజమహేంద్రవరములో గౌతమీ గ్రంథాలయమునందు గలదు.

## పద్యచరణములు

వేమన పద్యములలో ఒక విచిత్రముగలదు. కొన్ని పద్య పాదములు అనేకపద్యముల కతుకవచ్చును. ఒకేభావమును వివిధ పదజాలములతో చెప్పబడియున్నవి. ఒకేవిధ పదజాలముతో అనేక విధభావములుగల పద్యములున్నవి. ఒకేపద్యములో అనేక పాఠాంతరములున్నవి. ఈమార్పునకు కారణమేమి? వారి వారి అభిమతముల ననుసరించి కొందరును; విన్నది విన్నట్లు కొందరును, స్వంత కవిత్వము జొన్పినవారు కొందరును, ఒకవిధముగావిని అలక్ష్యముగా కొందరును, అసమర్థతచేత కొఁదరును వేమన పద్యములను వ్రాసియున్నారు. అందుచేత యిన్ని మార్పులు, ఇన్నిపద్యములు ఏర్పడినవి. ఇందులో (1) బ్రౌనుదొరగారి ప్రతి (2) వావిళ్లవారి ప్రతి (3) సిరికి అప్పలస్వామిగారి వేమన నీతిపద్యరత్నావళి, యీ మూఁడు ప్రతులు మాత్రము చాలవరకు సవరించి సమీకరించినవి.

## పొరపాట్లు

వేమన పద్యములు పొరపాటుగా వ్రాసిన వారివిధములు వినుడు.

ఇహమునందుసుఖము ♦ ఇంపారకుండిన
పరమునందునెట్లు ♦ పడయవచ్చు
మొదటలేనిచేవ ♦ తుదనెట్లు కల్గురా॥ వి॥

ఈ పద్యములోని "చేవ" పదమును "చావ" అని వ్రాసినారు. అదిచూచి వ్యాకరణపండితుఁడు "చావ" అని దిద్ది దంత్యముగా నుచ్చరించి "చావు" అని నిర్ణయించెను. వేదాంత సిద్ధాంతములో 192 పద్యముగానున్న దీనికి విపరీతపు వ్యాఖ్యానము చేసియున్నారు. ఇంకా కొందరు 'వ' కారమును 'త' కారముగా చదువుకొని 'చేత' నిర్ణయించిరి. కొందరు 'సుఖము' అని దిద్దివైచిరి. ఒందరు వారుఁ చేఁత, చేవ, సుఖము, అని మూఁడింటిని తీసుకొని మూఁడు పద్యము లేర్చినారు.

పాఠాంతరము లనేకములు గలవు.

(1) మనమునఁ జేసిన ♦ మైనపుజెడ్డి
ప్రణతమునై దగు ♦ రావులదొడ్డి
యనువుగఁ జేసెను ♦ నందలనొడ్డి
వితతముఁగాఁగను ♦ వేమనరెడ్డి.

(2) ఇనుమునఁ జేసిన ♦ మైనపుకడ్డి
ఇంటివెనుక ♦ నట్టావులదొడ్డి
అవిటికి మేపిన ♦ కుందురుకడ్డి
విప్పిచెప్పరా ♦ వేమారెడ్డి.

ఇతర గ్రంథములందలి పద్యములు వేమన శతకములో కొన్ని చేర్చినారు.

"వాసన లేనిపూవు, బుధవర్గము లేనిపురంబు భక్తివి
శ్వాసము లేనిభార్య, గుణవంతుఁడుగాని కుమారుఁడుఁ సదా-

భ్యాసములేనివిద్య, పరిహాసప్రసంగములేని వాక్యముల్
గ్రాసములేని కొల్వు కొలగానివి పెమ్మయసింగ దీమణీ"

ఈ పద్యములో చతుర్థపాదము "గ్రాసములేని ప్రాపుకొల గాదయు భూమిని వెత్తివేమనా" అని మార్చినారు. యిట్టివనేక మార్పు పద్యములున్నవి.

టీకలు, వ్యాఖ్యానములతో ఎవరికితోచినట్లు వారు వ్రాసినారు తమ భావానుకూలముగా మూలమును దిద్దినారు. అసలు వేమన భావము ననుసరించిన పుణ్యాత్ములు చాలతక్కువమంది.

## పద్యమకుట పరమార్థము

మకుటములు-అనేకవిధములుగానున్నవి. (1) విశ్వదాభిరామ, (2) విశ్వతాభిరామ, (3) విశ్వధాభి, (4) విశ్వతోభి, (5) విమల సుగుణరామ వినురవేమ అని వాడినారు విశ్వదాభిరామ వినరవేమ, ఇదే యెక్కువమంది వాడినారు దీని అసలు అర్థమును తెలిసిన వారరుదు—

ఈ మకుటమున కర్థము పలువురు పలువిధములుగా చెప్పు చున్నారు.

1. విశ్వతా—ప్రపంచతత్వము అనఁగా నందఱు దానై యుండుట. దానిచే నభిరాముఁడు—(శ్రీరాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ గారు)

2. విశ్వ = సమస్తమును (జ్ఞానమున్నిటికంటె గొప్పది) ద = ఇచ్చుట (చేత) అభిరాముఁడు = మనోజ్ఞుఁడు(అగు) వేమా = వేమన్నా (శ్రీ ఆచంట సాంఖ్యాయన శర్మగారు)

3. విశ్వద = వేశ్యపేరు (వేమన్నయుంపుడుకత్తె) దానికి-అభి రాముఁడు = ఇష్టుఁడు, ప్రియుఁడు (అగు) వేమా = వేమన్నా (శ్రీ పురాణపండామల్లయ్యశాస్త్రిగారు)

4. విశ్వ=సృష్టిని (లోకమును) ద=ఖండించువాఁడు (అనఁగా లయకారుఁడు) శివుఁడు (అతనికి) అభిరామ=భక్తుఁడు (అగు) వేమా=వేమన్నా (శ్రీ భానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు)

5. విశ్వ = సమస్తమును, దా = యిచ్చునట్టి, అభిరామ = దేవునకు యిష్టమైనవాఁడా, (కోరిన కోరికల నిచ్చువాఁడా) (మనోహరుఁడవైనవాఁడా) వేమా = వేమన్నా, వినర = ఆలకింపరా!

(ఇది నా యుద్దేశము)

ఈ మకుటార్థమును కొందరు రెడ్డిరాజునుగూర్చి చెప్పెననియు, కొందరు అభిరామయ్యనుగూర్చి చెప్పెననియు, కొందరు గురువు పేరును యితని పేరును గలిసి శాశ్వతముగా నుండవలెనని చేర్చెననియు, కొందరు తన యుంపుఁడుకత్తెను సంబోధించి చెప్పెననియు, పలువురు పలువిధములుగా వ్రాసియున్నారు—తన పేరును గురువు పేరును శాశ్వతముగా నుండునట్లు చెప్పెననియే నే నూహించుచున్నాను. కొన్ని పద్యములకు మకుటములు లేవు.

అక్కడక్కడ పద్యపువడక గల వచనము లున్నవి. వీనిని వాక్యములందురు. ఇందలి ముఖ్యభావములు యోగ సాంఖ్య తత్త్వజ్ఞానములు. ఈ వాక్యములలో కొన్ని పొరపాట్లు గలవు. "లంబికా శివయోగి", కి బదులు "అంబికాశివయోగి" అని యున్నది.

లంబికాశివయోగి వేమన గురువు. ఈయన హఠయోగి, లంబిక యనునది "లంబికా" శబ్దభవము. దవడలని యర్థము. దవడలపైగల శిరోరంధ్రములో నాలుకను జొనుపవలెను. తదుపరి భ్రూమధ్యమందలి మెడమ ప్రక్కనుగల చంద్రస్థానము నంటునట్లు చేయవలెను. అప్పుఁడగ్ని జనించును. దానిచే చంద్రస్థానమునుండి కరిగి అమృతము స్రవించును. దానిని త్రాగిన యోగికి, వ్యాధులు, మరణము, ఆకలి, దప్పిక, అలసట, నిద్ర మొదలగునవి యుండనేరవు.

ఈ యోగమునే "లంబికా యోగ" మనియు, "ఖేచరీముద్ర" యనియు చెప్పుదురు. ఈ యోగాభ్యాసకుఁడు నాలుకను పొడవగునట్లు చేసికొనవలెను.

"ఆ. ఖేచరీముద్రకు ♦ కేలెఱుంగఁగ లేక
వాదులాడునట్టి ♦ వారినెల్ల
త్రొక్కి నాల్కఁబట్టి ♦ తుదఁ గోయవలయురా॥ వి॥"

అని వేమన్న యీ యోగరీతిని సూచించినాఁడు. చాలవరకు వేమన పద్యములు తేటతెల్లముగనే యుండును. కొన్నిపద్యములు మన కర్థము కాజాలవు. కొన్ని బాహ్యార్థమును, అంతరార్థమును కల్గి యున్నవి.

"ఆ. వేయు విధము లరయ ♦ వేమనపద్యంబు
లర్థమిచ్చు వాని ♦ నరసిఁజూడఁ
జూడఁ జూడఁ గలుగు ♦ చోద్యపు జ్ఞానంబు॥ వి॥"

తన పద్యము లనేకార్థములిచ్చునని తానే వచియించినాఁడు. *కొన్ని అంతరార్థపద్యము లున్నవి.

"ఆ. కాయమీఁద ప్రాను ♦ ఘనముగా నుండును
ప్రానుమీఁద తీఁగ ♦ వలయుచుండు
తీఁగమీఁద ప్రేళ్లు ♦ త్రిపుర తాండవమాడు॥ వి॥"

"ఆ. కృష్ణపర్వమందు ♦ కృత్తికలైదుండు
కృత్తులైదు పట్టి ♦ కృష్ణ ప్రింగె
వెలయు కృష్ణలైదు ♦ వేమన ప్రింగెరా॥ వి॥"

---

*ఈ వివిధార్థముల పద్యములకు, "వేమన పద్య కఠినపదార్థ మంజరి" అను నొక గ్రంథ మచిరకాలముననే రచియించి, సిరికి అప్పలస్వామిగారిచే ప్రచురింప నిశ్చయించితిని.

“క. చరణంబులు పది తోఁకలు
పరగంగ మ్రాఁడుతలలు ♦ బయలను తిరుగున్
స్వరభూమి తల్లడిల్లఁగ
నిరవొందఁగ దీనిఁ దెలియు ♦ మిలలో వేమా!”

ఇట్టి పద్యములు చాలగలవు. *ఇవి కూటవేదాంతమను పేర నంతరార్థబోధకములై యున్నవి. పైకి పొడుపుకు పద్యములవలె కనఁబడుచున్నవి. అంతరార్థము కూటవేదాంతముగను, బాహ్యార్థము చమత్కార పొడుపుడు కథలగను శ్రీవేమనయోగి రచియించినాడు. పాటలు, పాటలవంటి వృత్తములు రచియించినాఁడు. మచ్చునకు ఈ క్రింద చూపుచున్నాను.

“గాలి రాకలు పోకలుండెడి ♦ కాలమే బ్రతుకాయెరా
లీలలోఁ బరమాత్మ నెంచక ♦ లేనిమాయలఁ గంటిరా
చాల నమ్మియు నాత్మకీలును ♦ సాధనంబును గానరా
మేలుగా నిఁక నీవు నీయెడ ♦ మేళగింపర వేమనా!”

“2 వినరా శ్రీవేమనయోగి, యోగి విన్నవించెదను నీకు
వినర బైరాగి॥ విన॥”

“3 వేదాతీతుఁడు ♦ వేమన సుండీ
వేమన మాటలు ♦ వేదము సుండీ
వేదశాస్త్రములు ♦ వాదులు సుండీ
వాదులనోళ్ళు ♦ బూడిదె సుండీ

---

* కూటవేదాంతపద్యములను, “వేమన వేదాంతత్వరణము” అను నొక గ్రంథమును వ్రాసి సిరికి అప్పలస్వామిగారిచే ముద్రింపించ నుద్యుక్తుఁడనై తిని— వివిధార్థపద్యములయొక్కయు, కూట వేదాంత పద్యములయొక్కయు వివరముగా తెలియఁగోరువార లా గ్రంథములను జూడ ప్రార్థితులు.

విసువక చదివితే ♦ విందుకు సుండీ
విన్నవారు మఱి ♦ చెప్పరు సుండీ
చెప్పి యెవ్వరు ♦ సేయరు సుండీ
చేసినవాఁడే ♦ సిద్ధుఁడు సుండీ
జాజర జాజర ♦ జాతర సుండీ
జాజర లీలుఁడు ♦ వేమన సుండీ''

మచ్చున కొక వాక్యము.

"పూర్ణసమాధిలో పూరించి, కుంభించి, రేచించి, పెద్దగాలి వలెనే జరగుచుండు, యేడుకోట్ల వెట్టినాదంబులు గానబడును, మేను చల్లనిగాలి విసరును. గాలిలోపల నుండు గంధర్వనాదంబు, గానపడు వినుబాటలో నుండు. ఎంతైన నడువీధి నాడుచుండు, నాభికి నడుమ వెలుగు, నాభికి చక్కగా నడియింట భయమౌను, బయటనుండు బ్రహ్మ బయులౌను, వేదాంతవేద్యులు వెరగుపడి మరుగుచుందురు. దాని కెగువనె యుండు రాజసకల్యాణమూర్తి, దాని కెగువనెయుండు, తాపసకళమూర్తి - దాని కెగువనె యుండు, నడియింట త్రోవ, అడవుండును దశేంద్రియాల అవతారరూపొకటి - దాని కెగువనెయుండు చుక్కలవలెనె కొంత చంద్రసూర్యుల ప్రభాకరము వెలుగు, దాని కెగువనెయుండు, నవరత్నపుదేహి, దానికెగువనె యుండు తటాకము, దాని కెగువనె యుండు పున్నమబయలు, దాని కెగువనెయుండు నవ రంధ్రముల త్రోవ, తొమ్మిది చాయలతో ఏకాంతమెరుపు, దానికెగు వనెయుండు సప్తద్వీపములు దివ్యమణితేజంబు, తేజంబులలోనుండి తేజ వర్ణచ్ఛాయ వెలుగుచుండు, దాని కెగువనెయుండు దివ్యకాంతి రత్న భూరిమండపము, దానికెగువనెయుండు పగడంపుచాయ, దానికెగువనె యుండు దీపకళికా, దీపంబు వెలుగు ఆణిముత్యంపుసరులు, అడనుండి కురిసె అమృతంపుసోన, అపుడె కురిసె మంచుధారలవంటి సరులు,

దిగును దిగును చుట్టబట్టబయలు నట్టనడుమ కపాలపుత్తె, ఆడవుండును పంచవంటి మేను. కడువ కడుపులో కారణ తనూజ విశ్వదాభిరామ॥ వినుర వేమా.

## కవిత్వ ప్రాభవము

వేమనార్యుని పద్యములు జానుతెలుఁగు తొణకిసలాడుచు చక్కని ఉపమానములతో, ప్రకృతినుండి సరాసరి తీసికొన్న యనుభవములతో "మన స్తత్వములలో, నీతివ ర్తనములో, జీవితవిధానములో, దేశకాల పాత్రోచితములతో, భ క్తి జ్ఞాన వై రాగ్యములలో జాతీయభావములు వెల్లి విరియుచుండును.

మచ్చునకు కొన్ని పద్యములు.

ఆ. ఉప్పు కప్పురంబు ♦ నొక్కపోలికనుండు
చూడఁ జూడ రుచుల ♦ జాడవేరు
పురుషులందుఁ బుణ్య ♦ పురుషులు వేరయా॥ వి॥

### మాతృపాఠము

ఉప్పు కప్పురంబు ♦ వొక్కరీతున నుండు
చెప్పఁ జెప్ప వారి ♦ చెవులు వెట్టి
పురుషయూపొక్కటి ♦ పుణ్యపురుషుఁడు వేరు॥ వి॥

పై పద్యమునందలి సాధర్మ్య మెంతసొగసుగానున్నదో చూడండి

ఆ. గాజుకుప్పెలోన ♦ గడగుచు దీపంబ
దెట్టులుండు జ్ఞాన ♦ మట్టులుండు
తెలిసినట్టివారి ♦ దేహంబులందును॥ వి॥

ప్రకృతి పరిశీలనము నీ యుపమ చాటుచున్నది.

ఆ. నిక్కమైన మంచి ♦ నీల మొక్కటిచాలు
తళుకు బెళుకురాళ్లు ♦ తట్టెడేల
చదువ పద్యమరయ ♦ చాలదా యొకటైన॥ వి॥

ఆ. పనసతొనలకన్న ♦ పంచదారలకన్న
జుంటితేనెకన్న ♦ జున్నుకన్న
చెఱకురసముకన్న ♦ చెలిమాట తీపురా॥ వి॥
ఇది వేమన కవితాస్వరూపము.

## పద్యముల సంఖ్య

శ్రీ వేమనయోగి వ్రాసిన పద్యములను బాగుగా విమర్శించిన చో, ఆయన పద్యసంఖ్య నిర్ణయము చేయవచ్చును.

ఆ. వేయిపద్యముల వి ♦ వేకమైె భక్తితోఁ
బఠనచేసినట్టి ♦ భక్తులకును
బాయకుండు మోక్ష♦పదము లిచ్చేతిరదై॥ వి॥ (వావిళ్ళప్రతి)

ఈ పద్యము, పద్యసంఖ్యగాక, ఫలశ్రుతిగా కనబడుచున్నది. అయినను కొన్ని వేల పద్యములలో కనీసము వేయిపద్యములైనను చదువవలెనని సూచించుచున్నది. ఈక్రింది పద్యములు నిట్టివే.

క. శతసంఖ్య పద్యములను, నే
మతిమంతుఁడు పఠనసేయు ♦ మమతలు దీరఁగా
అతఁడును నాలుగు పదముల
సితికంఠుని పదముఁ జేరు ♦ సిద్ధము వేమా.

పద్యసంఖ్యను సూచించే యీక్రిందిపద్యములను గమనింపుఁడు.

తే. నీతివైరాగ్యభక్తి వి ♦ నీతులకును
ఘాతకులుగాని జ్ఞానసం ♦ కలితులకును
వ్రాలకందని పద్యముల్ ♦ వేలసంఖ్య
చేతనందుగ వేమనఁ ♦ జెప్పె భువిని.

ఎన్నో కొన్ని వేలు పద్యములల్లినట్లు వేమనయే చెప్పినాఁడు.

ఆ. శ్రీకర శివతత్త్వ ♦ శీలుఁడౌ వేమన్న
పదియునైదువేల ♦ పద్యములను
లోకమందుఁ జెప్పె ♦ ప్రాకృతుల్ దరిఁజేర॥ వి॥

(వేదాంత సిద్ధాంతము).

15 వేల పద్యములను తాను వ్రాసినట్లు, వేమనయే వచింపు చున్నాఁడు. అచ్చయిన ప్రతులు, అచ్చుగాని ప్రతులు సమీకరించి నచో 5 వేల పద్యములుండునని నేను వ్రాసియున్నాను. అయితే 15 వేలు పద్యములు రచించినాడఁట, ఇందులో "పదాక్షర భేదము చేత హెచ్చిగిన దేమో! లేక లోకములోని వాడుకనుబట్టి అతిశయముగా చెప్పుట సహజమైన దేమో!"

"ఉదా-జనులు లక్షోపలక్షలు వచ్చారు, డబ్బైసార్లు చెప్పాడు వందలాదిజనం ఉన్నారు" అని వచించుట మన దేశీయ సంప్రదాయమే కదా! ఆ సంప్రదాయమునకు మనయోగి తలయొగ్గెనేమో; ఏమైననుఁ గాని యిప్పటికి 5 వేలు పద్యములగపడుచున్నవి.

1 బందరు ప్రతి, 2 వావిళ్ళవారి ప్రతి, 3 పమ్మివారి ప్రతి, 4 బ్రౌను దొరగారు సంపాదించిన 52 అముద్రిత తాళపత్ర ప్రతులు. పరిశీలించినచో మొత్తము 5 వేలు పద్యములు కాగలవు. కాని; బాగుగా విమర్శించి చూచినచో సుమారు వేయి పద్యములు తీసివేయ వలసివచ్చును. ఎందుచేతననఁగా, కల్పితములు, మారుపాఠములు, మార్పులు, కూర్పులు మిక్కిలిగానున్నవి. కొన్ని పద్యములలో అర్థ భేదములు రూపభేదములులేక ఒకటి పదములు మాత్రము భేదించిన పద్యములును గలవు. వేమన కూర్చుండి పద్యము లల్ల లేదు వ్రాయ లేదు. అప్పటికప్పుడు తోచినభావమును పద్యరూపముగా చెప్పెడి వాఁడు. శిష్యులు జ్ఞాపక ముంచుకొని వ్రాసెడివారు. విషయ మొక్కటేయైనప్పుడు జ్ఞప్తియుండినచో సరే; లేనిచో భావము ననుస

రించి వేరు మాటలతో పద్యము రచించెడివాఁడు. అనేక పద్యము లల్లుటచేత కొన్ని పాదము లితరపద్యములకు చేరనట్లు వచించినాఁడు.

కావున ఇన్ని కారణములచేత నేఁటికి మనకు లభించెడి 5 వేల పద్యములనుండి ఒక వేయి పద్యములు తగ్గింపవచ్చును—యీ తగ్గింపు నకు, అసహాయుఁడను, అసమర్థుడను నగు నేను పూనుకొనుట తలకు మీరినపని.

## కాగల కార్యము

ప్రక్షిప్తములను త్రోసివేసి, శుద్ధమైనదానిని తయారుచేయ వలసివచ్చినచో (1) విమర్శకులు, (2) చరిత్రకారులు, (3) భాషా వేత్తలు, (4) పండితులు ఏకీభవించవలసియున్నది. ఇట్టి ఏకీకరణకు, ప్రభుత్వముగాని; సంస్థలుగాని: పూనికొని వేమన పద్యములను పరిశీలింపఁజేసి 4 వేల పద్యములను సమకూర్చి యేర్చి తీర్చి, దిద్ది "వేమన వేదము" అనునట్లు సర్వశాస్త్ర సంభరితమైన, వేమన విజ్ఞానగ్రంథమును దేశమున కందించి ఆంధ్రభాషామతల్లి కలంకార మును కూర్చెదరుగాక; యని ఆంధ్రులందరు యువ్విళ్ళూరుచున్నారు, నేను మాత్రము చాలకాలమునుండి నాకు లభించిన ముద్రితాముద్రిత గ్రంథములయందలి పద్య, పాట, వాక్యములను అకారాది నియమ ముతో సుమారు 5 వేలు సేకరించియున్నాను. వీటిని నాకు లభించిన విధముగనే, త్వరలో రాజమహేంద్రవరమునందలి-సిరికి అప్పలస్వామి గారు ముద్రింపింతుమని నాకు వాగ్దానము చేసియున్నారు. ఆ మహా భాగ్య మెన్నటికి లభించునో!

## వేమన కవిత్వ సామరస్యము

సామాన్యముగ నొక విషయమునుగూర్చి, తనకు గల్గు భావ ములను, భాషామూలముగా నితరుల మనస్సున కెక్కురీతిని వెలువరి చుటయే కవిత్వమందురు. 1 భావించుట, 2 తనభావము, 3 భావ

మునకు లగిన వస్తువు, 4 దానిని వెల్లడించుభాష, 5 దానిని విని తెలిసికొను సభ్యులు. ఈ యైదింటిని కవిత్వసృష్టి యందలి పంచ భూతములందురు. వీనిలో నేది లేకున్నను కవిత్వము కొలఁగాదు. దీనిని సృష్టించువాఁడు కవిబ్రహ్మ యని చెప్పవచ్చును.

కవిత్వము పరబ్రహ్మమువలె మాయతో నిండిన వస్తువు. ఇది యిట్టిదని భావింపవచ్చును. గాని; చేతికి స్పష్టముగా దొరుకునది మాత్రము కాదు. దీనిని కవితాదేవత యందురు. దీనికి లక్షణములను మహావిద్వాంసు లెందఱో వ్రాసిరి. అనేకులు దీనినల్లుటకు యత్నించిరి. కాని; కవిత్వదేవత యందరిని మాత్రము వరించలేదు. వరించిన కొలదిమాత్రపు కవివర్గములో కొందరిని మహామేరు వెక్కించినది. అట్లు మహామేరు వెక్కిన కవి మన వేమనయోగి.

భావము భాష అన్యోన్యమిళితములు. ఇవి కమ్మచ్చులోని తీగవలె సాగిపోయి, శ్రవణానందకరములై, అనర్గళమైన ధారతో నొగూరునట్లుండెనేని, అది శ్రేష్ఠమైన కవిత్వము - ఇదే మన వేమన కవనము. జాను తెనుఁగుభాషలో జాతీయభావములను తేటతెల్లముగా వచియించినాఁడు. వేమన కవితాశక్తి యప్రతిమానము, అద్వితీయము, తెలుఁగుభాష జీవము, పటుత్వము, మాధుర్యము, ప్రాణశక్తి, లయ వేమనకుఁ బట్టువడినట్లు మరియొకరికిఁ బట్టువడలేదు. కందపద్య మల్లుటలో తిక్కన సోమయాజి, కవిచౌడప్పలు ప్రఖ్యాతిఁ గాంచిరి. సీసపద్యములను శ్రీనాథుఁడు పేర్గన్నాఁడు. అట్లే ఆటవెలదులు వ్రాయుటలో వేమన సాటిలేనిమేటి యని ప్రఖ్యాతి నందినాఁడు. పద్యపు నడకలోను, భావము వెలిబుచ్చుటలోను గణ, యతి, ప్రాస లంచుటలోను వేమన్న ఆంధ్రకవులలో నందివేసినచేయి.

భావము సహజముగ పుట్టినది పుట్టినిల్లు, జాను తెనుఁగులో, తడవుకొనకుండ రెండేసియక్షరముల వాడుకపదముల సర్ధవంతముగ,

అన్వయక్లిష్టత లేకుండ శీ చరణములలో ముచ్చటగా ముగింపుఁ జేసి నాఁడీమహాకవి.

"ఆ. చెప్పులోని రాయి ♦ చెవిలోని జోరీగ
కంటిలోని నలుసు ♦ కాలిముల్లు
యింటిలోని పోరు ♦ యింతంత గాదయా॥ వి॥"

ఎంత తేటతెల్లముగా నున్నదో యీ ఆటవెలఁది! ఇందు బాహ్యార్థమును, అంతరార్థమును నిమిడియున్నవి.

వేమన సర్వవిషయములఁగూర్చి కవిత్వము చెప్పినాఁడు. ఈతని కవిత్వమందలి అసాధారణగుణములలో ముఖ్యమైనది భావములతీవ్రత. అవి యంత తీవ్రముగా నుండుటకు కారణము! ఆ భావము లాతనివే కాని యితరులని కాకపోవుటయు, యదార్థవాది యగుటకును, సర్వ స్వతంత్రుఁ డగుటయు హేతువై యున్నది. భావము సహజమైనప్పుడు భాష కొకవిధమైన బిగువును బలమును గలుగును. భావదార్ఢ్యము లేని భాషలో ధారయుండదు; తీవ్రమైన భావముగల కవికే తొణుకులేని భాష వెడలగలదు. అందుచే వేమన కవిత్వములో భావము, భాష యీ రెండును ఒండొంటితో పందెములు వేసికొని, కుప్పించి యెగిరి నట్లు హృదయమునుండి బయలుదేరినవి. ఈ వడిని అడ్డగించుటకు, ఛందోవ్యాకరణాది లక్షణములకు తరము కాజాలదు. భావభాషలకు లొంగి లక్షణశాస్త్రము తనంత తానే సర్దుకొనవలసివచ్చినది. అంద చేకివలె లక్షణశాస్త్రము వేమన్నకు సంకెళ్ళవలె నుండక కరకంకణ ములవలె అలంకారప్రాయమైనది. అందుచేతనే వేమన ఆటవెలఁదిలో సహితము ప్రాసను వాడినాఁడు.

"ఆ. ఆకులన్నిదిన్న ♦ మేకపోతులకేల
కాకపోయెనయ్య ♦ కాయసిద్ధి?
లోకులెల్ల వెఱ్ఱి ♦ పోకళ్ళఁబోదురు॥ వి॥"

ఇంత చిన్న వృత్తములో అంతగొప్పభావమును, యతిస్థానములు విడువక వెనుక ముందు అతుకులు లేక, వ్యర్థపదములేక, చక్కని శబ్దార్థములో జాను తెలుంగులో వ్రాసిన యీ మహాకవి చాతుర్యము నేమని వర్ణింపవచ్చును! ఎక్కడ యతి యుండవలయునో యక్కడికి పదమును, అభిప్రాయమును తెగిపోయి, వెంటనే మరియొక అభిప్రాయమును, పదమును చేరియుండును. లేదా ప్రాస యుండును.

"ఆ. కోతిఁ బట్టి తెచ్చి ♦ క్రొత్తపుట్టము గట్టి
కొండముచ్చు లెల్ల ♦ కొలిచినట్లు
నీతిహీనునొద్ద ♦ నిర్భాగ్యులుందురు॥ వి॥"

"ఆ. పసుల వన్నె వేఱు ♦ పాలేకవర్ణమౌ
పుష్పజాతి వేఱు ♦ పూజ యొకటి
దర్శనములు వేఱు ♦ దైవంబదొక్కటి॥ వి॥"

వేమనభాష నిజమైన యచ్చ తెనుఁగు. భావములు కృత్రిమములుగాక స్వభావసిద్ధములైనవి. యోగరహస్యములను చెప్పు పారిభాషికపదములున్న పద్యములు తప్ప తక్కినవన్నియు తెలుఁగు మాటలాడ నేర్చినవారి కేరికిని యర్థముకాని పద్యములు లేవు. అనన్యమైనధార, ఈ సౌలభ్యమందే సాటిలేని వేమన కవితాశక్తియు తెలయుచున్నది.

హాస్యరసముగల పద్యములును, బండబూతు పద్యములును, యీయన కవిత్వమునకు కొంత మఱుఁగు పెట్టినవి. నిర్మొగమాటముగా దోసగులను వెల్లడించినపద్యములు, ఆ దోసగులు గలవారికి యేవగింపు గల్గించుచున్నవి.

"ఆ. జారపురుషునకును ♦ జాజిపూవులతోడ
పాన్పువేయునయ్య ♦ ప్రాఁతలంజ
సొంత మగనిమీఁద ♦ చింతనిప్పులు చల్లు॥ వి॥"

"ఎదుటివారిసొమ్ము ♦ లెల్ల వారికిలీవు"
"కూడువిడిచి మలము ♦ గుడుచురా యుపవాని"
"శిశువులకును బోవఁ ♦ దురక దాసరిగాఁడు"
"సతులఁ గవయనేల ♦ సుతుల బడయనేల"
"ఆడదనఁగ రోత ♦ అందుఁ జూచినరోత"
"మొలకచన్నులనఁగ ♦ మోహంబుఁ బుట్టించు"
"యోనిలోన బుట్టి ♦ యోనిలోన పెరిగి"
"రాతిలింగ మెచ్చి ♦ రమణులభోగంబు"
"కాళ్ళు పంగటించ ♦ కామచేతనుఁబట్టి"

ఇత్యాది బంధబూతుపద్యము లున్నవి. అందరెట్లేఁగిన విషయములకైనను వేమనను బట్టబయలుగా చెప్పినాడనినిందించుచున్నారు. దినచర్యలో మన మనుభవములో నున్నచర్యలు, వినిని, కనిని, సామ్యములు మానవజీవితమునందలి వైచిత్ర్యములు వేమన సామెతలుగాఁ జేసి చెవికి చిత్తమునకును మనోరంజకముగా నుండునట్లు కవనమల్లినాఁడు. ప్రశస్తమైన దేశవాళీభాష. ఉపమానములకన్న లోకోక్తులు మిన్నగా నుండును.

"కాపులేనిదాని ♦ కాపురముడగనా"
"అప్పులేనివాఁడె ♦ యధికసంపన్నుండు"
"చద్ది మిగుల నిల్లు ♦ సంసారమేలరా"
"గుడ్డిగుఱ్ఱమెక్కి ♦ గుడిదిరిగి నట్లగురా"
"చెట్టు పూదరనిచ్చి ♦ చిదిమినఁ బోవునా!"
"ఓటికుండ నీరు ♦ ఉండనిచందాన"
"పంది బురద మెచ్చు ♦ పన్నీరు మెచ్చునా!"
"కొండయద్దమందు ♦ కొంచెమై యుండదా".

ఈజాతీయభాష, యతిప్రాసలు, పాదపూరణములు, లోకో క్తులు, ఉపమానములు, హేళనలు, సొంపునింపుచు వేమనను కవి సార్వభౌము డనిపించుచున్నది.

వేమన సర్వవిషయములనుగూర్చి కవిత్వము చేసియున్నాఁడు. నిందాస్తుతులు అసూయచేగాక, వారివారిలోపములను దిద్దవలెనను నిష్కళంక శ్రద్ధయే వేమనలక్ష్యము.

## బ్రాహ్మణులనుగురించి

ఆ. బ్రాహ్మణులకు సకల ♦ భాగ్యంబులీవచ్చు
గౌరవింపవచ్చు ♦ గోరివారు
జ్ఞాన మొసగి జనుల ♦ గడ తేర్పగలిగిన॥ వి॥

ఆ. బ్రాహ్మణులకుఁ బెట్ట ♦ ఫలముకద్దందురు
కుక్కలకును బెట్ట ♦ కొదవయేమి
ఇందుసందుశివుఁడ ♦ యేకమైయుండెరా॥ వి॥

ఆ. జాతివారలెల్ల ♦ జాతివిద్యలునేర్చి
జాణలై రిమరియు ♦ జగతిలోన
బ్రహ్మలైనవారు ♦ బ్రహ్మవిద్యయెఱుఁగరు॥ వి॥

ఆ. తనదుతల్లిలంజ ♦ తనయాలుమాదిగ
తాను బ్రాహ్మడనఁగ ♦ తగునెజగతి
తపసుచేతద్విజుడు ♦ తర్కింపకులమేది॥ వి॥

## ఋషులనుగురించి

క. కౌండిన్యుఁడు ముండకొడుకు
మాండవ్యుఁడు కప్పకడుపు ♦ మహిలోఁబుట్టెఁ
జెండాలితంగమానియు
పిండంబై పుట్టలేద ♦ పృథివిని వేమా!

క. కడుపేద పరాశర్యుఁడు
చెడుమాల గరితకడుపున ♦ జెలఁగిజనించెఁ

పడివేద వ్యాసుఁడు, చెం
బడి దానికిజాతమయ్యె ♦ పాడిగ వేమా!

క. చాకలి దానికిఁ బుట్టెను
చేకొని యానారదుండు ♦ చెప్పఁగ నేలా?
లోకాలోకము లెల్లను
యేకముగా ఋషికెక్కె ♦ యెఱుగవె వేమా.

క. ఇటువంటి ఋషికులంబున,
పటుతరముగఁ బుట్టినట్టి ♦ బాపనవారల్
కుటిలంబుఁ గానలేకను
యటుబ్రహ్మ కులంబనంగ ♦ యమరును వేమా.

ఆ. ఋషికులమున తాము ♦ ఋషిగా జన్మించి
కులము గోత్రములచె ♦ గోప్యముగను
బ్రహ్మకులముగాన ♦ బ్రాహ్మణు లెట్లైరి॥ వి॥

విశ్వబ్రాహ్మణులను గురించి వేమన యభిప్రాయమును లోకులకు వెల్లడించినాఁడు.

ఆ. వేదవిప్రులెల్ల ♦ విశ్వోపకారులు
సాక్షియున్నవాఁడు ♦ జగతిలోన
సంకర కులద్విజులు ♦ సర్వోత్తములు లెట్లు॥ వి॥

ఆ. పుట్టు బ్రహ్మలైటు ♦ పుడమిని నడుపంగఁ
జేత బ్రాహ్మఁడేల ♦ శ్రేష్ఠమగును?
వేలవిగ్రహముల ♦ నెత్తుకోఁ దినుటకా॥ వి॥

ఆ. మొదట బ్రహ్మ, మనువు, ♦ మొనయ రెండు, మయుఁడు
మూడు, త్వష్టశిల్పి ♦ మొనయనాల్గు,
విశ్వకర్మ నెగడె ♦ విశ్వజ్ఞుడై దింట॥ వి॥

క. త్రిజగంబులు, నిర్మించియు,
త్రిజగంబుల, భుక్తిముక్తి ♦ తీరిచినదుపుణ

యజ, హరి, రుద్రులుఁదానా
భజియింపగఁ విశ్వకర్మ ♦ బ్రహ్మము వేమా॥

ఆ. దేవపూజలందు ♦ దేవాలయములందు
దేవుడనుచు మ్రొక్కి ♦ తెలియలేరు
తెలియ విశ్వకర్మ ♦ దేవాది దేవుండు॥ వి॥

ఆ. విశ్వ కర్మలేని ♦ విశ్వంబు మరిలేదు
కుడువఁ గూడు లేదు ♦ కోక లేదు
విశ్వమయుఁ డునైన ♦ విభునేల తెలియరో॥ వి॥

ఆ. శిల్పికన్న గురుఁడు ♦ సీమనెవ్వఁడు లేఁడు
శిల్పి చెప్పినగుడి ♦ సీమకెల్ల
శిల్పిదిట్టనయెడ ♦ శ్రీశుని దూషించి
నట్టుగా దెవినుము ♦ యవని వేమ

ఆ. కల్లలాడుదురిల ♦ కంసాలి దొంగని
యతని సొమ్ము కెట్టు ♦ లతడు దొంగ?
మన్ను బంగరుగను ♦ మాఱఁ జేసిపెట్టఁడా!॥ వి॥

ఆ. మొదట మంచికులము ♦ పిదప నానాజాతి
యిట్టి జాతికన్న ♦ హెచ్చు లేదు
కంసలికిని మించు ♦ కడజాతి లేదయా॥ వి॥

ఈ కట్టకడపటి పద్యము, పైయన్ని పద్యములకు వ్యతిరేకముగానున్నది, "కడజాతి" యనుచోట "ఘనజాతి" అని యుండవలెనని, విశ్వబ్రాహ్మణులును, కాదు! కడజాతియనియే యుండవలెనని బ్రాహ్మణులు వాదోపవాదములుఁ జరిపియున్నారు.

విశ్వబ్రాహ్మణులు యీక్రిందిపద్యముల నుదహరించి, బ్రాహ్మణులను హేళన చేయుదురు.

ఆ. వేముకన్న విషము ♦ వెత్తిపుచ్ఛధరిత్రి
పాముకన్న విషము ♦ ప్రథమశాఖ
నాభికన్న విషము ♦ నల్లని బాపఁడు॥ వి॥

ప్రథమశాఖయనఁగా బ్రాహ్మణులు, పాముకన్న మిన్నయైన విషపూరితులనియు, అందును నల్లని బ్రాహ్మణుఁడు నాభికంటె ఘోరమైన విషముగలవాఁడనియును, వేమన వచియించెను—దానిని తీసికొని విశ్వబ్రాహ్మణులు వాదించుట గలదు.

తమతమ ఘనతలను నిల్పుకొనుచు, ప్రత్యర్థులను కొంచపఱచుటకు, తగిన పద్యములు కూరించుచున్నారేగాని; అసలు వేమన సంపూర్ణ పద్యములను మచ్చు చూపుటలేదు. ప్రక్షిప్తపద్యములే యెక్కువగా నుపయోగించుచున్నారు.

వేమనయోగి జాతులను, శాఖలను నిందించుట చాలసరసముగను వినోదముగను యుండును.

## బ్రాహ్మణులు

ఆ. భారతమునఁబలుకు ♦ పలుజాతి విప్రులు
కొత్తుకురియలేని ♦ కూడజాతి
వసుధ బాపఁడౌన ♦ గోసంగి యల్లుఁడు॥ వి॥

ఆ. శాపుకరణాలు ♦ కంసాలి భక్తులు
కట్ట కడవరకును ♦ కష్టపడఁగ
పరగ గుజ్జములిల ♦ బాపలపాలాయె॥ వి॥

## క్షత్రియులు

ఆ. ఎంత సేవఁజేసి ♦ యేపాటుపడినను
రాచమూకనమ్మ ♦ రాదురన్న
పాముతోడిపొందు ♦ పదివేలకైనను॥ వి॥

## వైశ్యులు

ఆ. వైశ్యులమని యేటి ♦ వారు మాత్రమెగాని
దొంగలింతకన్న ♦ దొరకరెందు
నేలమీఁదివీరి ♦ నేర్పులనేమందు॥ వి॥

## శూద్రులు

ఆ. శూద్రులనుచు భువిని ♦ శూద్రులఁబోనాడు
మాలకంటెనొకఁడు ♦ మాలయగునె!
ద్విజుఁడు నేనటన్న ♦ ద్విజుఁడు గానేర్చునే!॥ వి॥

## మతములు

వివిధమతములందున్న లోపములను జూచి, నిర్మొగమాటముగా ఖండించి యున్నాఁడు. వైష్ణవముల తీవ్రముగ ఖండించినాఁడు. భక్తినిమాత్రము గారవించినాఁడు. వేషధారులగు వంచకగురువులను లోకమునకు వెల్లడించినాఁ డీ యోగపుంగవుఁడు.

## శైవము

ఆ. ఆరుమతములకును ♦ నధికమైన మతము
లింగమతముకన్న ♦ లేదుజగతి
లింగధారికన్న ♦ దొంగలులేరురా॥ వి॥

ఆ. అచర చరసమూహ ♦ మంగము లింగము
ల్సరణిఁ దెలియనట్టి ♦ శైవమేల!
నష్టతనువులమరు ♦ మాఱుడౌట నెఱుఁగరో॥ వి॥

## వైష్ణవము

ఆ. శైవ వైష్ణవాది ♦ షణ్మతంబులకెల్ల
దేవుఁడొక్కఁడనుచు ♦ దెలియలేరు
తనకు భేదమైన ♦ తత్వంబుభేదమా!॥ వి॥

ఆ. ఎంతెఱుమత మంచు ♦ నెసఁగ మాంసముతిని
మాఱుపేరుఁబెట్టి ♦ మధువు ద్రావి
వావి వరుసదప్పిఁ ♦ వెలికిపాలౌదురు॥ వి॥

ఆ. అచ్చు వేసికొనుచు ♦ నడియేని ననుచును
తమ్ముఁదిన్న వెనుక ♦ దాసుఁడనిన
పరమపదము రాదు ♦ ప్రకటనారమెకాని॥ వి॥

ఆ. పట్టుబట్టఁ గట్టి ♦ పట్టెనామముఁ బెట్టి
పట్టి భ్రాంతిఁజెంది ♦ వైష్ణవుఁడయి
లొట్టిదాగియతఁడు ♦ లోకులజెఱచురా॥ వి॥

శివకేశవ భేదము

ఆ. శివుని భక్తులెల్ల ♦ భువిమంటి పాలైరి
వాదమేల దైవ ♦ భేదమేల
విష్ణుభక్తులెల్ల ♦ వెలిబూదిపాలైరి॥ వి॥

వీరశైవము

ఆ. వీరశైవమనెడి ♦ విభవంబు చేపట్టి
బ్రహ్మవిద్యమీఱ ♦ బరగనేని
పూరికి మృగరాజు ♦ పోయిన చందంబు॥ వి॥

ఆ. వీరశైవనడత ♦ విధము లెఱింగియు
బ్రహ్మవిద్యమీఱ ♦ బరగనేని
చెలఁగి పులికిబంటు ♦ సింగపుపిల్లయా॥ వి॥

ఇదే వేమన కభిమానమతము, వంశపరంపరా వచ్చుచు చిత్తమున నత్తుకొని, పూర్వపువాసన వెదజల్లుచున్నది.

ఆ. బండిశాళ్ళఁదెచ్చి ♦ బంధించి గట్టంగ
లింగఁడేమి దొంగి ♦ లించినాఁడో
ఆత్మలింగమునకు ♦ నర్చింప నేరరో॥ వి॥

ఆ. అంగమందు లింగ ♦ మతిశయంబుగఁగట్టి
లింగమందు భక్తి ♦ లేకయున్న
దొంగ గొడ్డుమెడను ♦ దుంగ గట్టినరీతి॥ వి॥

ఆ. కరము నుఱమునందు ♦ గంగాధరునిఁగట్టి
తీర్థములకుఁబోయి ♦ తిరుగువారు
చేత వెన్నయుండ ♦ నేతికేడ్చుటివాఁడు॥ వి॥

ఆ. రాతిబసవనిగని ♦ రంగుగా మ్రొక్కుచు
గుసుక బసవనిగని ♦ గ్రుద్దుచుంద్రు
బసవభక్తులెల్ల ♦ పాపులు తలపోయ॥ వి॥

అని ఖండించినాఁడు. శివభక్తులనే యీవిధముగా ఖండించఁగా వైష్ణవులగతి వేరె చెప్పవలయునా? ఆత్మశుద్ధిలేని దైవకార్యములు నిరర్థకములని వచియించినాఁడు.

ఆ. రాతి బొమ్మకేల ♦ రంగైన వలువలు
గుళ్ళుగోపురములు ♦ కుంభములును
కూడుగుడ్డఁదాను ♦ కోరునా దేవుఁడు॥ వి॥

## మహమ్మదీయులు

ఆ. తిరుమలకును బోవఁ ♦ దురక దాసరిగాఁడు
కాశికేఁగఁ బంది ♦ గజముగాదు
కుక్కసింగమగునె ♦ గోదావరికిఁబోవ॥ వి॥

ఆ. పీరుసైదు మొగలు ♦ చెలఁగు పఠానులు
తురకల దొరతనము ♦ తొలుతఁజేసి
రాగరాగ విడిచి ♦ రైతులై కొలచిరి॥ వి॥

వారు వీరననేల, తాను వినిన కనిన యెల్లవారిని నిర్మొగమోటముగా నిందాస్తుతులను జేసియున్నాఁడు.

ఆ. బ్రహ్మఁ జంపి విష్ణు భాగంబులోఁ గల్పి
విష్ణుఁ జంపి శివుని ♦ వెలయఁగల్పి
శివునిఁ జంపి తాను ♦ శివయోగి గావలె॥ వి॥

శివునియం దభిమానమును స్వతసిద్ధముగాఁజూపి, ప్రారబ్ధమును బడినట్లు శివుని నిందించినాఁడు.

ఆ. కంటి మంటచేత ♦ కాముని దహియించి
కామమునను కడకు ♦ గారిఁగూడె
ఎట్టివారినైన, బట్టు ♦ ప్రారబ్ధము॥ వి॥

అన్నిధ్యానములందు శివధ్యానమే శ్రేష్ఠమని కొన్నిచోట్ల యభిమానమును జూపినను, శివుఁడు సర్వశక్తియుతుఁడనెడి నమ్మకము లేనందున శివుని గూడ విమర్శించినాఁడు.

ఆ. కొడుకును బ్రదికించు ♦ కొనలేదు శంభుండు
కొడుకును బ్రదికించు ♦ కొనఁడె శౌరి
దేవతాంతరములు ♦ దీననే కనిపించు॥ వి॥

ఈపద్యములో వేమనయొక్క తీవ్రమైన న్యాయదృష్టి గోచరించుచున్నది.

ఆ. అగ్నిబాణముచేత ♦ నంబుధిఁ గినపుడె
రాముఁ డడవికేగ ♦ లావు మఱచె
వరుసగొండలుమోసి ♦ వారిధేటికిఁ గట్టె॥ వి॥

ఆ. కనకమృగము భువిని ♦ కద్దులే దనకుండ
తరుణి విడిచిపోయె ♦ దాశరథియు
తెలివి లేనివాఁడు ♦ దేవుఁడెట్లాయెరా॥ వి॥

శ్రీరామచంద్రుఁ డంతటివానియందు తనకుగల భావమును తీవ్రమైన వివేచనాశక్తితో విమర్శించినాఁడీ పరిశుద్ధాత్ముఁడు.

ఆ. రామవిభుఁడుపుట్టి ♦ రఘుకులం బలరించె
కురువిభుండుపుట్టి ♦ కులము చెఱిచె
నెవరిమంచిచెడ్డ ♦ లెంచిచూచినఁ దేట॥ వి॥

ఆ. రాముచరితమెంచ ♦ రాక్షసహరణంబు
బంధునాశనంబు ♦ భారతంబు
పాపహరణమయ్యె ♦ బసవపురాణంబు॥ వి॥

దుర్యోధనుని గురించియును, శ్రీరామచంద్రుని గుఱించియు, రామాయణ భారతములను గుఱించియు వేమనవాదమును కాదను వారు గలరా!

ఆ. రామనామ పఠన ♦ చే మహివాల్మీకి
పాపిబోయఁడయ్యు ♦ బాపఁడయ్యెఁ
గులము ఘనముగాదు ♦ గుణమే ఘనంబురా॥ వి॥

ఆ. రామమంత్ర మెఱుఁగ ♦ రహియని తెలిసిన
భావముఁ దలపోయఁ ♦ బ్రజలుఁడైన
నామరూపరహిత ♦ మై మహిమ వెలసి
రామయనఁగఁనొప్పు ♦ రమణ వేమ.

ఆ. రామరామయనుచు ♦ రంజిలమదిఁ వేడి
రహితపడక మదిని ♦ రవళి వినుచు
మనసునంటియున్న ♦ మహనీయుఁడపుడగు॥ వి॥

ఆహా! రామనామ మహాత్మ్యమును యెంతసూక్ష్మముగాఁ దెలియపర్చినాఁడు. "రామనామ" ప్రభావము, అక్షరమహాత్వ తత్త్వము నెఱిఁగిన మహాత్ములకేగదా పరిపూర్తిగా గోచరమగుట!

### వివిధగ్రంథ విజ్ఞానవేత్త

వేద వేదాంగములు, పురాణేతిహాసములు, శాస్త్రములం బాగుగా యీమహాకవి పరికించినట్లు ధృవపడుచున్నది.

షట్చక్రవర్తులు షోడశమహారాజులు

క. ధరచక్రవర్తు లార్గురు,
పరగంగారాజులెన్నఁ ♦ బదునార్గురు కా
నెరయోధులు వీరేనని
వెరవక మును వెనుకఁ జూచి ♦ వెదకర వేమా!

ఆ. అనృతమాడలేక ♦ యల హరిశ్చంద్రుఁడు
యాలుబిడ్డలనమ్మి ♦ యతఁడుగూడ
మాలవాని కపుఁడు ♦ మఱి లోకువై యుండె॥ వి॥

ఆ. నలుఁడును దమయంతి ♦ ననువుగా పెండ్లాడి
పుష్కరునకు నోడి ♦ భూమి విడిచి
భార్యతోడ తాను ♦ పటుపేదవాఁడునై
యడవిఁ దిరుగలేదె! ♦ యపుడు వేమ!

ఆ. పుడమి ధర్మముగను ♦ పురుకుత్సుఁ డనురాజు
ధర్మ మనుసరించి ♦ ధాత్రినేలి
తనకు కానివేళ ♦ తాఁబడెఁ గష్టముల్॥ వి॥

ఆ. పొందుగ ధరలోన ♦ మును పురూరవతేఁడు
ధర్మమే జయమని ♦ తనరియుండె
తనదు కాలగతినిఁ ♦ దా నెఱుంగఁగలేక॥ వి॥

ఆ. *సగరుఁడును మహారాజ ♦ చక్రవర్తియటంచు
పరులుతన్నుఁ బొగడ ♦ బ్రతుకుచుండె
ఇట్టుల విధి వీరి ♦ కెందుకురావలె॥ వి॥

---

*షట్చక్రవర్తులు "శ్లో॥ హరిశ్చంద్రనలోరాజః। పురుకుత్సపురూరవః
జమదగ్ని, కార్తవీర్యశ్చ । షడైతే చక్రవర్తినః"

ఈక్రమములో జమదగ్ని యుండవలెను, కాని; వేమనమహాకవి సగరుని చేర్చినాఁడు. కారణమేమో విజ్ఞు లూహింపవలసినది.

ఆ. కార్తవీర్యవంటి ♦ మనులెవ్వరును లేరు
వీరశౌర్యమునను ♦ విఱ్ఱవీగ
పరశురాముచేత ♦ బాధలు పడిచచ్చె॥ వి॥

సీ. గయుఁ డంబరీషుండు ♦ ఘనశశిబిందువు
రుచికుఁడు, బృథుఁడు, మ ♦ రుద్వతుండు
భరతసుహోత్రులుఁ ♦ బరఁగు శ్రీరాముండు,
నాది వస సగరు ♦ లవని మఱియు
భార్గవుఁడు యయాతి ♦ పరగ భగీరథుఁ
డల శిశి మాంధాత ♦ లనఁగనొప్పు
నిటువంటి యధిపతు ♦ లేడ్గురు, తొమ్మండ్రు
పదునాఱ్వు రధిపులై ♦ ప్రబలి రవని

తే. యిట్టి నృపవర్యులెందరో ♦ గిట్టిరహహ
చూడఁ జూడంగ నీమాయ ♦ చోద్యముర ద
విశ్వమందునసర్వ, మ ♦ శాశ్వతంబు
తెలిసియును గార్యములఁ గాన ♦ రిలను వేమ.

### యుగపరిజ్ఞానము

క. మేకలు మూకలు సనినను
ప్రాకటముగ నొక్కకోఁతి ♦ పర్ణం బొక్కట
ఆకపులు నూరు చనినను
కోకోయని కొంకనక్క ♦ కూయుర వేమా!

ఈపద్యములో నూరు బ్రహ్మప్రళయములు ఒక విష్ణుదినమనియును, నూరు విష్ణుప్రళయములు ఒక రుద్రదినమనియును, చెప్పఁబడు, యుగపరిజ్ఞానమును వచించినాఁడు.

అర్థం :— మేక = అజము, అజుఁడు = బ్రహ్మ
కోతి = అరి, అరి = విష్ణువు,
కోంకనక్క = శివము, శివ = ఈశ్వరుఁడు.

దేశము—చారిత్రక పురుషులు

ఆ. పరఁగ రాయనికుల ♦ బాచని ధనమెల్ల
భటులపాలు కవులు ♦ పాలు తలఁప
నౌనర హీనజనుని ♦ ధనముదాయాదుల
పాలు జారకాంత ♦ పాలు వేమ.

14. వ శతాబ్దములోని రాయనిభాస్కరుని దాతృత్వమును పొగడినాఁడు.

ఆ. ప్రాకటముగ నిట్టి ♦ లోకములో గంటి
పల్లెము త్రఁ జెన్న ♦ బరమ గుణుఁడు
అన్నదానమునను ♦ హరుపూజచేతను
హరునిలోక ఐక్య ♦ మాయె వేమ.

సుప్రసిద్ధదాతయైన గుంటువలి ముత్తమంత్రిని తలంచినాఁడు.

"గజపతింట గ్రుడ్డి ♦ గవ్వలు చెల్లవా!"
"గ్రద్దవంటివాఁడు ♦ గజపతి గాదెకో"

గంటికోటను పాలించిన గజపతిని దూషించినాఁడు.

ఆ. పాకనాటిరెడ్డి ♦ పరగ మోటారెడ్డి
మొసఁగు తోటపెద్ద ♦ మొఱ్ఱరెడ్డి
మొఱకులందరు భువి ♦ హరువొప్ప మిన్నంటి
ప్రతిభ కెక్కిరిట్టె ♦ పరఁగ వేమ.

కం. "ఆమడ కామడ కడవులు
గ్రామంబులుం, చెఱువు, నదులు ♦ కర్మములింకే

కాకొండులోఁ దిరిగిన
వేమనతోడగుచువచ్చు ♦ వెంటనె వేమా"

ఇత్యాదిపద్యములు దేశపరిస్థితులను, చారిత్రకపురుషులను తెలుపుచున్నవి. వేమన చారిత్రకకవి యనవచ్చును.

గణితపరిజ్ఞానము

ఆ. ఒకటిక్రిందనొక్క ♦ టొనరులబ్ధముపెట్టి
వలనుగాగుణింప ♦ వరుస ♦ బెరుగు
నట్టిరీతినుండు ♦ నౌదార్యఫలములు॥ వి॥

సంఘసంస్కారము

ఆ. ఉర్విబారికెల్ల ♦ నొక్కకంచముఁబెట్టి
పొత్తుఁ గుడిపికులము ♦ పొలియఁజేసి
తలను చేయిపెట్టి ♦ తగనమ్మ జెప్పరా॥ వి॥

వేమనకవీంద్రుని సంఘసంస్కారనీతి యేమనవచ్చును. శ్రీరామానుజాచార్యులువారు, బ్రహ్మాన్నాయఁడు, యిట్టి నీతినే పాటించినారు. మహాత్మాగాంధిగారు, యీ సూత్రము మీఁదనే స్వాతంత్ర్యమును దెచ్చినారు.

పల్లెటూరు—పట్టణము

ఆ. పట్టణంబులందు ♦ పతులు సతులకు
మోహామెచ్చు, దాని ♦ యూహాలెచ్చు
ముక్తిమార్గమునకు ♦ యుక్తియేమిలియదు॥ వి॥

ముక్తినెఱుఁగుటకు, మమతలు విడిచి మనస్సునిలిపి ధ్యానించినచో నితర సాధనము లక్కరలేదనియు, కొండగుహాలకుపోయి, చెడిపోవుటకన్న పల్లెటూరిలో కాపురముండి మమతలువిడువవలెననియు, పట్టణములో వసించినచో, స్త్రీపురుషాదులకు మమతలతిక

యించి, మోహావించ్చి, పాపకూపమునఁ బడిపోవుదురనియు ఈమహా కవి భాషించినాఁడు.

### ధనము

ఆ. తల్లి బిడ్డలందు ♦ దగవు పుట్టించెడు
ధనము సుఖము ♦ గూర్చ ♦ దనివచింత్రు
కాని; గడనలేక ♦ గడచుట యెట్లురా॥ వి॥

ధనాశాపిశాచమును, ధనమహాత్మ్యమును, వక్కాణించినాఁడు.

ఆ. ధనము లేమిసుతులు ♦ తప్పాలనిదుదురు
ధనము లేమిపత్ని ♦ దాఁకరాదు
ధనములే యెవరికి ♦ తాళియేయుండదు॥ వి॥

### స్త్రీబుద్ధి-గయ్యాళిస్త్రీ

ఆ. వరుఁడు చక్కనైన ♦ వజ్రాలగనియైన
తళుకు మెఱుపువంటి ♦ తత్త్వమున్న
అన్యపురుషవాంఛ ♦ ఆడుదానికినుండు

ఆ. కావలయు మగఁడు ♦ కాంతనెల్లప్పుడును
కావలేనివాఁడు ♦ చావవలయు
కాఁపులేని దాని ♦ కాపుర మడుగురా॥ వి॥

ఆ. ఆలు మగనిమాట ♦ కడ్డంబువచ్చెనా!
ఆలు గాదు నుదుటి ♦ వ్రాలుగాని
అట్టియాలివిడిచి ♦ యడవినుండుట మేలు॥ వి॥

ఆ. వాడ కుటికిలిట్టు ♦ వలదన్న మొఱఁబెట్టు
ముందు మగనిదిట్టు ♦ ముసుఁగుఁ బెట్టు
గడుసురాలు మగని ♦ గంపఁబెట్టమ్మురా॥ వి॥

ఆ. కూలినాలిఁ జేసి ♦ గుల్లాముపనిఁ జేసి
తెచ్చిపెట్టెనేని ♦ మెచ్చునాలు
చిక్కుపడ్డవేళ ♦ చీకాకుపఱచురా॥ వి॥

ఆ. జారపురుషునకును ♦ జాజిపూవులతోడ
పాన్పువేయునయ్య ♦ ప్రాఁతలజ్జ
పొంతమగనిమీద ♦ చింతనిప్పులుచల్లు॥ వి॥

స్త్రీలకు స్వాతంత్రమీయరాదనియు, భర్త భార్యను స్వాధీనమునం దుంచుకొనవలయుననియు, చక్కని యుపమానములను చెప్పుచు విషయమును చెప్పక వ్యంజించి చిత్రముగ దాఁటినాఁడీ మహాకవి.

## ఉత్తమస్త్రీ-మంచిదాంపత్యము

ఆ. భావమరసి తన్ను భార్య సేవించిన
ఇంటికైన నగును ♦ ఈశ్వరుండు
అదియు లేక బ్రతుకు ♦ టధమము భువిలోన॥ వి॥

ఆ. ఇంటి యాలివిడిచి ♦ యిలజారకాంతల
వెంటఁదిరుగువాఁడు ♦ వెఱ్ఱివాఁడు
పంటచేను విడిచి ♦ పరిగ ఏరనయట్లు॥ వి॥

ఆ. సుగుణవంతురాలు ♦ సుదతియైయుండిన
బుద్ధిమంతులగుచు ♦ బుత్రులొప్ప
స్వర్గమేటికయ్య ♦ సంసారికింకను॥ వి॥

ఉత్తమస్త్రీవలన, పురుషునకు సౌఖ్యమున్నదనియు, పరపురుషాసక్త నీచమనియు, చక్కని యుపమానముతో వచించినాఁడు.

## పురుషులనుగుఱించి

ఆ. కుదువఁ గూడులేక ♦ కూడఁబెట్టఁగలేక
విడువ ముడువలేక ♦ గడనలేక
నడపసాగియున్న ♦ నడపీనుగందురు॥ వి॥

ఆ. భూమిలోనపుణ్య ♦ పురుషులు లేకున్న
జగములేలనిల్చు ♦ పొగులుఁగాక
అంతతలుచు దొరత ♦ రాడనాడనుగాని॥ వి॥

ఆ. ఉప్పు కప్పురంబు ♦ నొక్కపోలికనుండు
చూడఁ జూడ రుచుల ♦ జాడవేఱు
పురుషులందు పుణ్య పురుషులు వేఱయా॥ వి॥

ఈ పద్యములో నెంత సహజకవిత్వ మాధుర్యమునుఁ జొప్పించి నాఁడో యీమహాకవి, గమనించండి.

## రైతు

ఆ. రైతు నిడినవాని ♦ ఫలమే సఫలమగు
రైతునిడనివాఁడు ♦ ఫలము గనునె?
రైతుపెట్టిభూమి ♦ ప్రజలఁ బోషించురా!॥ వి॥

రైతు భూప్రజలను బోషించుటను దెలిపినాఁడు.

## కోరికలు

ఆ. చదువులందు, పాడి ♦ పొదవులందును స్త్రీల
పెదవులందు, రాజ్య ♦ పదవులందు
ఆశలుడిగినట్టి ♦ యయ్యలు గలరొకో!॥ వి॥

ఆ. ఆడుదానిఁగన్న ♦ అర్థంబుఁజూడగన్న
బ్రహ్మకైన నెత్తు ♦ రిమ్మతెగులు
బ్రహ్మయాలిత్రాడు ♦ బండిరేవునఁద్రెంపఁ॥ వి॥

సీ. కోరికె వలరాజు ♦ గుడిసి వేసినపల్లె
పద్మనాభుఁడు మోసు ♦ పశినిదట్టి
వేడ్కతో జనులెల్ల ♦ విప్పిచూచిన జరణె
గారవములకెల్ల ♦ కప్పుచిప్ప
అజుఁడు దినముఁ దప్పి ♦ కారగించెదుగిన్నె
రాజులుపట్టిన ♦ రాజుకుప్ప
చుక్క కప్పిర శివు ♦ సొగసుకిరీటంబు
మహిమ నింద్రుని సొక్కు ♦ మందుబుఱ్ఱ

ఆ. పాడచదువనేర్చి ♦ పరికించి చూచినా
ఆడనేర్పుతాను ♦ నాడనేర్చు
యింతకంటెచేటు ♦ యికనేమిగానము॥ వి॥

క. కోరిన కోరికలెల్లను,
తీలిమిగాజరుగు నటర ♦ మెచ్చరుభువిలో
కారణకర్మప్రకారము
కోరిన కోరికలుజరుగు ♦ గొబ్బున వేమా॥

ఆహా! యీనిరంకుశ కవీంద్రుని సాహసము! "బ్రహ్మరాలి వ్రాడు ♦ బండికేవునఁ ద్రెంప" అని తీవ్రముగా తిట్టిపోసినాఁడు. ఏమి ధైర్యము! ఎంత ఆత్మశక్తి లేకున్న యింతగా సృష్టికర్తను దూషించఁగలఁడా!

### లోభి

ఆ. ధనముఁ గూడఁబెట్టి ♦ ధర్మంబుసేయక
తాను దినక, లెస్స ♦ దాఁచులోభి
తేన, నీగ గూర్చి ♦ తెరువరికియ్యడా॥ వి॥

ఆ. లోభివానిఁ జంప ♦ లోకంబులోపల
మందు వేఱలేదు ♦ మతముగలదు
పైకమడిగినంత ♦ భగ్గున పడిచచ్చు॥ వి॥

ఆ. ఒడ్డును పొడుగైన ♦ గడ్డంబునిడుపైన
దానధర్మ మిడక ♦ దాతగాఁడు
యెనుము యెచటనైన ♦ యేనుగుబోలునా॥ వి॥

దాత—దానము

ఆ. ధార్మికునకుఁగాని ♦ ధర్మంబు తెలియదు
కష్టజీవికెట్లు ♦ కానఁబడును
నీరుచొరకలోతు ♦ నిజముగా తెలియదు॥ వి॥

ఆ. తనదుసొమ్ముఁ జూడ ♦ దానమివ్వఁగవచ్చు
నవని దొడ్డగాద ♦ దెవనికైన
యెదురు బెదురు లేక ♦ యన్యులసొమ్మును
దానమీయరాదు ♦ ధరను వేమ.

ఆ. ఆఁకలిగొని వచ్చునని ♦ పరదేసికి
పట్టెడన్నమైనఁ ♦ బెట్టలేఁడు
లంజె దానికొడుకు ♦ లంజలకిచ్చురా॥ వి॥

ఆ. ఆకలన్నవాని ♦ కన్నంబుఁబెట్టిన
హరున కర్పితముగ ♦ నారగించు
ధనవిహీనున కిడు ♦ దానమునటువలె॥ వి॥

ఆ. ధైర్యయుతునకితర ♦ ధనమైన నదు రేమి
దానమిచ్చినపుడె ♦ తనకుదక్కె
తొలమి మించుపనికి ♦ నెవరేమిసేయుదు
రడుగు దప్పఁ దప్పఁ ♦ బిడుగు వేమ.

ఆ. ద్రోహబుద్ధినైన ♦ దొంగతికమునైన
సటలనైన సాహ ♦ సముననైన
సంపదధికు వలన ♦ సాధించి ధనమును
బడుగునకు నొసంగ ♦ బాగు వేమ॥

“ధనము వెంటరాదు ♦ ధర్మంబుసేయరో” అని గంభీర స్వరముతో లోకులను హెచ్చరించినాఁడు. ప్రార్థించి, విననివారిని దూషించినాఁడు. దానధర్మములకై వెచ్చింపని ధనవంతుని ధనమును వాని యనుమతిలేకుండనే దానముచేసినచో పాపములేదని నిర్ధారణ చేసినాఁడు. ఔదార్యభ్రాంతితో తాను యెట్టివిధముగానైన ధనము సంపాదించి దానము చేయవలయునని సూత్రీకరించినాఁడు. ఈ సూత్రముమీద నాధారపడియె కాఁబోలు “రసవాదమును” సాధించి లోకులకు వెల్లడించినాఁడేమో! అహా! యేమి! యీకవీంద్రుని ఔదార్యము, ధార్మికత్వము, విశుద్ధహృదయము!

ఆ. అరయునాస్తియనక ♦ యడ్డుమాటాడక
తట్టుపడక మదిని ♦ తన్నుకొనక
తనది గాదనుకొని ♦ తాఁ బెట్టినది పెట్టు॥ వి॥

ధార్మికునకు యీ సూత్రముపదేశించి నిర్హేతుకముగా బ్రహ్మదేవుని పడదిట్టినాఁడు.

ఆ. విత్తమొకరికిచ్చు ♦ వితరణగుణమును
చిత్తమొకరికిచ్చు ♦ చెఱచినాఁడు
బ్రహ్మచేతలెల్ల ♦ పాడైనచేఁతలు॥ వి॥

ఆ. ఉదధిలోని నీళ్ళు ♦ ఉప్పులుగాఁ జేసె
పసిఁడిగల్లువాని ♦ పిసినిజేసె
బ్రహ్మదేవుచేఁత ♦ పడడైనచేఁతరా॥ వి॥

## అన్నదాన మహిమ

ఆ. దానములలో నన్న ♦ దానమే దొడ్డది
గానములలో సామ ♦ గానమెచ్చు
ధ్యానములలో శివుని ♦ ధ్యానమే శ్రేష్ఠంబు॥ వి॥

ఆ. ఇంచుకంత కూడ ♦ మీశ్వరార్పణమన్న
పుణ్యలోకమునకు ♦ పోవునతఁడు
అన్నదానమునను ♦ నధికదానము లేదు॥ వి॥

ఆ. పరలురత్నసమితి ♦ వలెఁ గూర్చుధాన్యంబుఁ
జక్కఁదంచివండి ♦ మిక్కుటముగ
సుష్ఠుభోజనమును ♦ జాలఁగా నిడువాఁడు
చెప్పనేలవాఁడు ♦ శివుఁడు వేమ.

ఆ. అన్ని దానములలో ♦ నన్నదానమెగొప్ప
కన్నతల్లికంటె ♦ ఘనతలేదు
ఎన్నగురువుకైన ♦ నెక్కువలేదయా॥ వి॥

వేమన వాక్యరత్నములు వినుట కాంధ్రులు చేసికొన్న పుణ్యమే కాదా! ఇంతకన్న మిన్నయైన కవిత్వమేది! ఇవి ధర్మములా! నీతులా! ధర్మసూచకములా?

## దాత—ప్రతిగ్రహీత

ఆ. అఱుదుగా నడిగినయతఁ ♦ డర్థిగాఁబోఁడు
తఱచుగా నొసఁగక ♦ దాతగాఁడు
దాత కర్థికింత ♦ తారతమ్యముసుమా॥ వి॥

ఆ. అడుగ కర్థమిచ్చు ♦ నతఁడు బ్రహ్మజ్ఞాని
అడుగ నర్థమిచ్చు ♦ నతఁడు త్యాగి
అడుగ నియ్యలేని ♦ యాతఁడె పెనులోభి॥ వి॥

క. అడుగఁదగువారి నడుగుట
నిడినయెడం గొసరకుంట ♦ నీతేననగా
గడుసై వేడక యుండుట
యడిగెడువారలకునీతి ♦ యగురా వేమా.

ఆహా! యేమిబోధలు! ఇవి సుభాషితములు కదా!

## దుష్టులు

ఆ. పశుల మోసఁబుచ్చి ♦ పరధనమూసించి
కడుపు నింపుకొనుట ♦ కానిపద్దు
ఋణము సేయు మనుజుఁ ♦ డెక్కువ కెక్కునా!॥ వి॥

ఆ. దొడ్డవాండ్ల మనుచుఁ ♦ ద్రోవడొంకలుకట్టి
యడ్డమైన జనుల ♦ నంటఁగట్టి
దోఁచుకున్నయట్టి ♦ దోషమెక్కడఁబోవు॥ వి॥

ఆ. పెక్కుజనులఁ జంపి ♦ పేదల వధియించి
డొక్కకొఱకునూళ్ళు ♦ దొంగిలించి
యొక్కడకును బోవఁ నెఱి ♦ గి యముఁడు జంపు॥ వి॥

వేమన విశాలదృష్టి యేమనవచ్చును? పరధన మాసింపరాదనియును, ఋణగ్రస్తుఁడు చెడుననియును, దొంగతనము నీచాతి నీచమైనదనియును, దొంగలు యమునిచే శిక్షింపఁబడుదురనియును దుష్టులకు నీతిబోధ గావించినాఁడు.

## ఘనత

ఆ. సకల తీర్థములను ♦ సకలయజ్ఞంబుల
తలలు గొఱుగకున్న ♦ ఫలములేదు
మంత్రజలముకన్న ♦ మంగలిజలమెచ్చు॥ వి॥

## వి ర క్తి

ఆ. బాలచనులు పూల ♦ బంతులఁబోల్తురు
పాలుమాలినట్టి ♦ భ్రష్టులవని
మాంసఖండమందు ♦ మఱియేమి యున్నది॥ వి॥

## కవిఘనత

ఆ. కామిగానివాఁడు ♦ కవిగాఁడు రవిగాఁడు
కామిగాక మోక్ష ♦ కామిగాఁడు
కామిమైనవాఁడు ♦ కవియగు, రవియగు॥ వి॥

క. రవి కననిది కవిఁగనును
కవిఁగనని చోటు ♦ రవియుఁ గానఁడు ధరలో
రవికన్న మిగుల నెక్కుడు
కవివై విలసిల్లు నీవు ♦ గానవె వేమా!

కవిపై వేమనయోగికున్న యభిప్రాయము లోకబాంధవునికన్న మిన్నయని సూచించినాఁడు. వేమనసూక్తులు రానురాను సమస్యలుగను, పాటలుగను, ఆంధ్రావనియం దలరారుచున్నవి.

## గౌరవింపఁ దగినవారు

ఆ. తల్లి కెదురుకొనుటఁ ♦ దండ్రి కెదురుకొనుట
యన్న కెదురుకొనుట ♦ యరయమూఁడు
పాతకములనెఱిఁగి ♦ వర్తింపగావలె॥ వి॥

వేమనయోగి సూక్తులు యెంతనీతిబోధకములై రాణింపుచున్నవో! ఆహా! యేమి యుపదేశము! యేమి యాదేశము!

## *శాస్త్రవిజ్ఞానము

ఆ. కుక్కగఱచెనేని ♦ కూయనీయక పట్టి
ప్రక్క విఱుఁగఁదన్ని ♦ పండఁబెట్టి
నిమ్మకాయదెచ్చి ♦ నెత్తిన రుద్దిన
కుక్కవిషముదిగును ♦ కుదురు వేమ.

ఆ. వేముచెక్కఁదిన్న ♦ విషరోగములువాయు
దేహకాంతిగలుగు ♦ దృఢముఁ గలుగు
తినఁగఁ దినఁగఁ దదియె ♦ తీయగానుండును॥ వి॥

ఇట్టి వైద్యానుభవ పద్యములు పెక్కులున్నవి.

ఆ. నాగుపాముఁ గన్న నంది బ్రాహ్మణుఁ గన్న
చెవుల పోతుఁ గన్న ♦ చేటువచ్చు
గరుఁడని గనుఁగొన్న ♦ ఘనకోర్కెలీడేరు॥ వి॥

ఆ. ఎంత భూమిదిరిగి ♦ యేపాటుపడుచున్న
నంటనీయక శని ♦ వెంటఁ దిరుగు
భూమి క్రొత్తదైన ♦ భోక్తలు క్రొత్తలా॥ వి॥

ఆ. గూబచేర గృహము ♦ గునిసి పాడుఁగఁబెట్టి
వెళ్ళిపోదు రెంత ♦ వెఱ్ఱివారీ
గూబ గృహముకేమి ♦ కూర్చురాకర్మంబు?॥ వి॥

---

* మహాయోగి వేమన కవీంద్రుని, శాస్త్రవిజ్ఞానపద్యములు అనఁగా వైద్యము, బంగారుయోగములు, జ్యోతిషము, లోహములు, శకునములు, పశుపక్షి, జంతుజాలములు, మాలికారహస్యములు; మొదలగునవి యేర్చికూర్చిన గ్రంథమును సిరికి అప్పలస్వామిగారు ముద్రింతుమని నాకు హామీయిచ్చియున్నారు. త్వరలో వెలువడఁగలదు. అభిమానులద్దానిని చదువగలరని కోరుచున్నాను—

ఆ. విప్రులెల్లఁ జేరి ♦ వెఱ్ఱికూఁతలుగూసి
సతిపతులను గూర్చి ♦ సమ్మతమున
మును ముహూర్తముంచ ♦ ముండెట్లుమోసెరా?॥ వి॥

క. సున్నమునఁ దిన్నవానికి
నున్నతమగు స్వర్గమేది ♦ యుండును? జూడన్
వన్నెకు మించిన సున్నము
యున్నతమగు బ్రహ్మమునకు ♦ యుపమెది వేమా?

ఆ. శాంతసింధురంబు ♦ కడుపిత్తవ్యాధికి
నొసఁగు తేనెతోను ♦ నొసర నిడిన
దనరు దేహబలిమి ♦ ధన్యుడై యుండురా!॥ వి॥

వేమన యోగీంద్రుని వివిధశాస్త్ర విజ్ఞానమును యెంత వివరించినను తనివితీరదు.

## నీతి

శా. అంగమ్మాలినవాఁడు దాతయగునా, ♦ వైదారు గొడ్డేరులున్
గంగానర్మద సింధు గాతమగునా, ♦ గంగెద్దు శాభర్ణముల్
శృంగారించిన శంభు తేజియగునా, ♦ క్షీరాబ్ధిలో నెప్పుడున్
కొంగ స్నాంచిన రాజహంసమగునా, ♦ గోరాజ వేమాహ్వయా?

ఆ. సతులు, సుతులు మాయ ♦ సంసారములు మాయ,
ధనము, ఘనము మాయ ♦ తలఁపు మాయ
తెలియనీదుమాయ ♦ దీనిల్లుపాడాయ॥ వి॥

ఆ. తల్లి దండ్రిమీఁద ♦ దయలేని పుత్రుండు
పుట్టనేమి; వాఁడు ♦ గిట్టనేమి?
పుట్టలోన చెదలు ♦ పుట్టవా? గిట్టవా?॥ వి॥

ఆ. పట్టు పట్టరాదు ♦ పట్టి విడువఁగరాదు
పట్టెనేని బిగియఁ ♦ బట్టవలయు
పట్టి విడుటకన్న ♦ పడిచచ్చుటయెమేలు॥ వి॥

ఆ. ఎఱుక లేని దొరల ♦ నెన్నాళ్ళు కొలిచిన
బ్రదుకు లేదువట్టి ♦ భ్రాంతిఁగాని
గొడ్డుటావుపాలు ♦ గోఁకితే చేపునా?॥ వి॥

ఆ. ఎద్దుకైనఁ గాని ♦ యేడాది తెల్పిన
మాట దెలిసి నడుచు ♦ మర్మభాతిఁగి
మొప్పె తెలియలేఁడు ♦ ముప్పదేండ్లకునైన॥ వి॥

ఆ. పడుచు నిచ్చువానిఁ ♦ బద్య మిచ్చినవాని
కడుపు చల్లఁ జేసి ♦ గౌరవమున
నడపలేనివాఁడు ♦ నా లంజకొడుకురా॥ వి॥

ఏమి? యీ నీతుల పూతలుగల పద్యరత్నములను ఆంధ్రుల కర్పించిన మహాయోగి ఋణము నాంధ్రులెట్లు తీర్చుకొందురో?

లో క ులు

ఆ. తప్పు లెన్నువారు ♦ తండోప తండంబు
లుర్విజనులకెల్ల ♦ నుండుఁ దప్పు
తప్పు లెన్నువారు ♦ తమతప్పు లెఱుఁగరు॥ వి॥

ఆ. ఆలివంకవారు ♦ ఆప్త బంధువులైరి
తల్లి వంకవారు ♦ తగినపాటి
తండ్రివంకవారు ♦ దాయాది పగవారు॥ వి॥

ఆ. కులము గలుగువారు ♦ గోత్రంబు గలవారు
విద్య చేత విఱ్ఱ ♦ వీఁగువారు
పసిఁడిగల్లువాని ♦ బానిసకొడుకులు॥ వి॥

లోకులయొక్క పోకడలు నిర్మొగమోటముగా ప్రకటించినాఁడీ మహాజ్ఞాని.

## హెచ్చరిక

ఆ. హృదయమందు నున్న ♦ యీశుసిఁ దెలియక
శిలల కెల్ల మ్రొక్కు ♦ జీవులార
శిలల నేమియుండు ♦ జీవులందేగాక ॥వి॥

ఆ. సతులు జపతపములు ♦ సలుపంగసాగితే
పురుషులేల యికను ♦ పుడమిలోనఁ
పాప మెంచవద్దు ♦ పట్టి శిక్షింపుఁడీ
పుణ్యపురుషులెల్ల ♦ భువినివేమ.

ఆ. పరసతి గమనంబు ♦ ప్రత్యక్ష నరకంబు
అరయ నిందలకును ♦ నాలయంబు
పురుషుఁడు వినిఁ జంపు ♦ భూపతి నొప్పించు ॥వి॥

ఆ. పసుపు వన్నె వేఱు ♦ పాలేక వర్ణమా
పుష్పజాతి వేఱు ♦ పూజయొకటి
దర్శనములు వేఱు ♦ దైవంబొక్కటి ॥వి॥

ఆ. చంపఁదగినయట్టి ♦ శత్రువు తనచేత
చిక్కనేని కీడు ♦ చేయరాదు
పొసఁగ మేలుచేసి ♦ పొమ్మనుటేచాలు ॥వి॥

బహుళ జనానీకమునకు, బహువిధ హెచ్చరికలు చేసినాఁడు. చక్కనినీతులు, సరసమైన పదజాలము. తేటతెల్లముగా మాటలనే పద్యములుగామార్చి ప్రజలను హెచ్చరించిన శ్రీ వేమనయోగికి జోహారులు.

## వేమన మహాకవి కాడా!

ఆంధ్రకవులలో వాగనుశాసనులు, కవిబ్రహ్మలు, ప్రబంధపరమేశ్వరులు, కవిరాజులు, మహాకవులునుకలరు. పెక్కుమంది కవిపుంగవులు బిరుదములనే సార్థకనామములు గలవారుగా గలరు. కాని; వేమన కవియను బిరుదమును నోచుకోలేదు. కవియేకాదు, "మహాకవి" అను బిరుదమునకు తగినవాఁడు. ఆయన కవితాధార అసమానమైనది. ఆయన ప్రకృతి పరిశీలనాశక్తిని పరీక్షించు వారలాయనను, మహాకవియని పేర్కొనక తప్పదు.

"శబ్దశాస్త్రజ్ఞానము, భావవైశాల్యము, వర్ణనాచాతుర్యము, తత్త్వవిజ్ఞానము, కల్పనాశక్తి, ఉపమాన సంధానశక్తి, విమర్శన జ్ఞానము, శాస్త్రవిజ్ఞానము, సత్యము, లోకానుభవము, నీతిబోధ, వచోసౌలభ్యము, సహజధార," ఇవి కవికుండవలసిన లక్షణములు. ఈ లక్షణములతో లక్షణోపేతుండగు వేమన "మహాకవి" అన్నచో కాదనుట కెంతటివారి కైనను, గుండెచాలదు, ధైర్యముండదు. ముమ్మాటికి అడ్డుచెప్పువారెవ్వరు నుండరు-లేరు.

ఆ. నిక్కమైనమంచి ♦ నీలమొక్కటిచాలు
తళుకుబెళుకురాళ్ళు ♦ తట్టెడేల?
చదువపద్యమరయఁ ♦ జాలదాయొక్కటి ॥వి॥

ఆ. గాజుకుప్పెలోన ♦ గడగుచు దీపంబ
దెట్టులుండుజ్ఞాన ♦ మట్టులుండు
తెలిసినట్టివారి ♦ దేహంబులందును ॥వి॥

పై పద్యములందలి యుపమానములు, ప్రకృతిపరిశీలనము, భావము, భాష, సహజధార యెంతచక్కగనున్నవో చదువరులే పరిశీలింతురుగాక! తనకు తెలిసినదానిని నిర్భయముగా లోకులకు బోధించు

ధైర్యము, ప్రపంచ వ్యవహారములందలి సూక్ష్మదృష్టి, తిట్టుచునే నవ్వించు హాస్యకుశలత మొదలగు కవితాగుణములు యేకీభవించిన మూర్తి వేమన. ఈ గుణములన్నియు వేమనను సృష్టిచేయునపుడు, బ్రహ్మ యుపయోగించిన మూలద్రవ్యము లేమో! తెలుగుతల్లి అఖండ తపఃఫలమే వేమన మహాకవి యేమో; లేదా! ఆంధ్రుల యదృష్టఫలమే వేమన యేమో!

## చక్కనిపద్యములు

ఆ. గంగిగోవుపాలు ♦ గరిటెడైనను జాలుఁ
గడివెడైననేమి ♦ ఖరముపాలు
భక్తిగలుగుకూడు ♦ పట్టెడైనచాలు॥ వి॥

ఆ. గంగపాఱునెపుడు ♦ కదలనిగతితోడ
ముఱికివాఁగుపాఱు ♦ మ్రోతతోడ
పెద్దపిన్నతరము ♦ పేరిమియీలాగు॥ వి॥

ఆ. నేరనన్నవాఁడు ♦ నెఱజాణమహిలోన
నేర్తునన్నవాఁడు ♦ నిందఁజెందు
ఊరకున్నవాఁడు ♦ యుత్తమయోగిరా॥ వి॥

ఆ. మిరెపగింజ చూడ ♦ మీఁదనల్లఁగనుండు
గొఱికి చూడలోనఁ ♦ జుఱుకుమనును
సజ్జనులగు వారి ♦ సారమిట్లుండురా॥ వి॥

ఆ. అల్పజాతివాని ♦ కధికారమిచ్చిన
దొడ్డవారినెల్లఁ దోలిదిరుగుఁ
చెప్పుఁదినెడి కుక్క ♦ చెఱకు తీపెఱుఁగునా॥ వి॥

ఆ. కోపమునను ఘనత ♦ కొంచెమైపోవును
గోపమునను మిగుల ♦ గోడుగలుగు
గోపముఁడచనేని ♦ గోరికలీడేరు॥ వి॥

ఆ. ఇనుము విఱిగెనేని ♦ యినుమాఱు, ముమ్మాఱు
కాఁచి యతుకవచ్చుఁ ♦ గ్రమముగాను
మనసు విఱిగెనేని ♦ మఱిచేర్చరాదయా॥ వి॥

ఆ. తనకు ప్రాప్తిలేక ♦ దాతలివ్వరటంచు
దోషబుద్ధిచేత ♦ దూఱుబెల్ల
ముక్కువంకఁజూచి ♦ ముకురంబుదూఱుట॥ వి॥

ఆ. చంపఁదగిన యట్టి ♦ శత్రువు తనచేతఁ
జిక్కెనేని కీడు ♦ సేయరాదు
పొసఁగ మేలుచేసి ♦ పొమ్మనుటెచాలు॥ వి॥

V.R. NARLA MEMORIAL LIBRARY ★ V.R. NARLA D.P.R.I. Acc. No.

ఇట్టి పద్యములు వందలాది చూపవచ్చును. ఇట్టి కవిత్వ ప్రాభవముగల వారెవ్వరేని, ఆంధ్రదేశమునందు కలరా? లేరు. అట్టి యెడ, యిట్టి కవివరుఁడు, "మహాకవి" అను సార్థకబిరుదమును పొందవలదా?

అందువలననే, నేను "మహాకవి వేమనయోగి" అను శిరసీ చరిత్ర గ్రంథమునకు నామముంచితిని—

ఇఁక, "వేమనయోగి" అను విషయమై చర్చింతము.

వేమన మహాయోగి కాఁడా!

మహాయోగి వేమనార్యుని ప్రతిభావిశేషములను, "కవిరాజహంసలు" బ్రహ్మశ్రీ శ్రీవేంకటి పార్వతీశ్వర కవులు, తమ కావ్యకుసుమావళిలో రచియించియున్నారు.

సీ. కలిమిలేములనొక్క ♦ కంటనేచూచిన
ప్రాకృతఫలభోగి ♦ రాజయోగి
తప్పునొప్పును నొక్క ♦ త్రాసునే తూచిన
ఘననిర్మలోద్యోగి ♦ కర్మయోగి

తెలివి మఱుపునొక్క ♦ తెరలోన దాఁచిన
సంగవిరాగి, వి ♦ జ్ఞానయోగి
భవము నాశమునొక్క ♦ బండినే పూఁచిన
గురు గుహాంతర్యాగి ♦ పరమయోగి

తే. రాజదమరేంద్ర నిభమహా ♦ రాజభోగి
తర్కసిద్ధాంత తథ్య, మి ♦ థ్యావిభాగి
తత్త్వమస్యాది సత్య, మం ♦ ప్ర ప్రయోగి
విశ్వమాయా పరిత్యాగి - వేమయోగి॥ ౧

సీ. వెలినుండి సకలంబు ♦ వెలయింపఁగల వెల్గు
కడమూల నుండియే ♦ కన్నవాఁడ
విశ్వమంతటనిండి ♦ వినరాని గానంబు
వెలుపలనుండియే ♦ విన్నవాఁడ
అందక యూరించు ♦ నారముగ్గినపండు
నున్నచోటన, యందు ♦ కొన్నవాఁడ
చిక్కక జగములఁ ♦ జిక్కించు కొనుచిక్కు
కొననుండియే విప్పి ♦ కొన్నవాఁడ

తే. గులక రాళ్ళలో మణులేరు ♦ కొన్నవాఁడ
ఘోరవిషములో నమృతంబుఁ ♦ గొన్నవాఁడ
కటికి చీఁకటిలో వెల్గుఁ ♦ గన్నవాఁడ
పరమ యోగీంద్ర! వేమభూ ♦ పాలచంద్ర!॥ ౨

సీ. చిగురాకులందు, సం ♦ జీవనీఫలముల
నుంచి యుందఱకు, నం ♦ దించినావు
పూవుగుత్తులలోన ♦ బోధామృతరసంబు
నుంచి యుందఱకు, వి ♦ న్పించినావు

తేటమాటలలోన ♦ దివ్యసంగీతంబు
నుంచి యందఱకు, వి ♦ న్పించినావు
అంతరంగంబులో ♦ నానంద కైవల్య
మునుంచి యందఱకుఁ, ♦ బంచినావు

తే. మంచిచెడ్డల గతు లేర్ప ♦ రించినావు,
పొంచిన విరోధులను నిరో ♦ ధించినావు
పంచకరణంబులను, సుమా ♦ లించినావు
పరమయోగీంద్ర! వేమ భూ ♦ పాలచంద్ర!॥ 3

సీ. కన్నులఁ దెఱువని ♦ చిన్నపాపయుఁగూడఁ
దిలకింపఁగలిగె నీ ♦ తెలివిలోనఁ
జైతన్య మెఱుఁగని ♦ రాతిబొమ్మలు గూడఁ
బులకింపఁగలిగె నీ ♦ పలుకులోన
నోరైన నెఱుఁగని ♦ క్రూరజంతువులుఁ గూడఁ
బ్రేమింపఁ గలిగె ♦ ప్రేమలోన
జీవంబెఱుంగని ♦ చీకుమ్రాకులు గూడఁ
జిగురింపఁగలిగె నీ చేతిలోన

తే. అమృత మోహన విగ్రహా! ♦ యమృతభాషి
యమృతభావ సమన్విత ♦ యమృత కరుఁడ
పరమపదభోగి, నిజకర్మ ♦ ఫలవిరాగి
సకల గుణసాంద్ర : వేమన ♦ సుకవిచంద్ర!॥ ౪

సీ. విబుధ వర్యులు మొదల్ ♦ వెత్రేవాతల దాఁక
వేమన్న! నీ సూక్తి ♦ వేదమయ్యెఁ
గాలవృద్ధులు మొదల్ ♦ బాలపాపల దాఁక
వేమన్న! నీమాట ♦ వేదమయ్యె

సోమయాజులు మొదల్ ♦ రామచారులదాఁక
　　వేమన్న! నీస్తోత్ర ♦ విదితమయ్యె
బ్రహ్మతత్త్వము మొదల్ ♦ పరమాణువులదాఁక
　　వేమన్న! నీశక్తి ♦ విపులమయ్యె

తే. అఖిలమతముల నీ బోధ ♦ లతుకుపెట్టె
నఖిలజాతుల నీ సీమ ♦ మానపెట్టె
నఖిల శక్తుల నీ తత్త్వ ♦ మాసపెట్టె
నఖిల గుణభాగి వీవు వే ♦ మన్నయోగి॥ ౫

సీ. ఆదివర్ణంబుతో ♦ నంత్యవర్ణంబును
　　సమకూర్చి పద్యంబు ♦ చదివినావు
దివ్యవిభూతితోఁ ♦ దిరుమణి చూర్ణంబు
　　ఘనయోగముద్రలోఁ ♦ గలిపినావు
అల్లాపటంబున ♦ హరిహరబ్రహ్మలఁ
　　బంచవర్ణములఁ జి ♦ త్రించినావు
బ్రహ్మసూత్రంబుతోఁ ♦ బ్రకృతిసూత్రంబును
　　బిరిపెట్టి త్రాడుగాఁ ♦ జేసినావు

తే. సకలమతముల నొకత్రోవ ♦ జరిపినావు
నిఖిలజాతుల నొకయింట ♦ నిలిపినావు
అఖిలశక్తుల నొకచోటి కనిపినావు
పరమయోగీంద్ర! వేమ భూ ♦ పాలచంద్ర॥ ౬

బ్రహ్మశ్రీ వేంకట పార్వతీశ్వర కవిబంధరములు షడ్జమస్వరములో "వేమన, మహాకవి, మహాయోగి" అని గానముచేసి, "మహాయోగి" అను స్థిరస్థాయియైన బిరుదపత్రమును సమర్పించఁగా నీక నందియమేల? వేదముల తుదనుబుట్టినవి యుపనిషత్తులు.

వీనినే వేదాంతములందురు. లోకకళ్యాణమును గూర్పనుద్భవించిన పవిత్రవాఙ్మయము వేదములు. లోకమున కుపయోగకరములైనవి వేదాంతములు.

విశ్వశ్రేయస్కరమైనది కావ్యము. వేదసారమును కావ్యరూపముగా కవిత్వమల్లిన వేమనయోగి "వేదాంతకవి" యని మనము వాకొనవలయును.

### తనను గూర్చి

ఆ. కవితఁగూర్పఁబుద్ధిఁ ♦ గల్గజేసెనజుండు
సముచిత మతితోడఁ ♦ జక్కఁగాను
యొనర సంధ్యనిష్ఠ ♦ హోమతర్పణములఁ
జేఁగి కల్పనంబుఁ ♦ జేసె వేమ.

ఉ. కూటికిలేని వానివలెఁ ♦ గోపములేకను నెల్లతావులన్
మాటికి మాటికిన్ మఱియు ♦ మాటకు మాటకుఁ బద్యపద్ధతిన్
ధాటి నెఱుంగ జెప్పుచును ♦ ధారుణిలో శివరూపధారియై
మాటికి నున్న వేమన స, ♦ మానము నెవ్వరు యుర్వి వేమనా!

క. వానను దడియనివారును
పూనిక వేమన్న చేతఁ ♦ బొరయనివారున్
నానాదిక్కుల వెదకిన
గానము రా నెంతవాని ♦ గానము వేమా॥

ఉ. ఒక్కఁడు రోగియాయె, మఱియొక్కఁడు దిక్కులఁద్యోగియాయె వే
ఱొక్కఁడు భోగియాయె, నటుఁ ♦ డొక్కఁడు చక్కని యోగి।
యాయెఁదా
నొక్కఁడు రాగియాయె, నిను♦బోలుమహాత్మునిఁ గానమెచ్చటన్
నిక్కము నిన్నిరూపములు ♦ నీకును జెల్లును రన్న వేమనా!

ఉ. ఎప్పుడు చూచినన్ యితర ◆ మేమియుఁజూడక ముక్తియందుఁగన్
తెప్పలమాసి మాయకను ◆ రేయిబవళ్ళొక రీతినుండఁగాఁ
దప్పుల నొందఁజేయు, యమ ◆ ధర్మునిపాలికి నొందనేర్చునే!
చెప్పఁగనేమి వేమనకుఁ ◆ జెల్లును ముక్తినిధాన మన్నియున్.

క. విషయము లారసిన నొరయఁడు
విషయేంద్రియ పరదళంబు ◆ వేయఁగ మతిఁదా
విషమాది షట్కమును, దు
ర్విషయములను బొందకుండ ◆ వేమన నేర్చెన్
తెలిసిన యోగివేమన గ ◆ తిన్ శివరూపుఁడు యెల్ల తావులన్
వేదాంత రహస్యమెల్ల ◆ వేమన యెఱుఁగున్.

ఈ పద్యములు, వేమన ఘనుడగు తత్త్వజ్ఞుఁడనియు, జ్ఞానియనియు, "తానే బ్రహ్మమనియు" సంపూర్ణమగు విశ్వాసముతో ప్రకటించుకొన్నాఁడు. ఇందులకేమి యభ్యంతరమున్నది?

ఆ. బ్రహ్మవ్రాఁత కెదురు ◆ పల్కెడువాఁడును
ఆదివిష్ణు సూత్ర ◆ మడఁచువాఁడు
మూఁడు కనులవాని ◆ మొనపి నిల్చినవాఁడు
కానఁబడరు నీవు ◆ కాని వేమ.

ఏమి ధైర్యము, ఏమిసాహసము, ఇట్టి ఆత్మవిశ్వాసము, ఆత్మబలిమిగలవాఁడు "మహాయోగి" కాజాలఁడా?

"ఇలను శూద్రుఁడౌట ◆ యెఱుఁగరా వేమని
మనసు నతనితోడ ◆ మరులు కొనియె
కొలిచిరి ద్విజులెల్ల ◆ కోటానఁగోటులు॥ వి॥

కోటానగోట్లు బ్రాహ్మణు లీతనికి శిష్యులైరికదా! ఈయన మహాయోగి కానిచో; వారి కెట్లుపదేశమును చేయఁగలఁడు?

ఆ. బ్రహ్మఁజంపివిష్ణు ♦ భాగంబులోఁగల్పి
విష్ణుఁజంపి శివుని ♦ వీటఁగలిపి
శివునిఁజంపి తాను ♦ శివయోగి గావలె॥ వి॥

ఏమి సంకల్పము! ఈసంకల్పముచేతనే వేమనయోగి ప్రాపంచక విషయములను జయించినాఁడు.

ఆ. వేముఁడిట్లు చెప్పు ♦ వివరపువాక్యముల్
వేముఁడిట్లు పోవు ♦ వెఱ్ఱిపోక
పామరులకునెల్ల ♦ ప్రతిపక్షమైయుండు
పండితులకునెల్ల ♦ పరమువేమ.

తనమాటల విలువ నర్థముచేసికొని యంగీకరింపవలసిన వారు పండితులేయని బాహాటముగా వచియించినాఁడీ యోగిపుంగవుఁడు.

బట్టను గుఱించి

ఆ. తల్లిగర్భమందు ♦ తాఁబుట్టినప్పుడు
మొదలు బట్టలేదు ♦ తుదనులేదు
నడుమబట్టఁగట్ట ♦ నగుబాటుగాదొకో॥ వి॥

ఆ. సిగ్గువిడువకున్న ♦ శివసౌఖ్యమునులేదు
తగ్గ మొగ్గకున్న ♦ సిగ్గువిడదు
సిగ్గువిడచువాఁడు ♦ చిరకాలజీవిరా॥ వి॥

ఆ. సిగ్గువారలమని ♦ సృష్టిలోపలివారు
వెఱ్ఱివేమనఁగని ♦ వెరగుపడిరి
తనకుఁగల్గుసిగ్గు ♦ దైవమెఱుంగురా॥ వి॥

వేమనయోగి దిగంబరిగానుండె ననుటకు, పై పద్యములురుజావు చేయుచున్నది. ప్రాచీనపటములందును, దిగంబరస్వరూపములున్నవి.

దిగంబరిగానుండి దేశసంచారముచేయుటకు, సాధారణయోగులకు సాధ్యమగునా? తరమా? అది వేమన మహాయోగికే చెల్లినది.

## దైవ పద్ధతి

ఆ. పుస్సుఁగుపిల్లికేల ♦ పుట్టించెవాఁడన
కనకములతనకేమి ♦ కల్లఁజేసె
బ్రహ్మచేతలెల్ల ♦ పాడైన చేఁతలు॥ వి॥

సృష్టికర్తను విమర్శించినాఁడు. "బ్రహ్మయాలిబ్రాడుఁ బండి కేవులబ్రదెంప" అని, దూషించిన విమర్శకాగ్రేసరుఁడీ యోగి.

## దొంగ భక్తులు

ఆ. బ్రదుకు దెరువులేని ♦ బడుగులందఱు, పెద్ద
యోగి వరులమనుచు ♦ సాఁగిరాగ
బడవాండ్రు ముందు ♦ దండంబు విడుదురు॥ వి॥

ఆ. ఒడలు బడలఁజేసి ♦ యోగులమనువారు
మనసు కల్మషంబు ♦ మాన్పలేరు
పుట్టమీఁదఁగొట్ట ♦ భుజగంబుచచ్చునా?॥ వి॥

ఆ. కడుపు కోరగించి ♦ కన్నులు ముకుళించి
బిఱ్ఱ బిగుసుకొన్న ♦ బీదయోగి
యముని కారిగొత్తె ♦ యతఁడేమిసేయును॥ వి॥

దొంగయోగులు కొందఱు తాము సిద్ధులమని, మాంత్రికులమని, విరక్తులమని, తత్త్వజ్ఞులమని, వేషములువేసి, లోకులను మోసపుచ్చుచున్నారు.

"సర్వోపాయ పరిభ్రష్టా వేశ్యాభవతి తాపసీ" అనువట్లు యేవిధముగను జీవనము జరుగని వారలకీ యోగివేషములు, కోరిన

కోరికల సమకూర్చు కల్పవృక్షములువంటి వద్యోను. ఈ దాంభికులు లోకులను మోసగించుటయు, స్త్రీలమానములను చెఱచుటయు లేఱు చుగా జరిగించుచున్నారు. ఇట్టి ద్రోహులనుపట్టి శిక్షించుటకు ప్రతి వారును యత్నించవలసియున్నది.

ఆ. టిప్పణములు సేసి ♦ చప్పనిమాటలు
చెప్పుచుందు రన్ని ♦ శ్రుతులుస్మృతులు
విప్పిచెప్ప రేల? ♦ వేదాంతసారంబు॥ వి॥

ప్రాచీన గ్రంథములకు, విపులార్థములు, వ్యాఖ్యానములు వ్రాయుటగాదు. తత్త్వమును, విప్పిచెప్పవలయును. అని వేమనయో గీంద్రునియుద్దేశము. తన యుద్దేశానుసారముగనే వేదాంతసారమును, తేటతెల్ల మొనర్చెను.

గురువులు

ఆ. కల్లగురుఁడు గట్టు ♦ నెల్ల కర్మంబులు,
మధ్యగురుఁడు గట్టు ♦ మంత్రచయము,
ఉత్తముండు గట్టు ♦ యోగసామ్రాజ్యము॥ వి॥

ఆ. గతముచేసినట్టి ♦ కర్మబంధములెల్ల
పరిసిపోవు సత్య ♦ గురునివలన
కుమ్మరి కొక యేడు ♦ గుదియకు నొకనాఁడు॥ వి॥

సమర్థుఁడగు గురువు స్వశక్తితో నొకనిమిషమందు, శిష్యునకు జ్ఞానోదయమును గల్గించి, బ్రహ్మజ్ఞానిని చేయగలఁడు. శిష్యుని దేహ మందలి షట్చక్రస్థానముల నెఱిఁగి, మంత్రబీజాక్షరన్యాసముచేసి, మోకాళ్ళనుండి నాభివరకును, నాభినుండి హృదయము, కంఠము, దవడలు వఱకును, గురువు వేధింపవలయును. అద్దాన శిష్యుని పాపము లన్నియు నశించును. అప్పు డతనికి దివ్యత్వ మొదవును. కాని; యిట్టి సామర్థ్యముగల గురుశిష్యులు దొరుకుట దుర్లభము. శ్రీ కృష్ణభగ

వానునకు అర్జునుఁడు, రామకృష్ణపరమ హంసకు వివేకానందస్వామి యిట్టి శిష్యులు. ఆ గురువులకు, ఆ శిష్యులకు సరిపోయినది. అట్లే, రాచకీయములలో, మహాత్మాగాంధిగారికి పండిత జవహరిలాల్ నెహ్రూ తగిన శిష్యుఁడై, బాపూజీ ప్రతిభను ప్రపంచమంతటను వ్యాపింపఁజేయుచున్నాఁడు.

### రాజయోగము

ఆ. రాజయోగి మహిమ ♦ రాజయోగికిఁ గాక
యితర జనులకెల్ల ♦ నేమి తెలియుఁ
దాను దేవుఁడైన ♦ దైవమే కొలుచురా॥ వి॥

ఆ. రాజయోగమునను ♦ రాజత్వమునుబొంది
రాజరాజు దొడ్డ ♦ రాజనంగ
రాజయోగమున నె ♦ రాజశేఖరుఁడాయె॥ వి॥

ఆ. రాజయోగమూని ♦ తేజమందుట ముక్తి
తేజ మందకున్న ♦ దేబెలరయ
మర్మరహితగురుని ♦ మహిఁ జేరవలెనయా॥ వి॥

వేమనయోగి, తాను రాజయోగిననియును, రాజయోగమును, యెల్లవారలుపూని సాధింపవలయుననియును బోధించినాఁడు.

### + వేదాంతము

ఉ. గట్టిగ నార్గురేడ్గురినిఁ ♦ గండలుకోసియు, నేవురకా పెండల్
గొట్టియు, ముగ్గురిల్లుచెడఁ ♦ గూల్చక ముక్తియుఁ గల్గనేర్చునా!

---

+ ఈ వేదాంతపద్యములన్నియు, ఏర్చికూర్చి, భక్తిజ్ఞాన వైరాగ్య క్రమములుగా భాగించి నా నేర్చినకొలఁది తాత్పర్యములు వ్రాసి "వేమన వేదాంతదర్పణము" అనుపేర, సిరికి అప్పలస్వామి గారిచే ప్రకటింపఁజేయ నిశ్చయించితిని—విజ్ఞులద్దానినిఁ జూడగలరని కోరుచున్నాను.

బొట్టును, బోనమును, భుజము • పొక్కులు, బూడిదపూతలూరకె
పెట్టుటగాక భూజనులు • పేర్మిని వేమనృపాలశేఖరా!

ఆ. నిన్నుఁ జూచనేని • తన్నుఁదా మఱచును
తన్నుఁజూచనేని • నిన్ను మఱచు
నేవిధముగ జనుఁడు నెఱుఁగు నిన్నునుఁ దన్ను॥ వి॥

వేదాంతసారము, వేమనయోగికి కరతలామలకమువలె నున్నదని యీ పద్యము ధృవపఱచుచున్నది.

ఆ. ఖేచరీముద్రకును • కీలెఱుంగఁగలేక
వాదులాడునట్టి • వారినెల్ల
త్రొక్కి నాల్కఁబట్టి • తుఁద గోయవలయురా॥ వి॥

ఖేచరీముద్రనే, లంబికాయోగమందురు. దీనిలో 1. బాహ్య ఖేచరి 2. అంతర్ఖేచరి అని రెండు విధములుగలవు. కనులు సగము మూసి, దృష్టిని నాసాగ్రమునందు నిలిపి చూచినచో మండలాకారమగు తేజోదర్శనమగును. మనఃప్రాణములు లీనముచేసి తెప్పలల్లార్పక చూచినచో "జగద్గురుండు" అగును.

ఆ. నాదములరఁజేసి • నాదంబుఁ బొంగించి
భేద మింతలేక • పెనఁగినపుడు
పాఱు కాల్వవలెను • పాఱులాయీనాదు॥ వి॥

లయయోగములో నాదశ్రవణము కలుగును. దశవిధనాదములు ఆత్మానందమును కల్గించును.

ఆ. నిటలదుర్గ మెక్కి • నిక్కి చూడఁగనె
కుటిల రూపకళలఁ • గూల్చు నెఱుక
పటుతరంబుగాను • పట్టిసాధి పుఁడీ॥ వి॥

షట్చక్రభేదనమగు కుండలియోగమును సాధించి "ఆరుతావరముల నంటగూర్చి" కడపట సహస్రారచక్రమును జేరవలయుననియు, అద్దాన అద్వైతానుభవము కల్గును. సంప్రజ్ఞాతసమాధియందే సగుణ స్వరూపము గోచరించును. దీనినే తేజోదర్శనమందురు.

ఆ. కనులు రెంటినడుమ ♦ కానంత నిలిపిన
బొమలు మీఱిచూడ్కిఁ ♦ బొందఁజేయు
క్రమముమీఱింగి లోన ♦ కాంతిని బట్టరా॥ వి॥

పై పద్యమే తేజోదర్శనమున కాధారము.

ఆ. కనుల చూపునిలిపి ♦ కాంతిని గమనించి
కాంచవలెను చిత్ర ♦ కళల దాఁటి
కోటకొమ్మఁజేరి ♦ కోర్కెలడంపరా॥ వి॥

పై తేజోదర్శనమును సాధింపఁగా నుపాస్యవస్తువు స్వరూపముగామాఱి, నిర్గుణము అనుభవమునకునువచ్చును. దీనినే ఆకాశము, బయలు అని చెప్పుదురు. ఈబయలందే బ్రహ్మముండును.

క. బయలున సర్వముఁ బుట్టును
బయలందే లీనమగును, ♦ బ్రహ్మంబనఁగా
బయలని మదిలోఁ దెలిసిన
బయలందే ముక్తి బట్ట ♦ బయలగు వేమా.

ఆ. బ్రహ్మమనఁగ నెటనొ ♦ పరదేశమున లేదు
బ్రహ్మమనఁగ దానె ♦ బట్టబయలు
తన్నుఁదా నెఱిగినఁ ♦ దానెపో బ్రహ్మంబు॥ వి॥

బ్రహ్మము తానే తప్ప వేఱుగాదనియు, "బ్రహం బ్రహ్మాస్మి" అను సూత్రమును ఋజువు పరిచినాఁడీ మహాయోగి.

రాజయోగ పరమావధియైన యద్వైతానుభవమును సాధించి, ప్రారంభములో నాచరించిన, ఆసనములు, ప్రాణాయామములు, హఠ యోగములు విడువవలెనని బోధించినాఁడు.

ఆ. ఏఁడుదాఁటి మెట్ట ♦ కేగిన పురుషుండు
పుట్టినరకుఁగొనక ♦ పోయినట్లు,
యోగపురుషుఁడేల ♦ నొడలిఁ బాటించురా॥ వి॥

స్వప్రయత్నముచేత బ్రహ్మానుభవమును సాధింపుఁడని ప్రజలను హెచ్చరించినాఁడు.

ఆ. ధాత్రిజనులకెల్ల ♦ దగ నెఱింగించెద
నొసర హరునిఁజూచి ♦ నుపమ యొకటి
మనసు చెదరనీక ♦ మహిమతోఁ జూడుఁడీ॥ వి॥

ఆ. తారకంబుఁ జూచు ♦ దారివేఱేకద్దు
సమముగానుఁ జూడఁ ♦ జక్కఁబడును
వెల్తిగానుఁ జూడ ♦ వెలుఁగెల్లఁ బాఱురా॥ వి॥

ఆ. వేదవిద్యలెల్ల ♦ వేశ్యలవంటివి
భ్రమలపెట్టి ఱేట ♦ పడఁగనీవు
గుప్తవిద్యయొకటి ♦ కులకాంతవంటిది॥ వి॥

వేమనయోగి జీవన్ముక్తి మార్గమును తానెఱిఁగి, యద్దానిని జనులకు బోధించుటకై శిష్యసమేతుఁడై దేశసంచారమును జేసెను. ఎక్కడేది లభించిన నది భుజించుచు, వీలుకలిగినపుడు, పరమాత్మ చింతనము చేయుచు, కాలక్షేపముఁ జేసినాఁడు.

క. పరమాత్ముని చింతనలోఁ
దఱచుగ నుండుటయే తగును ♦ ధరనాఁకటికిఁ
దిరి పెముని త్తి భుజించుచు
దొరవలె గృహవేదికంచు ♦ దొంగుము వేమా॥

ఇట్టివిధముగా, పరమగోప్యమగు వేదాంతమును, శేటతెల్లము గను, సూక్ష్మముగను, అందరికి అందుబాటుగను, ప్రబోధించిన మహాజ్ఞాని "మహాయోగి" అనుటయు సందియమేమి?

కావున వేమనార్యుఁడు, "మహాకవి" "మహాయోగి" యను బిరుదములతో, ఆచంద్రార్కమును విలసిల్లునుకదా!

## వేమన మతప్రచారము—శిష్యులు

వేమన యోగకాలమునాటికిఁ దేశములో వీరభాగవతములు, బలులు, భైరవపూజలు, కర్మకాండలు యెక్కువగానున్నవి. బ్రాహ్మణుని యాధిక్యమును నిరసించి నాశనమొనర్చుటకై "వీరశైవము, వీరవైష్ణవములు" పూనుకొనియున్నవి. బసవేశ్వరుఁడు వీరశైవమును, రామానుజాచార్యుల వారు వీరవైష్ణవమును సృష్టించిరి. ఈ రెండుమతములును, బ్రాహ్మణుల కర్మపద్ధతులను నిరసించినవి. బౌద్ధమతము వెల్వడినది. ఈ యవకాశములో పై రెండు మతములును వర్ణాశ్రమ విభేదశూన్యతను తగ్గించి, సర్వసౌభ్రాతృత్వము, బ్రాహ్మణ కర్మనిరాకరణమును సాధించుచు భక్తిని బోధించెను. ఈ రెండు మతములును "విశిష్టాద్వైతములే" మతస్థాపకుల మరణానంతరము వారిశిష్యులు, ప్రశిష్యులు దేశభాషలలో యనేక గ్రంథములు వ్రాసి, ప్రచారమొనర్చిరి.

హఠయోగులు, ఆకాశసంచారము, కామరూపము, పరకాయ ప్రవేశము, యిత్యాది చిత్రసిద్ధులు సాధించుచుండిరి. హఠయోగము సాధనము, అసంప్రజ్ఞాతసమాధి సాధ్యము. దానినే రాజయోగమందురు. హఠయోగమును బోధించువారలు దానిఫలము రాజయోగమని యెంచి సాధింపవలయునని ప్రబోధము చేయుచుండిరి.

వేమన పూర్వులు వీరశైవ మతావలంబకులు. ఆమతము నను సరించి యాయన రాజయోగ పరమావధియైన యద్వైతానుభవమును

సాధించెను. బ్రాహ్మణుని ఘనత నాశనముచేసి, సర్వసోదర సమానత్వ బుద్ధితో, సృష్టియంతయు నొక్క కుటుంబముగఁ జేయవలయునన్న పెనుకోర్కెగల మహావ్యక్తి.

"ఉర్వివారికెల్ల ♦ నొక్కకంచముఁ బెట్టి
పొత్తుగుడిపి కులము ♦ పొలయఁజేసి
తలను చెయ్యిఁబెట్టి ♦ తగనమ్మఁజెప్పరా॥ వి॥

అని గంభీరస్వరముతో బోధించినాఁడీ మహాయోగి. శ్రీ మహాత్మాగాంధిగారి తత్త్వమిదిగదా! ఈ సూత్ర మవలంబించియే బాపూజీ స్వతంత్ర భారతదేశమును మనకు సమర్పించినాఁడు.

వేమనయోగి శివాద్వైతమును బోధించెను. తాను చెప్పినట్లే చేసి చూపించినాఁడు. తాను చెప్పుట, చేయుటలలో జతుప్రదుఁడయి నట్లే దూఘియగుచున్నది.

ఈయన చేసిన మతబోధ; ఉపనిషత్తులు, భగవద్గీతలపై నాధారపడినట్లుండును. భగవదనుగ్రహముచే తనకు లభించిన కవితా శక్తిని పామరరంజకముగా పక్షీవలె పాడినాఁడు. ఆపాటలే పద్యములు. ఆపద్యము లొకచోట కూర్చుండి వ్రాసినవికావు. ఆయా సందర్భములలో, ఆయాప్రశ్నకు జవాబులుగా ఆశుధారగా, చెప్పిన తేటతెల్లపుమాటలే ఆ పద్యములు. ఆ పద్యజాలమును, శిష్యగణము సేకరించి, వ్రాసి కంఠతా వల్లెవేయుచుండిరి. చాలవరకు శిష్యపరంపరగా వినికిడివలన వచ్చిన పద్యములే నేఁడు మనకు లభించుచున్నవి.

సప్తాజ్ఞలు

పరోపకారమే పరమధర్మముగాగల యీ యోగిపుంగవుఁడు శిష్యులను వెంటనిడుకొని, దేశదేశములు సంచారమొనర్చెను. తన మతావలంబకులకు యేడు సిద్ధాంతములను సూచించెను. (1) దొంగ

తనము చేయరాదు, (2) ఎల్లప్పుడును భూతదయగలిగి యుండవలెను, (3) ఇతరులమనసు నొప్పింపరాదు, (4) ఉన్నదానితో తృప్తిజెంద వలయును, (5) ఇతరులను మత్సరింపరాదు, (6) కోపము విడువ వలెను, (7) ఈశ్వరారాధన యెల్లప్పుడును చేయుచుండవలెను.

పై నియమములను మాత్రము సదా యాచరింపుడని సర్వ మతసారమును శిష్యులకుపదేశించెను.

వేమన పలుచోట్లకువెళ్ళి పలువురకు తనమతబోధగావించినట్లు రూఢియగుచున్నది. తాను వెళ్ళిన చోట్లనెల్ల మతవిషయములు, సాంఘిక దురాచారములు, సామాన్యనీతులు, పద్యములుగా చెప్పి బోధించుచు తనకుదొరకినదానినితినుచు, ఉండవలసినస్థలముందుండుచు అవకాశవేళలయందు పరమేశ్వరుని ధ్యానించుచు "శివరూపధారిని" "కవిని" అను భావముతో కాలక్షేపము చేసినాఁడు.

వేమనశిష్యులలో కొందరు కవులు గలరు. ఒకకవి యీయన చరిత్రము."వేమన్నచరిత్రము" అను ద్విపదకావ్యమును రచియించి నాఁడు. కటారుపల్లెలో నుండఁగా నక్కడ కొందరు శిష్యులు చేరిరి. కటారుపల్లె వేమన్న యిట్టివాఁడే.

"బాలచంద్రవేమ ♦ భవ్యనామ" అను మకుటముతో కొన్ని పద్యములున్నవి. అవి యీయన శిష్యులే రచియించిరి. భద్రగిరి స్వాములవారు వేమనశిష్యుఁడే.

కొందరు బంగారుయోగమును సాధించుకొనుటకై శిష్యులైరి—తంజావూరి రాజులు వేమనచే బంగారము చేయించవలెనని గురువుగా పూజించిరి. రాచనగరిలో చిత్రపటమును వ్రాయించి పూజించినారు.

అనేకులు వివిధకోర్కెలపై శిష్యులై వేమనకీర్తిని వ్యాపింప జేసినారు - ఈ మహాయోగి కీర్తి శాశ్వతముగ నిలచినది.

## వేమనవంటివారు

ఆంధ్రదేశమునకు పరిసర దేశములగు (1) కర్ణాటక (2) మహారాష్ట్ర (3) అరవదేశములు గలవు. ఈ దేశములో మహాకవి వేమనవంటివారు కొందరు గలరఁట. నాకు కర్ణాటక, మహారాష్ట్ర అరవ భాషలయం దేమాత్రమును ప్రవేశములేనందున వారినిగూర్చి కూలంకషముగా వ్రాయజాలను. వినికిడివలనను, కొన్నిగ్రంథముల వలనను, నాకు తెలిసిన కొద్దిపాటివిషయములను క్లుప్తముగా, వ్రాయుదును—

## సర్వజ్ఞమూర్తి

సర్వజ్ఞమూర్తి సర్వవిధముల మన వేమనను పోలినవాఁడు. ఈయన కర్ణాటకుఁడు. బ్రాహ్మణునకు కుమ్మరి వితంతువునకు 1760 సం॥లో పుట్టినఁట. వేమనవలెనే యీతనికిని తనశక్తియం దెక్కువ నమ్మకము గలదఁట. పెద్దలయెడ వినయ విధేయతలు, సంసారభోగములు ఓర్పు, కావలెనని బోధించినాఁడట. వేమనకవిత్వమునకు సర్వవిధముల సాటియగుదానిని "త్రిపది" అనుగీతములలో రచియించినాఁడట. ఇవి సుమారు ౬ వేలు గీతములు గలవఁట.

"సర్వజ్ఞ వేమన సంవాదము" అను సమానార్థ బోధకములగు పద్యములు కన్నడభాషలో గలవఁట. సర్వజ్ఞమూర్తివంటివారు పెక్కుమంది స్త్రీపురుషులు గలరఁట.

## తుకారామ్

ఈయన మహారాష్ట్రుఁడు. వేమనవంటివాఁడు. శివాజీకి సమకాలికుఁడై, మహారాష్ట్రులం దైకమత్యము, సర్వసమ్మతమగు మతమును, బోధించి సర్వజనులచేత సమాదరింపఁబడినాఁడట. శూద్రుఁడట. 1608 లో పుట్టినఁట. ఈతఁడు భౌతికసంబంధములేని మహావ్యక్తియట.

4600 పదములుగల గ్రంథమును రచించినాఁడట. వేమనవలెనే యీయనయు ఉపనిషత్సారమునే బోధించినాఁడట. మహారాష్ట్రిలలో తుకారాంవంటివారు చాలమంది గలరట. చాల మహిమగల కథలు తుకారాంనుగూర్చి చెప్పుదురఁట.

## అవ్వాయి

ఈ కవయిత్రి అరవదేశీయురాలు. అరవభాషలోఁ జక్కని నీతులుగల గ్రంథమును ఆకారాది నియమములో (1) ఆత్తిసూడి 108 సూత్రములు (2) కొన్రైవేందన్ 91 సూత్రములుగలదానిని రచియించినదఁట. ఈకవయిత్రి కవిత్వము చాల ప్రసిద్ధమైనదని ప్రతీతిగలదఁట. మన సుమతీ శతకమువలెనే యీమెగ్రంథమును పాఠశాలలలో వాడుచుందురట. "అవ్వగారి మవ్వపునీతులు" అని హనుమత్సూర్య కవు లాంధ్రీకరించిరఁట. అవ్వ "అవ్వైయ్యకురల్" అను వేదాంత గ్రంథమును రచియించినదఁట.

## అరుణగిరినాథుఁడు

ఈయనద్రావిడకవి. 1465 లో జన్మించెనఁట. శూద్రకులజుఁడు. సహజ పాండిత్యముఁగలవాఁడు. వేశ్యాలంపటత్వమునుండి విముఖుఁడై సన్యాసియై "తిరుప్పుహాళ్" అనేకావ్యమును 16000 పదములతో వ్రాసెనఁట. పండితపామరవేద్యముగా నీతని పదములున్నవఁట. "కందరనుబూతి" "కందరలంకారము" అను గ్రంథములనుకూడ రచియించినాఁడట. మన వేమనవలె యీయన భాష మృదుమధురముగా నుండునఁట.

## తిరువళ్ళువరు

ఈయన బ్రాహ్మణునకు, ఛండాలస్త్రీకి జన్మించినాఁడట. చాల పూర్వుడనియు, "కురళ్" అను ప్రఖ్యాతగ్రంథమును వ్రాసెననియు,

సుఖమై సంసారిగనుండి అతిథిసత్కారములు జరుపుచు, కర్మనిష్ఠుడై, సత్యము, నీతి మొదలగు నయమార్గములను పాటించుచు అనేకాద్భుతములను తన జీవితములో జూపించినాఁడనియు చెప్పుదురు. ధర్మార్థకామములలో నొక్కొక్కదాని యంగములను ప్రత్యేకముగా సూక్ష్మదృష్టితో విభజించి 1380 పద్యముల గ్రంథమును వ్రాసెనఁట, దీనిని కనుపర్తి వెంకటరామ శ్రీవిద్యానందులవారు "త్రివర్గదీపిక" అను పేర నాంధ్రీకరించిరి. మన వేమన్నకు నీయాయనకు చాల పోలిక లున్నవఁట—

## వేమన ననుసరించినవారు

మన తెలుఁగువారిలో వేమన శిష్యప్రతిశిష్యులు, ఆమతమువంటి మతము నాశ్రయించినవారు పెక్కుమంది కలరు. వీరిలో చాలమంది వేమన ననుసరించినవారే.

## పోతులూరి వీరబ్రహ్మము

ఈయన విశ్వబ్రాహ్మణుఁడు. కర్నూలు మండలమందలి పోతలూరులో పదునేడవ శతాబ్దములో జన్మించెను. చిన్నతనమునందే యనేకాద్భుతకార్యములు చేసెను. చచ్చినవారిని బ్రతికించెను. ఊరిదేవతచే నూడిగము చేయించెను.

ఈయన వేమనమతము నాశ్రయించి, బహిరాడంబరము వదలి జాతిభేదములను తిరస్కరించి, యోగసాధనచే అద్వైతమును సాధించి విగ్రహారాధనలు, జాతరలు ఖండించి జనులకు హితోపదేశము చేసెను. భార్యగోవిందమ్మ అయిదుగురు కొడుకులు ఒకకూతురునుగల సంసారి. దూదేకుల సిద్ధయ్య ప్రసిద్ధమైన శిష్యుడు. సిద్ధయ్య చిన్ననాఁటనే గురువు నాశ్రయించి గురువుగారి ప్రేమకు పాత్రుఁడైనాఁడు. ఈగురుశిష్యుల భక్తివాత్సల్యములు చెప్పుకోదగ్గవి. శిష్యునకొఱకై వీర

బ్రహ్మముగారు "సిద్ధబోధనము" అను గ్రంథములు రచియించెను. వీరబ్రహ్మముగారు "వచనకాలజ్ఞానము" కాలజ్ఞానతత్త్వాలు రచియించెను. ఈతత్వములు విశేషవ్యాప్తిలో నున్నవి. వేమనవలె సర్వసమత్వముగల యద్వైతమును బోధించుచు పద్యములు పాటలు పెక్కులు రచియించినాఁడు.

వీరబ్రహ్మముగారి పుత్రిక ఈశ్వరమ్మ. ఈమె బ్రహ్మచారిణిగ నుండి మిగుల ప్రసిద్ధిగాంచినది. తండ్రి సమాధిదగ్గరనే యీమె సమాధి కలదు.

వీరబ్రహ్మముగారి సమాధి "కందిమల్లయపాలెము" లో గలదు. ఈయన సజీవముగా సమాధిలో ప్రవేశించినాఁడట.

వీరబ్రహ్మముగారినిగూర్చి వ్రాసినపుస్తకములు పెక్కులు కలవు. (1) వీరాచార్యచరిత్రము, (2) వీరబ్రహ్మనాటకము, (3) వీరశైవ శరభసాళ్వము, (4) వీరబ్రహ్మంగారి జీవితము యిత్యాది పెక్కు గ్రంథములున్నవి—

## తుంగ వేమన్న

ఈయన 1780 సం॥ లో, కటారుపల్లెలో జన్మించెను. కేశవునకు లక్ష్మమ్మకు కుమారుఁడు. వేమనమతము ననుసరించి యీ తుంగ వేమన జీవితముఁగడపి 1869 లో యిహలోక యాత్రసాగించిన ధన్యమూర్తి. వేమన శిష్యుఁడనదగినవాఁడే తుంగ వేమన్న.

## ఏగంటి లక్ష్మయ్య

ఈయన వేమనయోగి బోధననుసరించి "ఏగంటివచనాలు" అను కొన్ని పాటలు రచించెను. వీటికి దేశములో మెక్కువవ్యాప్తి గలదు. చక్కని భాష, భావములుగల్గి ప్రజాదరణమునందిన దీయన కవిత్వము.

## ముత్యాల నారసింహయోగి

వేమనయందెక్కువ భక్తిగల్గి "వేమన జ్ఞానమార్గపద్యములు" అను గ్రంథమును ప్రకటించిన ఆధునికుఁడును నెల్లూరిజిల్లా నారాయణ రెడ్డిపేట కాపురస్థుఁడగు రామస్వామియోగి కుమారుఁడును అగు దిగంబరయోగి శిష్యుఁడీ ముత్యాల నారసింహయోగి. ఈయన "జీవ తత్త్వ ప్రబోధ కుసుమావళి" అనుపేర వేమన మతమును ప్రకటించుచు గ్రంథమును రచియించెను. ఇవి కందపద్యములు.

## నిట్టల ప్రకాశదాసు

ఈయన రాజమహేంద్రపురవాసి, వేమనమార్గమననుసరించిన యోగసాధకుఁడు. యోగమహిమచేత గోదావరినీటిపై కూర్చుండి అవ్వలి తీరమును జేరిన శక్తిపరుఁడు. కొన్నిపాటలు తత్త్వములు రచియించినాఁడు.

## యడ్ల రామదాసు

ఈయన తూర్పుగోదావరిజిల్లాకు చెందినవాఁడు. కాకినాడకాపురము. వేమనవలె కీర్తినిసంపాదించెను. పద్యములు, పాటలు, తత్త్వములు అనేకములుగా రచించిన వివిధ గ్రంథకర్త. ఈయనకు వందలాది శిష్యులుకలరు. అందు కొందరు గురువుగారివలె కవిత్వమును చెప్పువారునుగలరు. కొందరు శిష్యులు జ్ఞానదానములందు ప్రఖ్యాతి నందిరి. కంటా అప్పలదాసు కవిత్వము చాల శ్రేష్ఠమైనది. చిక్కవోలు కాపురస్థురాలగు శ్రీమణిగుణ్ణం అక్కమాంబగారు కవిత్వమునందును, జ్ఞానమునందును, దానమునందును, ప్రఖ్యాతినందినారు. రాజమహేంద్రవరపుర వాసియగు శ్రీమతి కోరశిఖ కామమ్మగారు మంచిజ్ఞానియై దానధర్మములలో అశేషకీర్తి నార్జించినారు. ఈభక్తశిరోమణి సారంగధరుని మెట్టవద్ద "రామదాసుగారి సమాధి" నిర్మించుటకు కారకు

రాలై నిత్యమును పూజా పునస్కారాదులు జరిపించుచున్నది. వీరి పేరు ప్రఖ్యాతు లాచంద్రతారార్క మగుండునుగాక—

## గ్రంథకారులు

శ్రీ వేమనయోగి బోధలు, కర్ణాకర్ణిగ విన్నవారును, శిష్య పరంపరా యుపదేశములందినవారును, గ్రంథములను చదివినవారును, పెక్కండ్రు పెక్కు గ్రంథములను వ్రాసియున్నారు.

శ్రీ సదానంద వరదరాజయోగి - సదానందయోగి శతకము, మండవేములు వెంగయ్య - సచ్చిదానంద రామశతకము, పరమానందయతి-సంపగిమన్న శతకము, దిరునగరము కృష్ణయాభిదాసు-పరాపరవిలక్షణశతకము, సయ్యదుహుస్సేన్—హుస్సేను దాసుశతకము, ముగ్గిశెట్టిపులి యప్పరేడు-మల్లెల రామలింగశతకము, శాంతానందయోగి - శాంతానందయోగి రామశతకము, రామమూర్తి—మనోన్మదీశతకము, బుద్ధిరాజు కపకరాజు—శివశతకము, నరసింహదాసు—ప్రసన్నాంజనేయశతకము, బండరుపల్లె రామకృష్ణకవి—పీఠికంద్రానగరేశ్వరశతకము, రామయోగి - పరశివరామశతకము, పొన్నాడ సుందరరామకవి - పంచశిఖజనక సంవాదము నిమిష కవి వెంకటేశకవి—జగన్నాథయోగి శతకము, గురుమూర్తియోగి—ఆత్మలింగశతకము, బాలరామకవి - కేవలాత్మశతకము మొదలగు వారు పెక్కు గ్రంథములను రచియించిరి. ఇవన్నియును యద్వైతభావమును బోధించుటకే వ్రాయఁబడినవి. ఇట్టి పుస్తకములు సుమారు 60 వరకు నున్నవి.

## వేమన ప్రతిభ

వేమనపద్యములను, అరవము, కర్ణాటకము, ఇంగ్లీషు భాషల లోనికి మార్చఁబడి ముద్రింపించబడినవి. అనేకులు వేమన పద్యముల నాధారముగాఁ దీసికొని గ్రంథములను వ్రాసియున్నారు—అంతకన్న నేమికావలయును! ఇట్టి బహుళవ్యాప్తిగల కవిత్వమును రచియించిన

వారాంధ్రావనిని లేనేలేరు. అట్టిచో "మహాకవి" అనుటకు, సందియ మేమింకలదు!

వేమన మతబోధ నాలించినవారును, ఉపదేశము నొందిన శిష్యపరంపరవారును, గ్రంథములు చదివినవారును, ఆయన మతమును ప్రజలకు బోధించి, స్థిరస్థాయిగా వెలయించుచున్నారు. ఇట్టి మత వ్యాప్తిఁ గావించిన వారాంధ్రావనిని లేనేలేరు. అట్టియెడ "మహా యోగి" అనుటకు సందియమేమింకలదు! కవిగను, యోగిగను, దేశీ యులను మేల్కొల్పి నయమార్గమున నడిపించిన మహాత్ముఁడు, వేమన్న-అందుచేతనే; వేమన్న చెప్పినది వేదమన్నారు. తెలుఁగు వారు వేమన విలువను గుర్తించి, "వేమనవేదము" అను సంపూర్ణ విజ్ఞానగ్రంథమును, త్వరలో సిద్ధపరచి, ముద్రింపించి, ఆంధ్రభాషామ తల్లి కలంకారమును, ఆంధ్రులకు విజ్ఞానసాధనమును, సమకూర్తురు గాక; యని ప్రాంజలి గావించుచున్నాఁడను.

వేమనకవీంద్రా! సుకవులందును, వేదవిదులందును, తార్కికు లందును, మునులందును, తపసులందును, జ్ఞానులందును, భక్తులం దును, నీకు సాటివారెవరుగలరు! ఓ పరమయోగీంద్రా! నీకు శత సహస్రప్రాంజలులు గావించుచున్నాను.

## వేమన చరమదశ

వేమన దిగంబరియై, దేశములో తీవ్రప్రచార మొనర్చి, కటారు పల్లెలో విశ్రాంతి తీసుకొనుచు, శిష్యులకు తన మతబోధ గావించుచు కొంతకాలము గడపి, "కటారుపల్లె" లో జీవసమాధి నొందెనని దృఢపడుచున్నది.

కడపజిల్లా పామూరుగ్రామమువద్ద కొండగుహాలో వేమన ప్రవేశించినాఁడని కొందరు చెప్పుచున్నారు.

శ్రీ శంకరాచార్యులువారు, తుంగవేమన్న, పోతులూరి వీర బ్రహ్మంగారు మొదలగువారు కొందరు గుహాప్రవేశమును, కొందరు

సమాధిప్రవేశమును గావించినారు. ఇప్పటికిని వారు సజీవులై ముక్తి సుఖము ననుభవించుచున్నట్లుగనే భక్తులు నమ్ముదురు.

వేమన తన సమాధిస్థల నిర్ణయమును తానే చెప్పియున్నాడు.

ఆ. కదిరి తూర్పునందు ♦ ఘనతశోభిల్లగా
బరగు వరకటారు ♦ పల్లెవెలసి
యచల నిష్ఠఁగూడ ♦ నమరియుండెదరయా॥ వి॥

ఈ కటారుపల్లెలోనే వేమనయోగీంద్రుఁడు అఖండబ్రహ్మానుభవానందమును జెందుటకై "జీవసమాధి నొందెను." 1480 సం॥ అనఁగా శార్వరి నామసంవత్సర చైత్ర శుద్ధనవమి అనఁగా, శ్రీరామ నవమి దినంబునందు బరమేశ్వరైక్యమును పొందెను. సామాన్య ప్రజలు యేటేట వేమన్న జయంతి జరుపుచున్నారు. వేమన్న వంశీకులును, శిష్యప్రశిష్యులును మాత్రమే యీ మహోత్సవము చేయుచున్నారు. కాని; తెలుఁగువారందరును చేయుటలేదు. కావున ఆంధ్రులెల్లరును, సర్వసోదరభావముతోను, సర్వమతసమ్మతజ్ఞానముతోను, ఆంధ్రవేదమును రచియించిన భాషావేత్తయను బుద్ధితోను, మహాకవిగను, మహాయోగిగను వేమనను తలపోయుచు, ప్రతీయేట చైత్రశుద్ధ నవమిరోజున వేమన జయింతిని, జరుపుదురుగాక; మహాత్ముడగు వేమన కీర్తిని స్థిరస్థాయిగాఁ జేయుదురుగాక; అని సోదరాంధ్రులను కోరుచున్నాఁడను—

క. శ్రీ శ్రీ వరదుఁడు మిమ్ముల, శ్రీ శ్రీ విడిగాచుఁగాక ♦ సేమంబొప్పన్
శ్రీ శ్రీ లనందిమీరలు, శ్రీ శ్రీ లకుపాటుపడుడు ♦ శ్రితగుణులారా!

మహాకవి, వేమనయోగీంద్రునకు జై.

సంపూర్ణము

శ్రీ శ్రీ శ్రీ

---

శ్రీ ఎల్. వి. ప్రెస్, మదరాసు-1—1959

# జీవబ్రహ్మ జ్ఞాన రహస్య సారామృతము

ఇతర దేశభాషలలో ఉన్నంత వేదాంత గ్రంథములు తెలుగుభాషలో లేని కొరతను తీర్చుటకొరకే ఈ గ్రంథము వ్రాయబడినది. గ్రంథకర్త శుద్ధ వేదాంతి. స్వానుభవమున సంపాదించిన విషయముల నెన్నిటినో ఈ గ్రంథమున వివరించినారు. అందరికి బోధపడు నటుల తేట తెలుగున వ్రాయబడినది. వేదాంతి కానివారుకూడా ఈ గ్రంథమును చదివినచో యెన్నో విషయములను గ్రహించగలరు. మొత్తము 32 వేదాంత విషయములు ఇందు యిమిడి యున్నది. 1 అద్వైతామృతబోధిని, 2 అజ్ఞానధ్వంసిని, 3 అచలవిద్య, 4 శ్రీవిదేహాకైవల్యానందబోధిని, 5 అద్వైతునకును బ్రాహ్మణ్యుండునకును సంవాదము, 6 ప్రకృతిపురుషసంయోగ రహస్య బోధిని, 7 మహాతురీయబోధిని, 8 మృత్యుంజయబోధిని, 9 ఆశాపాశచ్ఛేదిని, 10 హేమతారకవిద్య, 11 విగ్రహారాధనమీమాంస, 12 శ్రుతిమాలారానుభవబోధిని, 13 భ్రమభంజని, 14 గగనవిద్య, బ్రహ్మజ్ఞాన గానామృతం, 15 మనోల్లాసిని, 16 మతత్రయ హితాహితబోధిని, 17 నరకోద్ధారిణి, 18 స్వనాశనబోధిని, 19 మిక్కిలి ప్రియమైన వస్తువేదో దానిని గూర్చి లెక్చరు, 20 సహజామనస్కానుభవబోధిని, 21 స్వధర్మమర్మబోధిని, 22 నీ దేవాడు అను వేదాంత గ్రంథము, 23 పాపవిమోచని, 24 మనోవ్యాధికిమందు, 25 సామెతల బ్రహ్మజ్ఞానరహస్యార్థబోధిని, 26 సర్వమత రాహిత్యబోధిని, 27 దొంగవేదాంత భంగబోధిని, 28 వేదాంత ప్రశ్నోత్తర ముక్తావళి అను గురుశిష్య సంవాదము, 29 అబద్ధ మాడుట గురించి యుపన్యాసము, 30 నేననువాడెక్కడనుండి పుట్టినాడు? అను వానినీ గురించి యుపన్యాసము, 31 పూడిపెద్ది సాంబశివరావుగారి స్వానుభవనీయ యుపదేశవాక్యములు, 32 శ్రీ వేమన జ్ఞాన పంచపద్య రత్నములు. ఇందులో యిమిడియున్నది. నాణ్యమైన క్యాలికో బైండు. అందమైన జాకెట్టుతో 988 పుటలుగలవి. 15-00

యీ గ్రంథము వలయువారు రూ. 5 అడ్వాన్సుగా పంపకోరుతాము.

## సానందోపాఖ్యానము - వచనకావ్యము

ఆర్యులారా! ఈ గ్రంథము సానందమహాముని యమలోకంబును చూడబోయి యచటి పాపు లనుభవించుచున్న నరకబాధలుచూచి సహింపజాలక వారలకు పంచాక్షరీ మహామంత్రమును వినిపించి దాని మహిమచే నందరును మోక్షము నొందునటుల జేసిన విషయమగుటచే (అగ్నియందు గాల్పబడిన యినుప ముద్దయందు నీటిబిందువు లయించిన లాగున) నిక్కాలమున మనకుం గలుగు కష్టములును, పాపములనుం దొలగించుటకీ చరిత్రమును పఠించుట యందరికిని మిగుల నావశ్యకము. దీనిని స్త్రీలు, బాలురు మొదలగువారు సయితము చదివి విషయమును బోధపఱచుకొనుట కనువుగా నుండునట్లు తేట తెనుగు మాటలతో వచనముగా వ్రాయించి సందర్భానుసారముగా బ్రతిమలజేర్చి చక్కగా ముద్రింపబడినది. 6-00

వేమనపద్యములు టీకాతాత్పర్య సహితము 3-00 | శ్రీ సిద్ధయ్య జీవితము 1-50

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1805, మదరాసు-1

# కాశీరామేశ్వర మజిలీ కథలు

కాశీరామేశ్వర మజిలీ కథలను గురించి విననివారుండరు. ప్రస్తుతములో యీగ్రంథము విశేష ప్రచారమునందున్నది. పూర్వకాలంబున బ్రహ్మానందయోగి యను ఒక యోగిపుంగవుడు కాశికి బోవుచు తన వెంటనంటి కూడా వచ్చుచున్న శిష్యులకు మార్గాయాసంబు పోగొట్టుటకై తెలిపిన కథలును, కాశీరామేశ్వర యాత్రలో చేయబడిన మజీలలో శిష్యులకు కనబడిన విచిత్రముల విషయములను తెలిపిన కథలే కాశీరామేశ్వర కథలనబడును.

కథలు చదువుచున్నప్పుడు నిజముగ యిట్టి విషయములు పూర్వము భూలోకమున జరిగియే యుండునని తోచకమానదు. ఇందలి భాషాశైలి ద్రాక్షాపాకమును బోలియున్నది. హాస్యరసములైన విషయములు, విచిత్రములగు సంఘటనలు, ఆశ్చర్యకరమును కలిగించు కథలు, కడుపుబ్బ నవ్వు పుట్టించు చిత్రవిచిత్రములు, చదువవలయునే గాని వ్రాయనలవి గాదు. ఈ గ్రంథమును వ్రాసినకవి తనకుగల భాషాజ్ఞానమును, లోకానుభవమును యిమిడ్చి వ్రాసియుండెను. ఒక కథ చదివిన వెంటనే రెండవకథ చదువవలయునను కోరిక తరంగములవలె ఉప్పొంగుచుండును. ఒక ఉత్తమపుస్తకము. ఇందు విశేష సంతోషమును కలుగజేయు కథలు అనేకములు గలవు. 312 పేజీలు. మేలురకము కాగితము. [illegible]-50

(అపరోక్షానుభవి వకుళాభరణపరదేశిగారిచే రచియింపఁబడినది)

# వేదాంత రహస్య దర్పణము అను

(జ్ఞానసుందరి వివేకసుందరికిం జెప్పిన నూతన విచిత్ర పతివ్రతల కథలు)

మిత్రులారా! ఇందువలన తమకు తెలియఁజేయునదేమనగా, ఇదివఱకు అనేకులు పతివ్రతల కథలను అచ్చువేసి యున్నారు. ఐనను ఈ గ్రంథములోని కథలు అటువంటివి గావు. ఇది నూతనమైన గ్రంథమగుటవలన యిందులో నూతనమైన పతివ్రతల కథలు అతివిచిత్రముగా వ్రాయఁబడియున్నవి. మఱియు ఇందులో అక్కడక్కడ సందర్భానుసారముగా స్త్రీలకు పాతివ్రత్య లక్షణమును బోధించునట్టి పద్యములు, శ్లోకములు తాత్పర్యములతోడ భారత భాగవత రామాయణ మను చరిత్రాది కావ్యములందుండి యేర్పరించి చేర్పఁబడియున్నవి. మఱియు అనేక వుపనిషత్తులు తాత్పర్యంబులతోడ అక్కడక్కడ వేదాంత రహస్యంబులను స్త్రీలకు సహా సులభముగా దెలియునట్లు మిక్కిలి విశదముగా చెప్పబడియున్నది గాన, అవశ్యము తాము యీ గ్రంథమును గొని జదివి ఆనందింతురనియు, తమ భార్యలకును కొమార్తెలకును యింకా తమ బంధుమిత్రుల స్త్రీలకును దీని కొనియిచ్చి చదివింతురనియు, తమ ఘనతను కొనియాడుచున్నాడను. నాణ్యమైన బైండు. అందమైన ఆఫ్టోన్ పటముతో ముద్రించిన జాకెట్ కవరుతోకూడిన క్రొత్తప్రతి. 2.00

# శుక బ్రహ్మ కైవల్యము అను శ్రీ శుకమహాఋషి చరిత్రము

శుకులు తన తండ్రివద్ద సమస్తము నెఱింగి జనకచక్రవర్తివలన సందేహనివర్తింబొందిన అనంతరము, శుకులకును రంభకును సంవాదరూపముగ అనేక దృష్టాంత శ్లోకములతో వ్రాయబడియున్నది. తుదిలేని సంసారసాగరమునఁబడి మునుగుచు దరిగానక తల్లడిల్లుచున్న పామరులు సైతము ఈ గ్రంథమును నొక్కసారి పఠించినయెడల వారు బ్రహ్మమిట్టిదని తెలిసికొని సంసారసాగరమును తరింపగలరనుట నిశ్చయము. నాణ్యమైన బైండు. అందమైన ఆఫ్టోన్ పటముతో ముద్రించిన జాకెట్ కవరుతోకూడిన క్రొత్తప్రతి. 2.00

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1805 మదరాసు-1.

(పోలకం - నరసింహం శెట్టిగారిచే రచియింపబడినది)

## శ్రీ కృష్ణ రుక్మిణీ సంవాదం బను సుజ్ఞానశాస్త్రము

ఈ గ్రంథమునగల విషయములు:—ద్వారకాపురివర్ణన, శ్రీకృష్ణ రుక్మిణీ సంవాద ప్రారంభము, సాధనచతుష్టయములు, చతుర్విధ పురుషార్థ లక్షణములు, గురుమూర్తి ప్రభావము, దైవలక్షణము, భాగవత లక్షణము, జీవహింస లక్షణము, శ్రమలక్షణము, కుల లక్షణము, పిండోత్పత్తి లక్షణము, ప్రారబ్ధకర్మ లక్షణము, భక్తిలక్షణము, కర్మలక్షణము, యమదండన వివరము, యోగలక్షణము, అష్టాంగ లక్షణము, పంచముద్ర లక్షణము, ప్రపంచోత్పత్తి లక్షణము, సాంఖ్యలక్షణము, తారకలక్షణము, జీవాత్మ పరమాత్మ లక్షణము, తనుచతుష్టయ నిర్ణయము, షట్చక్రనిర్ణయము, హంసలక్షణము, భగవంతుని విశ్వరూప లక్షణము, కాలప్రమాణము, మిథ్యాజగల్లక్షణము, మరణచిహ్నములు, అచలభావము మున్నగునవి గలవు. నాణ్యమైన బైండు. అందమైన ఆఫ్‌టోన్ పటముతో ముద్రించిన జాకెట్ కవరుతో కూడిన క్రొత్తప్రతి. వెల 2-00

## వేమన జ్ఞానమార్గ 3002 పద్యములు

ఇందు నీతి, ఆచారము, ధర్మము, వేదాంతము, మొదలగు పలువిషయముల గురించి వేమనగారిచే రచియింపబడిన ఈ గ్రంథము రాజయోగి పమ్మి. త్యాగరాయస్వాములవారి గురువులైన ముత్యాల నారసింహ యోగిగారిచే అకారాదిగా సమకూర్చబడినది. మేలైన గ్లేజు, దళసరి కాగితములయందు ముద్రింపబడినది. ప్రతి వేమన పద్యము చదువుటకు విడివిడిగా, నాలుగు పాదములుగా ముద్రించియున్నాము. క్యాలికో బైండు, ఆఫ్‌టోన్ పటముతో ముద్రించిన జాకెట్ కవరుతో 481 పేజీలుగల పెద్దగ్రంథము. 5-00

## వస్తుగుణపాఠము (గుణపాఠము)

ఈ గ్రంథము చాల ప్రాచీనమైనది. దీనిని శ్రీరంగ పట్నం గుజరాతి జయకృష్ణదాసుగారు రచించిరి. ఇది చాలా ప్రచారమును పొందినది. ఈ గ్రంథములో మన దేశములో ప్రతి గృహములోను ప్రతిదినము వాడుకొనుచున్నట్టి వస్తువులను యే యే విధముగ వాడవలెనో, అటుల వాడిన దానివలన కలుగు గుణము లేవేవియో చక్కగా విశదము చేయబడినది. ఇవియేగాక మూలికలను గూర్చియు, మనము ధరించునట్టి ఆభరణములనుగూర్చియు, ఆయాభరణధారణమువలన కలుగునట్టి గుణములను గూర్చియు ఫలరస, తైలములగూర్చియు చక్కని తెలుగులో విశదము చేయబడినది. నిత్యము భోజనపదార్థముగ వాడునట్టి సమస్త వస్తుగుణములను గూర్చియు, పాలు పెరుగు నేయి మున్నగువాటిని గూర్చియు గుణవిశేషములు తెలుపబడినది. ఆయుర్వేద గ్రంథములలోగల వస్తుగుణములను తెలుపునట్టి శ్లోకములను ఒకచో గూర్చి వాటికి తెలుగు తాత్పర్యములను గ్రంథకర్త చక్కని శైలిలో వ్రాసియున్నారు.

మూలికల గుణములను తెలుపునట్టి సందర్భమున ఆకులగుణము, కాడలగుణము, వేరుగుణము, సమూలము గుణము యిటుల విభాగించి ప్రతిమూలికకు వివరించియున్నారు. అటులే వస్తువుల గుణము, యే యే వస్తువులు యేయే వస్తువులతో చేర్చిన నెట్టి గుణము యేర్పడునో ఆ వివరములుకూడా వివరింపబడినవి. ఇంచుమించు వెయ్యి మూలికలు, వేయి వస్తువుల గుణములు ప్రత్యేక ప్రత్యేకముగ వివరింపబడినవి ప్రతియింట నుండదగిన గ్రంథము. అందునను వైద్యులకత్యంతోపకారమయినది. చక్కని బైండుతో తళతళ మెరయు కాగితముతో చూడ నందముగ నుండును. 410 పేజీలు గలవి. వెల 8-00

# సకల దేవతలు వశీకరణ యగు మలయాళ మంత్రరహస్యములు

మంత్ర శాస్త్రమునకు సంబంధించిన గ్రంథములు తెలుగు భాషలో చాల తక్కువగ యున్నవి. ఇట్టి గ్రంథము యిదివరలో వెలువడి యుండలేదనియే చెప్పవలసియున్నది. ఇది మాంత్రికులకే గాక ప్రతివారికిని ముఖ్య అవసరమైన గ్రంథము. ఇందు ప్రతి మంత్రమునకును యంత్రమును తయారుచేయు విధానమును, ఆ యంత్రమును వుపయోగించు విధానమును వివరముగ తెలుపబడెను.

గణపతి మంత్రము, సుబ్రమణ్య మంత్రము, మహాలక్ష్మి మంత్రము, బాలత్రిపురసుందరీ మంత్రము, ఆంజనేయము, నారశింహము, యక్షిణీ, కర్ణపిసాచి, దేవదత్త వశీకరణము, ధన వశీకరణము, రాజవశీకరణము, భార్యాభర్తల వశీకరణము, తేలుమంత్రము, విభూతి తయారు చేయు యంత్రము, దృష్టిదోషనివారణ యంత్రము, బాలగ్రహదోష యంత్రము, పిశాచ బంధనము, మారణయంత్రము, సకలజన వశీకరణ మంత్ర యంత్రములు మొదలగు పెక్కు మంత్రములును, యంత్రములును ఆచరణా విధానములును ప్రతివారికి సులభముగ బోధపడు నట్లు వ్రాయబడెను. మరుచుటకు వీలులేని విశేష మహాత్మ్యముగల యీమంత్ర శాస్త్రమును తిరిగి ఆంధ్రదేశములో విశేష ప్రచారమునకు తెచ్చుటయే మా అభిప్రాయము, సర్వబాధలు, కష్టములు తొలగించుకొనుటకు యీ మంత్రములు మిక్కిలి వుపయోగమైనది.

మిక్కిలి రహస్యములైన మంత్రములు, సాధించుటకు సులభములైనవి. 2-00

# భట్టి విక్రమాదిత్యుని కథ

దీనిలో భోజరాజు జననము మొదలుకొని విక్రమాదిత్యుడు ముప్పదిరెండు సింహాసన మెక్కినది, అడవియందు దారునెలలు, యింటియందు దారునెలలు గడపినదియు, భేతాళుడు చెప్పిన ఇరువదినాలుగు కథలున్ను, ప్రతిమలు చెప్పిన ముప్పదినాలుగు కథలున్ను, చాలా కాలము రాజ్యముచేసిన విధమును గలవు. ప్రతికథయు బహువిచిత్రముగా జెప్పబడియున్నది ఒక్కొక్క కథకు తగినట్లు చిత్రమయిన పటములతో అచ్చొత్తింపబడియున్నది. ముఖ్యముగా ప్రతియింటియందుండుటకు తగిన గొప్పకథల పుస్తకము. దీనిని చదివినవారు మరి యేకథల పుస్తకమును చదువుటకు యిష్టపడరనుట సత్యము. నాణ్యమయిన క్యాలికో బైండు. అందమయిన త్రివర్ణ జాకెట్టుతో 530 పేజీలు గలవి. 6-00

# అభిమన్యుని యుద్ధము వచనము (పద్మవ్యూహము)

రచయిత:—వడ్డాది వీర్రాజు

సహోదర సహోదరీమణులారా! బాలురును, బాలికలును చదువుటకు వీలుగా నుండు నటులు చాల ప్రయాసపడి వ్రాసియున్నాము.

దీనిలో అర్జునుడు సుభద్రకు పద్మవ్యూహంబును యుంచునది చెప్పినదియు, గర్భమున నుండు అభిమన్యుడు వూకొట్టి వినునదియు, సుభద్ర నిద్రయు, శ్రీకృష్ణుని తంత్రములును, ఘటోత్కచుని మాయచేష్టలును, దుర్యోధనుని మానభంగమును, అభిమన్యుని పద్మవ్యూహ యుద్ధంబును కవిగారు చాల విమర్శగాను అద్భుతముగాను వ్రాసియున్నారు. దీనిని కొని చదివిచూచి మీయొక్క ఆశను తీర్చుకొనుడు. 2-00

# వేయి శిరస్సులు ఖండించిన అపూర్వచింతామణి

(కథా సృష్టి అండ్ రచన: కొవ్వలి)

ఈ గ్రంథము చాలా అపూర్వమయినది. ఇదివరకు తెలుగు భాషలో ఎన్నో నవలలు ప్రచురించబడినవి. కాని యీ నవలకు సమానమైన దేదీ యింతవరకు పుస్తక ప్రపంచంలో వెలువడలేదు. ఇది చదువుటకు ఆరంభిస్తే ముగించువరకు క్రిందబెట్టను మనసురాదు. కథా సంవిధానం అటువంటి రుచిని కలిగిస్తుంది.

ఇందులో ఒక స్త్రీ తన ప్రతిజ్ఞను నెరవేర్చుకొనుటకు వేయిమంది రాజపుత్రులను సంహరిస్తుంది. ఒకదానికి మరొకదానికి పోలికే యుండదు. రాజపుత్రులు చేసే మాయోపాయాలు, వాటికి తగినట్లు ఆ స్త్రీ ప్రవర్తించి వాటిని ఎదుర్కొని ప్రతిదానిలోను జయమును సంపాదిస్తుంది. ఇంతటి కఠోరహింసా ప్రవర్తకురాలయిన ఆసాహస స్త్రీకి అహింసా పద్ధతిలో నమ్మకమును కలిగించి ఆమెను జయించిన యువకుని యుక్తి మార్గములు మనోద్భుతాశ్చర్యములను కలిగించును. ఇందు దొంగబైరాగి మోసాలు, ఆమోసాల నెదిరించి తమ శీలమును కాపాడుకొన్న ఉత్తమ సతీమ తల్లుల పవిత్ర గాథలు-చదివినవారిని పులకాంకితుల జేసి, ఆశ్చర్య సంభ్రమాలలో ముంచెత్తి, ఆనందతరంగడోలికల్లో ఊగులాడించే అనేక విషాద బీభత్స ఉదారఘట్టాలతో నిండిన యీ గ్రంథము నవలా ప్రపంచానికొక కొత్త కానుక-పాఠకలోకానికొక వరము! . నాణ్యమైన క్యాలికో బైండు. అందమైన త్రివర్ణ జాకెట్టుతో 547 పేజీలు గలవి. వెల 6-00

# గురుగీతాసారము
## ఆంధ్ర తాత్పర్య విశేషార్థం

భక్తజనులారా! ఎన్నియో జన్మములయందు చేసిన పుణ్యము పరిపాకమును పొందుట వలననే మనకీ మానవజన్మము లభించినది. అయినను మనము శ్రీరామగురు పరబ్రహ్మమునందు చిత్తమును లగ్నముచేసి తద్ధ్యానము చేయవలయు రహస్యము నెఱుంగజాలక ప్రకృతికి వశులమయి జనన మరణ రూపమయిన సంసారమును పొందుచున్నాము. కాబట్టి యీ యనుభవము నెఱింగి సాధనచేయువారు, బాగుగా ప్రజ్వలించు నగ్నికట్టెలను భస్మముచేయునట్లే, జ్ఞానమనెడి యగ్ని, ఆగామి-సంచిత-ప్రారబ్ధరూపమైన సమస్త కర్మము లనెడి కట్టెలను సంపూర్ణముగా భస్మముచేసి, అంత్యమున జన్మరాహిత్యమనెడి పరమపదమును పొందగలము. శ్రీరామగురు పరబ్రహ్మమూర్తి మహిమ-విన్నవారికంటె-కన్నవాఁడధికుండు-కన్నవానికంటె కలియువాఁ డధికుండు - అని వేమనయోగి చెప్పియున్నారు. యోగమనగా శ్రీహరియందు చిత్తమును లగ్నము చేయుటయే యని యెరుంగనగును, [కంటితో చూచుటకుగాని మనస్సుతో భావించుటకుగాని వీలగు ఇటువంటి [◯] పూర్ణమును మనయెదుట ఆధారముచేసికొని] దానిమూలమున నిర్గుణుఁడగు పరబ్రహ్మమునందు మనస్సును నిలుపవలెనని బ్రహ్మసూత్రమునందు చెప్పుచున్నవి. గనుక అనేక ఉపనిషత్తులు, పురాణములు మొదలగు 52 వేదాంతగ్రంథములయందుండు సారాంశములను దృష్టాంతపూర్వకముగా పొందుపరచియుండు [గురుగీతాసారము ఆంధ్రతాత్పర్య విశేషార్థ సహితము] నందు 284 పేజీ మొదలు, 293 పేజీలవరకు యుండు రాజయోగసామ్రాజ్యమును శాంతముతో చదివి పైన ముద్రించియుండు పటమువలన యార్యదర్పణమను విషయములను చక్కగా గ్రహించి పరబ్రహ్మమునందు చిత్తమును, నమశ్శివాయ, నారాయణాయ, వాసుదేవాయ, అను ధ్యానములలో నేధ్యానముచేతనైనను మనస్సును లగ్నముచేయుదుమేని అంత్యమున జన్మరాహిత్యమైన పరమపథమును బొందగలము. నాణ్యమైన బైండు అందమయిన జాకెట్ తో 322 పేజీలుగల గ్రంథము. 6-00

వలయువారు:—సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1805 మదరాసు.1

## కళాభానువిజయము అను చక్కని శృంగార నవల

ఈ నవలను ప్రతి స్త్రీ పురుషులు బాలురందఱును జదివి విషయమును సులభముగా గ్రహించునట్లు తేట తెనుఁగు మాటలతో వ్రాయఁబడినది.

ఈ కాలమునం దనేక నవలలు వెలువడియున్నది కదా! వాని నన్నింటిని జదువరులు చూచియే యుందురు. ఐనను ఈ నవలతో సమమగు నవల యిదివఱ కెందును వెలువడియుండ లేదని నొక్కి చెప్పవలయును. ఏలయనఁగా ఈ కథా నాయకుఁడగు కళాభానుని శౌర్య ధైర్యగాంభీర్యౌదార్య తేజోమహిమాతిశయంబులును, కథానాయిక యగు భువనమోహిని పాతి వ్రత్య పరమకారుణికత్వము నెంతయుఁ గొనియాడఁదగినవి. (కళాభానునకు వసుంధరుఁడను నామాంతరము గలదు) భేండాభైరవుని పూజాధురంధరత్వమును, వాని ప్రతాపమును బొగడ దగినవి. బేతాళుని భేండాభైరవుఁడు బంధించుటయుఁ గళాభానుఁడు నరనారాయణానుగ్రహము బొంది భేండాభైరవుని వాని యనుచరులను సంహరించి యదివఱకు భేండాభైరవుఁడు చెఱగొనియున్న భువనమోహిని మున్నగు స్త్రీలను బురుషులను జెఱవిడిపించి బేతాళుని బంధవిముక్తిం జేయుటయు మొదలగు ఘట్టములు లతివర్ణనీయములు. ఇందు బేతాళుని మాయోపాయము లద్భుతముగ నుండును. వేయేల? కథ తముమీఁద యీనవల నవరసాలంకారయుక్తమై చదువరుల మనస్సునకు నానందము గలిగించును. వెల 3.00

## శరీర మర్మ శాస్త్రము

ఒక అమూల్యమైన మానవశారీరమర్మ గ్రంథరాజము అనేక చిత్రపటములతో గలవి. నీకు కావలసినదియు, నీవు చూడవలసినదియు చాల రోజులు వెదకిన శాస్త్రమిదియే

ఆంధ్రదేశమంతటను సుప్రసిద్ధి చెందిన కవీశ్వరులగు బ్రహ్మశ్రీ పండితపురాణం సూర్యనారాయణతీరులవారిచే పరిశోధింపబడినది. దీనిని చదువ జదువ సంతోషించుదురు.

ఇందు స్త్రీ పురుష లక్షణములు, వారి అవయవములు పొందికయున్న, వాటి అమూల్యమైన వుపయోగములున్ను, సాంసారిక సుఖము, కుటుంబ రహస్యం, సరససల్లాపములు, ఆరోగ్యశాస్త్రము గర్భరక్షణ, శిశురక్షణములు మొదలగునవియు, స్త్రీ పురుష సార శరీరమున గల్గు రోగములును, వాటిని నిర్మూలించు చికిత్సలున్ను, మహామునులు మర్మముగా పూర్వకాలమున వ్రాయించిన గృహస్థాశ్రమ సుఖములు, వివాహితలుకున్ను, వివాహము ముందుగానుండు, బాలబాలికలుకు అవశ్యకమైనవి. వీటిని విరివిగా చదివి తనివితీర్చుకోగలరు ఇట్టి అమూల్యమైన గ్రంథము. ప్రతి కుటుంబమున తప్పని సరిగా వుండదగినది. 3.00

## సంపూర్ణ రామాయణము - వచనము

ఆంధ్రసోదరులారా! శ్రీరాముని చరితము లోకవిదితము. అయినను పలువురు ఆంధ్ర కవిపుంగవులు శ్రీరామ చరితమును పలువిధముల వ్రాసిరి. ఆ గ్రంథములను పలువురు ప్రచురించియున్నారు. అయినను మేముకూడ శ్రీరామచంద్రుని కథనే సంపూర్ణ రామాయణమను పేరున వ్రాయించి ప్రకటించితిమి. ఇందరు ప్రచురించియుండ మరల మీరేల అదే కథను వ్రాయించి ప్రకటింపనేలనని యందురేమో. ఈ గ్రంథమును మేము పండితుల కొరకుగాక పామరజనులను లక్ష్యము నందిడుకొని వారికి సులభముగ అర్థమగునటుల మిక్కిలి సులభ శైలిలో వ్రాయించితిమి. కనుక సామాన్య విద్యను నేర్చిన ప్రతి ఆంధ్రుడును ఈ గ్రంథమును చదివి అందలి సారమును గ్రహింపగలడు. ప్రతి ఆంధ్రుడును చదువవలసిన గ్రంథము గనుక మా ప్రతికి వెంటనే వ్రాయుడు. వెల 3.00

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1805 మదరాసు-1.

## మందుల ప్రకటన

# పుత్రసంతాన సంజీవి నూనె

ఈ సంజీవి నూనెను ఉదయము 2 దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు సేవించినచో వాయువు, పిత్తములను ఖండించి సంతానము కలుగజేయు గొప్ప ఔషధరాజము. పుత్రసంతానము కలుగకుండ యుండుటకు ఆటంకము చేయు దోషములను ఖండించి, ఈ అమూల్యమయిన సంజీవి నూనెను భుజించిన మరునెలలోనే పుత్రసంతానము కలుగజేయు గొప్ప ఔషధరాజము. ఈ పుత్రసంతాన సంజీవి నూనెను కొని ఒక పర్యాయము మీ యింటిలో స్త్రీలకు యిచ్చి చూడుడు. పుత్రసంతాననూనె పరమశ్రేష్ఠమైనది. స్త్రీలపాలిటి వరప్రసాది. పుత్రులు లేనివారికి పుత్రసంతానమును కలుగజేసి ఆనందింపజేయు మహత్తైన నూనె యిది యొకటియే యనదగును. ఇది సేవించు విధము ఔషధముతో పత్రిక పంపబడును. సీసా 1-కి 2-00 సీసా 3-కి 5-00

# తేలు కాటుకు మందు

ఇది నూతనముగా కనిపెట్టబడిన అద్భుత పరమౌషధము. దీనిని వుపయోగించిన 5-నిమిషములలోపల ఘోర క్రూరబాధను చల్లార్చి చల్లదనము కలిగించును. తేలుకుట్టిన తరువాత అర్భటించుచు వచ్చినవాడు మందువేసిన వెనుక ఆనందముతో నవ్వుచు వెళ్ళును.
సీసా 4-కి 2-00 12-సీసాలు 5-00

# సంగీత స్వర చింతామణి

ఈ మందు పాడునట్టి శక్తిని అధికపఱచును. కోకిలమువలె స్వరము నిచ్చునట్టి పరమయౌషధంబు. గొంతులో వ్రణం, గఱగఱపు దీనిని మాన్పించును. సంగీత విద్వాంసులకు ప్రసంగం జేయువారలకు యిది ముఖ్యమైనటువంటిది. 2-సీసాలు 1-50

# కాలు ఆణి మందు

కాలులో యేర్పడు ఆణులకు ఈదివ్యమైన ఔషధమును ప్రతిరోజు పైన చరుముకొని వచ్చినచో ఆణియొక్క మొలకను బయటికి తీసివైచి స్వస్థపరచును. మరల యెప్పటికిని కాలిలో ఆణి రానేరదు. బాగుగ మామూలు ప్రకారము పాదములు ఆన్చి నడచుటకు వీలుపడును. బుడ్డి 1-కి 2-00

# రోమసంహారి పౌడరు

దేహమునందు యేభాగమందైననుండు వెంట్రుకలను పోగొట్టుటకు ఈపౌడరు నుపయోగించుచు వచ్చిన యేయొక్క అపాయములేక శుభ్రముగా వెంట్రుకలు వీడిపోవును.
రోమసంహారి పౌడరు 4 సీసాలు వెల 2-00

# నేత్రాంజనము

ఈ తైలము ప్రతిదినము ఉదయం కన్నుల కుపయోగించిన యెడల కన్నునొప్పి పోట్లు మూతబడుట నీరుకమ్ముట మబ్బుగా నుండుట పిసికట్టుట కండ పెరుగుట యెఱ్ఱగా నుండుట కన్ను మంటలు మొదలైన వ్యాధులను హరించును. వెల 4-కి 3-00

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1805 మదరాసు-1.

# రక్తశుద్ధి అమృత సంజీవి కల్పం

(ఇది నరములకు, ఎముకలకు బలము నిచ్చు అమూల్యమైన సంజీవి కల్పం)

మిత్రులారా! ప్రసిద్ధి చెందిన సంజీవి మూలికలు, మొదలగు విలువగల సత్తువ వస్తువులను చేర్చి మిక్కిలి రుచికరముగా తయారించబడిన. గొప్ప ఔషధము స్త్రీ పురుషు లిరువురును వుపయోగించవచ్చును. పథ్యము లేదు.

రక్తశుద్ధి అమృతసంజీవి కల్పం లేహ్యమును సేవించినచో బలహీనం తలత్రిప్పుట వీటిని తొలగించి దేహమునకు బలమును కలిగించును. బలము లేనివారికి కూడ ఈయౌషధమును పుచ్చుకొనిన బలమును కలిగించి దేహదారుఢ్యంబును కలుగచేయునటువంటి గొప్ప యౌషధరాజము. జీర్ణశక్తి లేనివారికి యీ యౌషధమును పుచ్చుకొన్న ఆకలిని కలిగించి త్వరలో జీర్ణము కలిగించి రక్తమును వృద్ధిపరచి నిద్రలేనివారికి నిద్ర కలుగజేయును. బలము నిచ్చు గొప్ప యౌషధరాజము.

రక్తశుద్ధి అమృత సంజీవి కల్పం సేవించుటవలన నడుమునొప్పి, కాళ్ళు చేతులు లాగుట, పిత్తము, ఆయాసము, సోమరితనము, వాతనీరు, పిత్తనీరు వీటిని ఖండించి దేహారోగ్యము కలుగుజేయును. బుడ్డి 1-కి వెల 3_00 బుడ్డి 3-కి వెల 8_00

# మోహిని సువాసన నూనె

(ఇందుతోటి 5 విధముల బహుమతి సామానులు చేర్చి పంపబడును.)

ఈ నూనెను వెంట్రుకలకు చరుముకొనిన నేడు పూసిన పువ్వుల వాసనకు సరిగా యుండును. తలలోనుండు పురుపులు వెంట్రుకలు పగులుట, ఈ మొదలగువాటిని పోగొట్టి దేహమునకు ప్రకాశమున్ను సువాసనయున్ను కలుగచేయును ముఖమునకు తేజస్సు నిచ్చును. సౌఖ్యమును యిచ్చును. వెల 2_00

బహుమతి సామానులు:_1 సెంటుబుడ్డి, 1 అందమైన మనిపరుసు, 1 దంతపుదువ్వెన, 1 కలరుసాందు, 1 చిన్నఅద్దము, ఈ 5 సామానులు ఇనాముగా పంపబడును.

# రక్తశుద్ధి అయఃకాంత ద్రావకము

అధిక వుష్ణమువలన రాలిన వెంట్రుకలను మళ్ల పెరుగనిచ్చును. కండ్లు చేతులు కాళ్ళు మంటలను పోనాడును ముఖమునకు తేజస్సు కలుగచేయును. దేహమునందలి వుష్ణమును పోగొట్టి చేతులు కాళ్ళు నడుములలో కలుగు అశక్తత నొప్పులను పోగొట్టి బలంబు నిచ్చును. పైత్యపువాతువులను ఒక మండలములో రొమ్ముటికి రానివ్వక బహు ఆకలియును జీర్ణశక్తియును గలిగించును గోళ్ళలోను కన్నులలోను నెత్తురు లేనివారు యీ ద్రావకము ఒక మండలం 40 దినములు సేవించిన యెడల దేహమంత క్రొత్తరక్తమును వ్యాపింపచేయును. పాండుగుండెనొప్పి తీరును. 1_మండల 40 దినములకు 2_00 3 మండలములకు 5_00

| | | | |
|---|---|---|---|
| కస్తూరి మాత్రలు | సీసా 2_కి 1_50 | మలవిసర్జన లేహ్యం | డబ్బి 2_కి 2_00 |
| జ్వరమాత్రలు | సీసా 2_కి 2_00 | తెల్లవెంట్రుకలు నలుపుచేయు ద్రావకం | |
| తలనొప్పిమందు | సీసా 4_కి 2_00 | | సీసా 2_కి 2_00 |
| | డజన్ " 5_00 | సుఖవిరోచన మాత్రలు | సీసా 2_కి 2_00 |
| సకలవిధ పాడసంహారి | సీసా 4_కి 2_00 | సెంటుబాటల్ (మంచి సువాసన గలది) | |
| | డజన్ 5_00 | | సీసా 1_కి 2_00 |

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1805 మదరాసు-1.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపత్రిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA105B144 |
| పుస్తకం పేరు | మహాయోగి వేమనకవి |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | సరి |
| వెనుక అట్ట | సరి |
| మొత్తం పేజీలు | 169 |
| పెద్ద సైజు పేజీలు | సరి |
| ఖాళీ పేజీలు | సరి |
| లేని పేజీలు | సరి |
| తయారు చేసినది | [illegible] |
| పేజీలు విభజించినది | vedavathi |
| స్కాన్ చేసినది | Teja |
| పరీక్ష చేసినది | anusha |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |